

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 238 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, నవంబర్, 30, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


# పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళం..

## అదానీ వ్యవహారం, సంభాల్ హింసపై ఆగని రగడ...

## సమావేశాలు వాయిదా...



న్యూఢిల్లీ, : భారత పారిశ్రామి కవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశా లను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చ కు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గంద రగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది.

## పెరిగిన చలి

# తీవ్రత

### న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు



హైదరాబాద్,నవంబర్,29,తెలంగాణ పత్రిక : రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమ కొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు

# తొలి ప్రాధాన్యం

### ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

హైదరాబాద్,నవంబర్,29,తెలంగాణ పత్రిక : కాంగ్రెస్ ఎన్నికల ఆరు గ్యారంటీలహామీల్లో కీలకమైనది ఇందిరమ్మ ఇళ్ళు సీఎం రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో ఇప్పటికే ఈ హామీ అమలుపై కసరత్తులు జరుగుతు న్నాయి. ఇదివరకే ఇందిరమ్మ ఇళ్లపంపిణీపై ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. ఇక ఇళ్ల పంపిణీపై శ్రద్ధ పెట్టింది. అందులో భాగంగా శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్ష తన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూ రుకువిధి విధానాలు,





లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో తీసుకోవాల్సిన చార్యలలు, ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూ మిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకో వాలని అన్నారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తు న్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారుల నుబాధ్యులను చేయడంతో పాటుఅవసరమైన సాంకేతికతను విని యోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.



## తెలంగాణ తల్లి విగ్రహాన్ని పరిశీలించిన

# సీఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్,29,తెలంగాణ పత్రిక : హైదరాబాద్ లోని పెద్ద అంబర్ పేటలో తెలంగాణ తల్లి విగ్రహా తయారీని పరిశీలించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇబ్రహీంపట్నం నియోజకవ ర్గం అబ్దుల్లా పూర్ మెట్ కు వెళ్లిన సీఎం రేవంత్.. ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర తయారు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని పరిశీలించారు. విగ్రహాన్నిత యారు చేస్తున్న శిల్పిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంటన ప్రభు త్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కు తొలి ప్రకటన వెలువడిన డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి ఉత్సవాల ను నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటాన్ని చూసి చలించిన యూపీఏ ప్రభుత్వం 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అప్పటి హెూంమంత్రి చిదంబరం ఈ ప్రకటన చేశారు. సోనియా గాంధీ బర్త్ డే రోజున తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ఒక రూపం వచ్చింది. ఆ తర్వాత సీమాంధ్ర నుంచి వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో ఆ ప్రకటన కార్యరూపం దాల్చలేదు. తర్వాత 2014లో సోనియా గాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఆ రోజున తెలంగాణ తల్లి విగ్రహాన్ని సెక్రటేరియట్ లో ఆవిష్కరించడం తోపాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం సంకల్పించారు. యూపీఏ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం ప్రకటన.. కాంగ్రెస్ అగ్రనేత, సోనియాగాంధీ బర్త్ డే.. కాంగ్రెస్ పార్టీ ప్రమాణ స్వీకారం చేసి అధికారంలోకి వచ్చిన రో జైన డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు చేయాలని సీఎం రేవం త్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్‌ను అమలు చేస్తోంది. దీంతో సన్నాలను సాగు చేస్తున్నరైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## ఢిల్లీ పాఠశాలకు బాంబు బెదిరింపులు!

న్యూఢిల్లీ,నవంబర్ 29: దేశ రాజధాని ఢిల్లీలో గురువారం భారీ పేలుడుసంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవక ముందే తాజాగా ఓ పాఠశాలకు బాంబు బెదిరింపులు రావడం ఇప్పుడు కలకలం రేపుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రోహిణి ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకుశుక్రవారం ఈ బెదిరింపులు వచ్చాయి. ఆగంతకులు 10:57 సమయంలో ఈమెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం.. పోలీసులకు సమాచారం ఇచ్చింది. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని.. విద్యార్థులను, సిబ్బందిని బయటకు పంపించారు. అనంతరం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాల ప్రాం గణంలో తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ఢిల్లీ ప్రశాంత్ విహార్‌లోని పీవీఆర్ మల్టీప్లెక్స్‌కు సమీపంలో గురువారం ఉదయం స్వల్ప తీవ్రత గల బాంబు పేలింది. దీంతో స్థానికులు, మల్టీప్లెక్స్‌కు వచ్చిన ప్రజలు తీవ్ర ఆందోళనకు గుర య్యారు. పీవీఆర్ మల్టీప్లెక్స్‌కు కొద్ది మీటర్ల దూరంలోనే జరిగిన పేలుడులో ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఘటనా స్థలం నుంచి తెల్లటి పౌడర్ లభ్యమైందని, మరిన్ని వివరాల కోసం దర్యాప్తు చేపట్టామని పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. ప్రశాంత్ విహార్‌లోని ఇదే ప్రాంతంలో అక్టోబర్ 20న సీఆర్‌పీఎఫ్ స్కూల్ గోడను ఆనుకొని భారీ పేలుడు ఒకటి సంభవించింది.

## ఒక్కనాడైనా జై తెలంగాణ అన్నావా..

# రేవంత్‌పై హరీష్ విసుర్లు




హైదరాబాద్,నవంబర్,29,తెలంగాణ పత్రిక : ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా సిద్దిపేట పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి, రంగాధంపల్లి అమర వీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ.. కొందరు దొంగలు పార్టీలోకి వచ్చారని.. పందికొక్కుల్లగా తిని మళ్లీ వెళ్లిపోయారని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణను కాపాడాలని ఆరోజు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. ఇకపై అలాంటి వారికి పార్టీలో చోటు ఉండదని స్పష్టం చేశారు. 1956 లోనే ఉమ్మడి రాష్ట్రాన్ని నాటి పెద్దలు వ్యతిరేకించారని తెలిపారు. నాటి పరిస్థితుల్లో రాజకీయ ప్రక్రియ ద్వారా స్వరాష్ట్ర సాదనకు కేసీఆర్ బయలుదేరారని తెలిపారు. కేంద్రంలో కామన్ మినిమం ప్రోగ్రాం లో తెలంగాణను చేర్చారని... షిప్పింగ్ శాఖ ఇస్తే, డీఎంకే వాళ్ళు అడి గితే ఇచ్చేశారని వెల్లడించారు. తెలంగాణ కోసం శాఖ లేని మంత్రిగా ఆరు నెలలు కేసీఆర్ పని చేశారని గుర్తు చేశారు. అయినా కాంగ్రెస్ ఏం చేసిందో తెలిసిందే.. ఎన్నో పోరాటాలు, అవమానాలు ఎదురయ్యా యన్నారు. గడ్డి పోచల్లాగా పదవులను తెలంగాణ కోసం త్యాగం చేశామన్నారు. కాంగ్రెస్, టీడీపీలు తెలంగాణకు అనుకూలమని తీర్మానాలు చేసి, అవసరాలు తీరాక మాట మార్చారని దుయ్యబట్టారు. బీజేపీ ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని చెప్పి మాట తప్పిందన్నారు.

## తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..

# లగచర్ల భూసేకరణ రద్దు..

హైదరాబాద్,నవంబర్ 29: రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. లగచర్ల భూసేకరణ రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వికారాబాద్ జిల్లా లగచర్ల భూ వివాదంలో గిరిజనుల ఆందోళనకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ మేరకు భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసు కుంది. లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈ నెల 11న వికారాబాద్ జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు ప్రజల అభిప్రాయ సేకరణ కోసం గ్రామానికి చేరుకోగా వారిపై స్థానిక రైతులు దాడికి పాల్పడ్డారు.



## గురుకులాలో పాయిజన్ కుట్ర

# ప్రవీణ్ కుమార్ దే

### మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,నవంబర్,29,తెలంగాణ పత్రిక : గురుకులాల్లో ఫుడ్ పాయిజినింగ్ ఘటనల వెనుక కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. తన అనుచరులతోనే ఇటువంటి ఘటనలకు పాల్పడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయింద న్నారు.ఆమెమృతిపైరాజకీయంచేయవద్దని కోరారు.హాస్టళ్లలోని విద్యా ర్థులనుఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

# శ్రీరుద్రేశ్వరాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 29, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రంలోని శ్రీరుద్రేశ్వరాలయాన్ని శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం శ్రీరుద్రేశ్వరుని దర్శనం చేసుకోగా వేద పండితులు శ్రీరుద్రేశ్వర ఆలయ ప్రశస్తిని మంత్రికి వినిపించి, ఆలయ అభివృద్ధికి సహకరించాలని విన్నవించి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం గ్రామంలో గల మాజీ దేశ ప్రధానమంత్రి దివంగత ఇందిరాగాంధీ విగ్రహానికి, మాజీ మంత్రివర్యులు దివంగత మదన్మోహన్ విగ్రహానికి పూలమాలవేసి మంత్రి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతోమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, గురుకులాల్లో, ప్రభుత్వ హాస్టల్లో ఎక్కడో ఏదైన ఫుడ్ ఫాయిజనింగ్ జరిగితే దాన్ని పెద్ద అంశంగా మార్చి రాద్ధా%శీ%తం చేస్తున్న రాజకీయపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యార్థులకు సంభందించిన ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని సూచించారు. రేపటి నుండి ప్రభుత్వం గురుకులాల సందర్శన పెట్టిందన్నారు. బలహీనవర్గాల మంత్రిగా వాటన్నిటిని సవరించే ప్రయత్నం చేస్తున్నానని, ఎక్కడైనా పొరపాట్లు జరుగుతున్నట్లు అనిపిస్తే ప్రతిపక్ష పార్టీలు మంత్రిగా నాకు గాని అధికారులకు గాని తెలపాలని విజ్ఞప్తి చేశారు. కానీ హాస్టల్ల ముందుకు పోయి రాద్ధాంతం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి, మంత్రులం అన్ని స్థాయిలలో ఈ అంశంపై స్పందించినమని, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచినమని, టీచర్ల నియామకం చేసినమని, అద్దె భవనాల చార్జీలు చెల్లించినమని, అన్ని హాస్టల్లో, గురుకుల విద్యాలయాలలో ఈజీఎస్ ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు, ప్లాంటేషన్ కోసం ఆదేశాలు జారి చేసినమన్నారు. ఐనా కూడా ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలలో అపరిశుభ్రత, భోజన సదుపాయలలో ఏదైనా అశ్రద్ధతో సంఘటనలు జరిగితే సమీక్షించి సంబంధిత అధికారులు, వార్డెన్ లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫుడ్ ఫాయిజనింగ్ జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం తరఫునఆదేశాలు జారి చేస్తున్నామన్నారు. అవసరమైన చోట వంట సంబంధిత వారిని మార్చుకోండని, మెనూ చేంజ్ చేసుకోండని, కాస్మోటిక్ చార్జీలతో పాటు మెస్ చార్జీలను పెంచినమని,పెండింగ్ బకాయిలను వెంటనే ఇచ్చే విధంగా గ్రీన్ ఛానల్ ద్వారా వ్యవస్థ



నడుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్డీవోలు, డీఎస్పీలు, ప్రజాప్రతినిధులు హాస్టళ్ళు సందర్శించి సమస్యలను తీర్చాలని ఆదేశించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మీ నియోజకవర్గంలలో పర్యటించి ఎక్కడైనా సమస్య గుర్తించినా తమ దృష్టికి తీసుకు వస్తే వచ్చి పరిష్కరించేందుకు భాద్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, శ్యాంమోహన్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ మెంట్ కు ఆర్థిక సహాయం చేసిన ఏనోశ్ కుమార్



**తెలంగాణ పత్రిక ఖమ్మం:కల్లూరు (నవంబర్ 29)**పట్టణ కేంద్రంలో మోదుగు వెంకటేశ్వర్లు (టైసన్ )ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న మిత్రుడు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ కార్యదర్శి ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్ శుక్రవారం వారి నివాస గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరు సుమన్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు



**సిరిసిల్ల, తెలంగాణ పత్రిక నవంబర్ 29:**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోహా రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు తేది. 27.11.24 , 28.11.24 రోజులలో నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అనుమతితో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన దివ్యాంగులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు అయినారు.. వారిలో బహుమతులు గెలుచుకున్నారు. వారికి వికలాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.శైలజహా చేతుల మీదుగా బహుమతులు తీసుకోవడం జరిగింది.హా వెంకటాపూర్ కు చెందిన ఎం. కార్తీక్ సీనియర్ అంధుల రన్నింగ్ పోటీలో మరియు చంద్రంపేట్ గ్రామానికి చెందిన ఎం. అర్చన ఆర్థోపెడిక్ సీనియర్ షాట్ పుట్ లో రాష్ట్రస్థాయిలో ద్వితీయం బహుమతి గెలుచుకున్నారు.దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి పి. లక్ష్మిరాజం అభినందించారు. ఈ రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రణయ్, కె.అనీల్, ఎం. కార్తీక్, ఎం. అర్చన, డి.రజనీ, బి. నర్సయ్య, జి. రవి , శ్రీనివాస్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# కార్మిక వర్గాల "ఆశాదీపం" సిపిఎం పార్టీ మహాసభలను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 29, (తెలంగాణ పత్రిక)** :సిపిఎం పార్టీ ప్రస్థానంలో సిద్దిపేట జిల్లా, పారిశ్రామిక కేంద్రంలోని ప్రాంతాలలో కార్మికుల సంక్షేమానికి, ఉద్యోగ భద్రతకు కార్మికుల గొంతుకగా ఉంటూ అనుక్షణం కార్మికులను చైతన్య పరుస్తూ కార్మిక వర్గాల "ఆశాదీపం" గా కార్మికుల సంక్షేమానికి నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి కార్మిక వర్గాలకు పిలుపునిచ్చారు. గజ్వేల్ లోని స్థానిక విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడుతూ గజ్వేల్ పారిశ్రామిక ప్రాంతంలోని



పరిశ్రమలలో కార్మికుల సమస్యలను వెలుగులోకి తేవడం ద్వారా చాల పరిశ్రమలలో పిఎఫ్, ఈఎస్ఐ లాంటివి కార్మికులకు యాజమాన్యం చెల్లించే విధంగా కృషి చేసిన పార్టీ సిపిఎం అని అన్నారు. అనేక పరిశ్రమలలో కార్మికులపై యాజమాన్యం వేధింపులతో విధులకు అనుమతించకపోతే కార్మికులు చేసిన పోరాటానికి మద్దతు ఇవ్వడంతో పాటు అధికారుల జోక్యంతో సమస్య పరిష్కారానికి చొరవ చూపి కార్మికులను విధులకు తీసుకునే విధంగా కృషి చేయడంతో పాటు పలు పరిశ్రమలలో కార్మికులు ప్రమాదాలకు గురై నష్టపోతే వారికి పరిహారాలు అందించడంలో, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం అందించడంలో, కార్మికుల కుటుంబాల సంక్షేమానికి చేయూతనిచ్చే పార్టీ సిపిఎం అని అన్నారు. గజ్వేల్, కరకపట్ల, వర్గల్, ములుగు ప్రాంతాలలోని పరిశ్రమలలో కార్మికులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు యాజమాన్యాలు పట్టించుకునే విధంగా కృషి చేస్తూ కార్మిక వర్గాలకు చట్టాలపై అవగాహన కల్పించడం సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు కార్మికులను చైతన్య పరుస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు అనుకూలంగా కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దుచేసి, కార్మిక చట్టాల సవరణ పేరుతో లేబర్ కోడ్ లు తీసుకొచ్చినప్పుడు లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ వాటి వలన కార్మికులకు జరిగే నష్టాలను పార్లమెంటులో అసెంబ్లీలో కార్మికుల గొంతుగా వినిపించిన పార్టీ సిపిఎం పార్టీ అన్నారు. గతంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణ చేయుట కొరకు కార్మిక సంఘాలు కార్మికులు చేసిన పోరాటాలకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా గత ప్రభుత్వం షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్ రంగాలలోని కొన్ని రంగాలలో పద్దెనిమిది వేల రూపాయల నోటిఫికేషన్ తేవడంలో వాటి అమలుకు సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులైన హమాలి, ట్రాన్స్ పోర్ట్, భవన నిర్మాణ కార్మికుల స్థితిగతులపై ప్రభుత్వ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారు శ్రమ దోపిడీ గురికాకుండా వారి సంక్షేమానికి ప్రభుత్వం తీసుకునే పథకాలు కార్మికులకు అందే విధంగా, వీటితో పాటు స్కీం వర్కర్లు అయిన అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి, మెప్మా, గ్రామ పంచాయితీ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వారి పెండింగ్ జీతాలు వారికి రావాల్సిన ఇతర అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వారి సేవలు ప్రజలకు ప్రభుత్వానికి తెలపడంలో సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. సమాజాభివృద్ధిలో కార్మిక వర్గాల ప్రాధాన్యతను గుర్తించి వర్గ పోరాటాల ద్వారానే సమ సమాజాన్ని సాధించాలని కార్మిక వర్గ సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ఎంచుకొని పనిచేస్తున్న సిపిఎం పార్టీని అన్ని రంగాల కార్మిక వర్గాలు ఆదరించాలని కోరారు.

# పెబ్బేర్ మోడల్ స్కూల్ లో గ్రీవియెన్స్ బాక్స్ ఆవిష్కరణ

### -విద్యార్థినులు ఆత్మ రక్షణ పైన వ్యక్తి గత ఇబ్బందుల పట్ల పలు జాగ్రత్తలు తెలుసుకోవాలి
### -జి సి డి ఓ శ్రీమతి శుభలక్ష్మి
### -అమ్మాయిలకు సమస్యలు వుంటే ఉపాధ్యాయులకు చెప్పాలి వాటిని తక్షణమే పరిష్కరిస్తాం
### -ఆదర్శ పాఠశాలలో ఆత్మనిర్భర భారత్ లో జరుగుతున్న కరాటే తరగతులను సద్వినియోగం చేసుకోవాలి
### -పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లా మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థినులకు శుక్రవారం జి సి డి ఓ శ్రీమతి శుభలక్ష్మి విద్యార్థినులకు ఆత్మ రక్షణ పైన అమ్మాయిలు వ్యక్తి గత ఇబ్బందుల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన ప్రిన్సిపాల్ కు కానీ అందుబాటులో ఉన్న మహిళా ఉపాధ్యాయులకు తెలియజేయాల్సిందిగా పేర్కొన్నారు. అమ్మాయిలు



చెప్పుకోలేని సమస్యలు ఏవెట్కనా వుంటే ఫిర్యాదుల పేటికలో ఒక ఉత్తరం రూపంలో రాసి వేయాల్సిందిగా చెప్పారు.ఆ తర్వాత గ్రీవియెన్స్ బాక్స్ ను ఆవిష్కరించారు.ఆ తర్వాత ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి.నరేశ్ కుమార్ మాట్లాడుతూ 21 వ శతాబ్దంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని...ఆదర్శ పాఠశాలలో ఆత్మనిర్భర భారత్ లో భాగంగా జరుగుతున్న కరాటే తరగతులను సద్వినియోగం చేసుకోవాలని...ఏమయినా సమస్యలు వుంటే ఉపాధ్యాయులకు చెప్పాలని..తక్షణమే వాటిని పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంగమ్మ ,విజయ లక్ష్మి ,సుమిత్ర, నాగమణి,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రేస్ లో అబ్దుల్ వహాబ్!

**సిద్ధిపేట, నవంబర్,29(తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నామినేటెడ్ పదవులు నియామకాలు చేపట్టిన విషయం విదితమే.సిద్ధిపేట మార్కెట్ కమిటీ పదవుల్లో సిద్ధిపేటకు చెందిన ఎన్ఎస్యుఐ అసెంబ్లీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న అబ్దుల్ వాహబ్ కు డైరెక్టర్ పదవి వరించిందనిసమాచారం.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి కోసం ముమ్మరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఏదేమైనా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన తమకు పదవి దక్కుతుందని.తన వంతు ప్రయత్నాన్ని చేస్తున్న అబ్దుల్ వహాబ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి దక్కించుకునే దిశలో అడుగులు వేస్తున్నాడు. సిద్ధిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ నేతత్వంలో ముందుకు సాగుతూ పలువురు మంత్రులను సంప్రదిస్తూ వారి సహస్ర సహాయ సహకారాలు కావాలని కోరున్నట్టు తెలిసింది. గతం నుండి పార్టీకి అనేక సేవలందిస్తూ కష్టపడి పని చేసిన కామకు పదవి వరించినట్లయితే



మరింత కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తామని ఆకాంక్షిస్తున్నాడు. సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ అండదండలతో అబ్దుల్ వహబ్ ఎన్ఎస్యుఐ కళాశాల అధ్యక్షుడి నుంచి యూత్ కాంగ్రెస్ వార్డు అధ్యక్షుడిగా, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంతో కష్టపడి పనిచేశారు. నేడు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా పనిచేస్తు ఇటీవలే జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో సిద్ధిపేట అసెంబ్లీ అధ్యక్షుడిగా పోటీ చేసి ప్రతిపక్షంలో ఉంటూ గత పది సంవత్సరాలుగా యువజన కాంగ్రెస్ లో కీలక పాత్ర పోషించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు నిర్బంధాలను ఎదుర్కొని పార్టీ కార్యక్రమాలకు కంకణ బద్ధులై కాంగ్రెస్ జెండాను విడవలేదని అబ్దుల్ వాహబ్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా సిద్ధిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా యువజన కాంగ్రెస్ కోటాలో మొదటి విడుతలో అవకాశం కల్పించాలని నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణను కోరినట్లు తెలిపారు.

# రైతుల పండుగ మహాసభను విజయవంతం చేయాలి..

### -గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 29)**రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు అనంతరం చైర్మన్ విజయ మాట్లాడుతూ ఈ ప్రజాపాలన ప్రభుత్వం ప్రథమ సంవత్సరంగా గంభీరావుపేట మార్కెట్ యార్డ్ లో 28 29 మరియు 30 తేదీలలో రైతుల పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ విజయ తెలిపారు గంభీరావుపేట మండలంలో ఇప్పటివరకు ధాన్యం దొడ్డు రకం1.80502 క్వింటాళ్లు కొనుగోలు చేసినారు సన్నరకం ధాన్యం కొనుగోలు చేయుచున్నారు ఇట్టి సన్నరకం ధాన్యము అమ్ముకొని 500 రూపాయల బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు దేశంలోనే ధాన్యము ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానంలో ఉన్నదని తెలిపారు రైతులకు రుణమాఫీ 18000 కోట్లు చేయబడింది కానీ వారికి మరల మరో విడత తేదీ 30 లోపు నాలుగు లక్షల మందికి రెండు లక్షల లోపు ఉన్న రైతులకు మాఫీ అయితుందని



తెలిపారు తేదీ 28 29 మరియు 30 తేదీలలో చలో మహబూబ్ నగర్ జరగబోయే రైతుల పండుగ మహాసభను రైతులందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి డైరెక్టర్ల లతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ బీసీ అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు సీనియర్ నాయకులు కొమిరిశెట్టి తిరుపతి సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్ జంగం రాజు బండ్ల రాజుగౌడ్ లక్కం నాంపల్లి తో పాటు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):-** ప్రభుత్వం ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో ప్రజలందరికీ తెలిసే విధంగా కళా యాత్ర నిర్వహించడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, గృహజ్యోతి, వంట గ్యాస్ రాయితీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,



ఉద్యోగాల నియామకాలు, మహిళా శక్తి ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే జిల్లా వ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 19 రోజుల పాటు జిల్లాలోని 114 గ్రామాలు, 7 మున్సిపాలిటీలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో హైదరాబాద్ నుండి దాదాపు 50 మందితో కూడిన సాంస్కృతిక కళా బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి..

### - పెద్దపల్లిలో జరగబోయే నిరుద్యోగ విజయోత్సవ సభకు పకడ్బందీ ఏర్పాట్లు.
### -పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-29 (తెలంగాణ పత్రిక):** డిసెంబర్ 4 వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



పెద్దపల్లిపర్యటన నేపథ్యంలోజన సమీకరణ,తదితర అంశాలపై ఎమ్మెల్యే తన నివాసంలో ఓదెల, ఎలిగేడు, సుల్తానాబాద్, జూలపల్లి మండలాల ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే

**దుబ్బాక ప్రతినిధి, నవంబర్29 (తెలంగాణ పత్రిక):**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లయ్య ఇటీవలే ప్రమాదవశత్తు గాయపడి సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో కలిసి పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లయ్య త్వరగా కోలుకోవడానికి అర్ఎంఓ,వైద్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు బిఆర్ఎస్ నాయకులు నందాల శ్రీకాంత్, రొట్టె రాజమౌళి పంతులు, మాజీ జడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, దుబ్బాక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంశీకృష్ణ, గన్నె భూమిరెడ్డి, కౌన్సిలర్ ఆస యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# పేదరికాన్ని గణించడం ఇలానా?

పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవయిుగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం.ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం. ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తూన్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను– ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి. ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే. రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది. వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్ధరహితం కాదా ? మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011–ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా. ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు. నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు. నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం. రెండవది: వినిమయాన్ని తగ్గించుకోవడం. అలా వినిమయాన్ని తగ్గించుకోవలసి వచ్చినప్పుడు అత్యంత అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేస్తారు. వైద్యం అటువంటి అత్యవసరమైన ఖర్చు. ప్రైవేటీకరణ కారణంగా దాని ఖర్చు బాగా పెరిగింది. ఐనా ఖర్చు చేయక తప్పదు.

# తెలంగాణగల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలి

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్




**కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 29.**తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుచు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రాంతం నుండి గల్ఫ్ పోవలసిన అవసరం ప్రజలకు ఉండదని నమ్మబలికి ఇంటికిఒక ఉ ద్యోగం ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మించి ప్రజలను మోసం చేశాడనిఅన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉత్తర తెలంగాణ నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాలకు ప్రజలు వలస వెళ్లారని దీన్ని దృష్టిలో ఉంచుకొని గల్ఫ్ పాలసీ తీసుకొస్తామని ఆనాడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీవిషయం ప్రజలందరికీ తెలుసు అని కృష్ణారావు అన్నారు.కోరుట్ల నియోజకవర్గం లో అత్యధికంగా వివిధ గల్ఫ్ దేశాల్లో మరణించగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, అధికారిక ఉత్తరం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాధితుల సమస్యను తెలియజేశామని దీంతో స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాధితులు అందరికీ న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కోరుట్ల నియోజకవర్గంలో మరణించిన గల్ఫ్ బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా మంజూరు చేశారని జువ్వాడి కృష్ణారావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గల్ఫ్ బాధితుల గురించి ఏనాడూ పట్టించుకోలేదని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండ్రీకొడుకులు అధికారాన్ని అనుభవించి ప్రజలను మోసం చేశారని అన్నారు గల్ఫ్ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ నాయకులు 2014 నుండి అధికారం అనుభవించిన పది సంవత్సరాల లో మరణించిన కుటుంబా ల ఇళ్లకు వెళ్లి ప్రతి కుటుంబానికి కల్వకుంట్ల సంజయ్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు క్షమాపణ చెప్పాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. గల్ఫ్‌లో మరణించిన మొహ్మద్ నబి కుటుంబానికి ఎక్స్ గ్రేసియా పత్రాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కౌన్సిలర్ సంగ లింగం, పోతుగంటి శంకర్ గౌడ్, చేపూరి కృష్ణారెడ్డి, అభి , పడాల లచ్చయ్య, సదుల వెంకటస్వామి, నల్ల రామరాజ్, ఎంబేరి సత్యనారాయణ, చల్ల పురుషోత్తమ్, చిట్యాల లక్ష్మీనారాయణ, తెడ్డు విజయ్ దశరథం, పల్లపు అశోక్, బొల్లె అక్షయ్, తోట్ల మహేష్, బుస రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# నేర విచారణ మరింత సమర్ధవంతంగా ఉండాలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,ఐపీఎస్.,

## రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్ పై నిరంతరం నిఘా ఉంచాలి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలపై నిఘా ఉంచాలి

**వేములవాడ, నవంబర్ 29(తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో శుక్రవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ శాఖ వినియోగిస్తున్నా సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ నేరాలపై నిఘా పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు.రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ.వివిధ నేరాల్లో నిందుతులుగా ఉండి షీట్లు తెరువబడి వారు విధిగా పోలీస్ స్టేషన్ కి హాజరు కావాలని లేని పక్షంలో బైండోవర్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్ల,హిస్టరీ షీటర్స్ ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,అక్రమ వ్యాపారాలపై నిఘా ఉంచాలి.జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను,కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ గంజాయి రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన పేకాట,గుడుంబా,%ాణూ% రైస్,వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయాలని అన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచి వారిపై కేస్లు నమోదు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, ఎస్.ఐ లు ,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు పండగ సంబరాల సదస్సు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం

## - గ్రామాల నుంచి రైతులు బయలుదేరేందుకు బస్సులు ఏర్పాటు చేయాలి -రైతులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలి -వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక నవంబర్ 30**న మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండగ సంబరాల సదస్సుకు జిల్లా నుంచి బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి రైతు పండుగ సంబరాలకు తరలి వెళ్లే రైతులకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30న మహబూబ్ నగర్ లో నిర్వహించే రైతు పండుగ సంబరాలకు సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో సదస్సుకు బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.గ్రామాల నుంచి రైతులు బయలుదేరేందుకు బస్సులో ఏర్పాటు చేయాలని, వారికి ప్రయాణానికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఎంఏవోలు నోడల్ అధికారులుగా ఉంటారని ఆదేశించారు. రైతులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా సదస్సును విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పిసిఓ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఆర్టీసీ డిఎం, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్ కు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



**హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**అల్గునూరులో శుక్రవారం జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమానికి హుజురాబాద్ పట్టణం 30 వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దీక్షా దివాస్ కార్యక్రమం తెలంగాణ ప్రజలు మర్చిపోలేని ముఖ్యమైన ఘట్టమని 30వ వార్డ్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు గుర్తు చేశారు. ఆనాడు అలుగునూర్ లో జరిగిన ఆ సంఘటనతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంకురార్పణ జరిగి పునాదులు పడ్డాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 30 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు తో పాటునాయకులు దిల్ శ్రీనివాస్, ఎర్ర రాజ్ కుమార్, ఎర్ర శ్రీధర్, ఎర్ర సంపత్, పూసల శేషాద్రి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేయాలి

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)** బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం రోజు హుజురాబాద్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం డిసెంబర్ 2,3 తేదీలలో హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ రోజున హుజురాబాద్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజేయనునట్టు సంపత్ రావు తెలిపారు. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, గంగిశెట్టి రాజు, జీడీ మల్లేష్, తిరుపతి రెడ్డి, జిల్లా మోర్చా జనరల్ సెక్రటరీ ఆకుల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొనడం జరిగింది..

# కుటుంబ నియంత్రణ కార్యక్రమం



**వేములవాడ , తెలంగాణ పత్రిక నవంబర్ 29:**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం పురుషులకు ఉచితంగా కుటుంబ నియంత్రణ కోత కుట్టు లేని (%చీూం%)ఆపరేషన్ శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు డాక్టర్ పెంచలయ్య డి సిహెచ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వేములవాడ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పురుషుల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం ను ప్రారంభించినారు. ఈ శిబిరంలో డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ వసంతరావు , డాక్టర్ రవీందర్, డాక్టర్ రమేష్ %చీంజ% సర్జన్ లతో65 మందికి శస్త్ర చికిత్స పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ (%చీూం%)చేసినారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజలి పి ఓ ఎం హెచ్ ఎన్, డాక్టర్ నయీమా, ఏవో శ్రీనివాసు, డెమో రాజకుమార్, బాలయ్య, యాదగిరి,అనుమాజిపేట, బోయినపల్లి, చందుర్తి, విలాసాగర్, జిల్లాలోని కేంద్ర ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):** తిరుమల, తిరుపతి దేవస్థానాన్ని శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామికి ఆయన మొక్కులు తీర్చుకున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పి ఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట

### కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ
### నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం
### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బీతొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం, రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 163 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 56,లక్షల 42, వేల 500 రూ,, విలువగల ఛేక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమా%శీ%డ్ల యశస్విని ఝాన్సీ రెడ్డీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేదలకు ఎల్లపుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు,అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా పడితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్యా



నాయక్,మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,రాయపర్తి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పెద్ద వంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రస్థాయికి ఎన్నిక

### -దమ్మన్నపేట మోడల్ స్కూల్ విద్యార్థులు..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 29)రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండలం గురువారం రోజున జిల్లాలోని రంగినేని ట్రస్టులో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో దమ్మన్నపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఆర్ విష్ణుప్రియ 10వ తరగతి పి మణిదీప్ 9వ తరగతి కే వర్ష 8వ తరగతి విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ శ్రీలత ఉపాధ్యాయులు సుమలత బాబు జాన్ శ్రీనివాస్ అంజుమ్ రేణుక చంద్రశేఖర్ తోపాటు అబ్దుల్ రహీం తదితరులు అభినందించారు

## ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర

**సిరిసిల్ల, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**ప్రజాపాలన కళా యాత్ర.....తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర తేది 19-11-2024 నుండి 07-12-2024 వరకు 19 రోజులు చేపట్టిన కళా యాత్ర శుక్రవారం రోజు వీర్నపల్లి మండల కేంద్రం తో పాటు గర్జనపల్లి, వన్ పల్లి 3 గ్రామాల్లో జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుంది గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయలవరకు పెంచడం జరిగింది, రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగింది,మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణి%శీ%చాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణి%శీ%చాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం



చేయడం జరిగింది ప్రభుత్వం ఏర్పడిన మొదటి స%శీ%వత్సరములో విజయవంతంగా పూర్తి చేసిన ప్రజాప్రభుత్వం ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజాపాలన కళాయాత్ర, ఈకార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాత్మక ప్రజా పోరాటాలు చేపట్టాలి

### ఎన్నికల హామీల అమలుకై ఉద్యమాలే శరణ్యం
### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ

**నర్సంపేట నవంబర్ 29( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కుక్కల యాకన్న అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలు ఓట్లు సీట్లు అధికారమే లక్ష్యం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం శ్రమజీవులకు అండగా ఉండి ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను చేపట్టాలని అందుకోసం పార్టీ సభ్యులను శాఖలను స్థానిక కమిటీలను కదలికలు పెంచాలని కోరారు. ఏనాటికైనా ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కేవలం మార్క్సిజం తోనే సాధ్యమని ఇది చరిత్ర చెప్పిన సత్యమని ఆ దిశలో కార్మిక కర్షక ఐక్యత నెలకొల్పుతూ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకుల నిజస్వరూపాలను బట్టబయలు చేస్తూ ప్రజల్ని చైతన్యవంతం



చేయాల్సిన గురుతరమైన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రోజురోజుకి పెరిగిపోతున్న కుల మత ఆర్థిక సాంస్కృతిక అంతరాలను వాటిని పెంచి పోషిస్తున్న మతోన్మాద పెట్టుబడిదారీ పాలకులను ఎండగడుతూ పార్టీ సభ్యులు శాఖల్లో కమిటీల్లో మరింత చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు అయ్యేంతవరకు నిరంతరం ప్రజా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెజ్జంకి రాజేష్, పు ట్టపాక సునీత, బండారి లావణ్య, ఈర్ల అనుష, ప్రమీల, దేవమ్మ, సతీష్,జ్యోతి, పుష్ప, రజిత తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

### -వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్

**నర్సంపేట నవంబర్ 29( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు 2024 డిసెంబర్ 14, 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగుతున్నాయని ఈ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ నర్సంపేట పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి బ్రోచర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం విద్యలో అనేక మార్పులు తీసుకొచ్చి, పేద విద్యార్థులు చదువుకు దూరం చేసే కుట్ర చేస్తున్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో పాఠశాల విద్యా విధానాన్ని పూర్తిగా కార్పొరేట్ మయం చేయాలని కుట్ర లో భాగంగానే ప్రస్తావన ఉన్న విద్యా విధానం మార్పు, అభివృద్ధి ముందుకు ఎలా పోతుందని మండిపడ్డారు దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి విద్యలో ఎలాంటి అభివృద్ధి లేకపోవడంలో పాలకవర్గాల కుట్రలో భాగమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గాలు విద్యారంగంపై దృష్టి



పెట్టకపోవడం వలన ఇప్పటికీ విద్యారంగం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి విద్యారంగంలో వస్తున్న మార్పులపై అందరికీ సమాన విద్య అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధి కోసం అదేవిధంగా వస్తున్న మార్పులపై సమగ్రంగా చర్చించడం కోసం ఈ మహాసభ వేదిక అవుతున్నాయని తెలిపారు. కావున ఈ మహాసభలో అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల యు ఎస్ ఎఫ్ ఐ కళాశాల కన్వీనర్ జంపాల రమ్య . రాధిక రజిత సురేష్ రవి వెంకటేష్ విద్యార్థిని విద్యార్థులు 100 మంది పాల్గొన్నారు .

## హిందూ చైతన్య రథయాత్రలో అలరించిన సుధా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

### -సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలి

**పాలకుర్తి నవంబర్ 29(తెలంగాణ పత్రిక)**ధర్మ పరిరక్షణ కోసం అంత పాటుపడాలని ధర్మ జాగరణ సమితి జిల్లా సంయోజక్ సత్యనారాయణ అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన హిందూ చైతన్య రథయాత్ర శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంకు చేరుకుంది. ఈ చైతన్య రథానికి పాలకుర్తి దేవస్థానం అర్చకులు దేవగిరి రమేష్ శర్మ, దేవగిరి రామన్న శర్మలు రథానికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రానికి చెందిన హిందువులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి వ్యక్తి నడుము బిగించాల న్నారు. అప్పుడే దేశంలో శాంతి, సౌభాగ్యం వెల్లి విరుస్తుందన్నారు. గతంలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచిందని, పుస్తకంలో మనమంతా చదువుకున్నట్లు గుర్తు చేశారు. అలాంటి ధర్మం మళ్లీ నేటి సమాజంలో రావాలన్నారు. పాలకుర్తి పురవీధుల గుండా నిర్వహించిన ఈ యాత్రకు విశేషమైన ఆదరణ లభించింది. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన



సుధా హై స్కూల్ విద్యార్థులు చక్కని నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చిన్న జాగరణ సమితి నాయకులు పూస్కూరి సోమేశ్వర్ రావు,ఇమ్మడి దామోదర్, తాళ్ల సోమనారాయణ,బజ్జూరి వేణుగోపాల్,రాపాక సత్యనారాయణ,రాపాక విజయ్,గజ్జి సంతోష్ కుమార్,అల్లాడి వెంకటేశ్వర్లు,మాదంశెట్టి భాస్కర్,దుంపల సంపత్,పబ్బ సంతోష్,దేవరాజు,బోగ్గారపు వెంకటేశ్వర్లు,బోనగిరి రంగయ్య, బోనగిరి కృష్ణమూర్తి, పన్నీరు సారంగపాణి,రాపాక రమేష్, గంగిశెట్టి సోమేశ్వర్, మరియు భక్తులు,భజన భక్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో 16 వ రోజు మహా అన్నప్రసాద వితరణ లో దాతలు

**నర్సంపేట : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణం యందు ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్న దానం దాతలుగామల్యాల కిరణ్ మయి వినయ్ కుమార్ కదిరిపాక రమ్య శ్రావణ్ కుమార్ మండల మమత గౌరీ శంకర్ రెడ్డి జిగు మానస రమాకాంత రెడ్డి శింగిరికొండ భవాని నవీన్ కుమార్ దంపతులకు కుమారుడు హేమంత్ జన్మదిన వేడుకలు ఆలయంలో అర్చకులు తివారి ప్రణీత్ ఫ్రాన్స్ ల పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహా అన్నప్రసాదం వితరణ ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు



చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, తోట భాస్కర్ గుప్తా,భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం, బీరం రవీందర్ రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య,దొడ్డ వేణు, మల్యాల రాజు,భరత్ స్వామి గిరగాని దుర్గేష్ గౌడ్, రావుల సతీష్ బండి చింటు కాట రఘు స్వామి ల తో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, మర్రి యాదగిరి, గుమస్తా దేశి రాము, పూల శ్రీధర్, మర్రి రాజు బీరం నాగిరెడ్డి దేశి సాయిపటేల్ దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## గోవులను పూజిస్తే సకల పాప హరణం

**ముస్తాబాద్, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో చందా విజయ్ కుమార్ స్వగృహ నివాసంలో కార్తీక మాసం శుక్రవారం రోజున బహుళ చతుర్దశి సందర్భంగా గోమాతకు పూజలు నిర్వహించి, మంగళహారతి ఇచ్చారు. ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళ భక్తులు విశిష్టంగా గోపూజలు చేశారు. గోవులను సందర్శించి శుభ్రం చేస్తారు. ఆవులను చక్కగా అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. వాటికి ఆహారాన్ని తినిపించారు. ఈ సందర్భంగా చంద్ర విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గోవులను పూజించడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని ఉద్దేశంతో గోవుల పూజను నిర్వహించామని తెలిపారు. ఎవరైతే గోపూజ నిర్వహిస్తారో వారికి ఆయురారోగ్యాలు, కీర్తి, ధనం, జ్ఞానం,క్షేమం లభిస్తాయి,అన్ని పాపాలు తొలగిపోయి,పుణ్య ఫలం లభిస్తుంది. గోవు లక్ష్మీ దేవి స్వరూపం కావడంతో గో పూజ చేస్తే సకల ఐశ్వర్యాలను పొందవచ్చని, పాడి పంటలు బాగా



పండుతాయి అని రైతులు మరియు ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు అన్నారు. ఈ కార్యక్రమంలో చందా విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు,ఆర్యవైశ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):**హైదరాబాద్ లోని పేరెడ్ గ్రౌండ్ లోవచ్చే నెల డిసెంబర్ 1 న నిర్వహించ తలపెట్టిన మాలల సింహ గర్జన సభకు మండలంతో పాటు ముథోల్ నియోజకవర్గ మాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముథోల్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు శంకర్ చెంద్రే కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం సభకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం చేపట్టే ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ సభ్యులు తాలూకా నాయకులు గంగాధర్ జాడే, గిరిధర్ జంగ్మే, రాజారం, మండల అధ్యక్షులు ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు దండే రమేష్, మండల కమిటీ సభ్యులు మగ్గిడి



రాజు, ఎర్రన్న, మధుకర్, శ్రీనివాస్, శంకర్ యూత్ సభ్యులు శ్రీధర్ ,ప్రవీణ్ ,రాజు, సూర్య కిరణ్తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ప్రతి పరీక్షలో రాణించేలా సిద్ధం చేయాలి

### విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలి
### విద్యాలయంలో బోధిస్తున్న తీరు, వంట గది, ఆహార పదార్థాలు, ఆవరణ పరిశీలన
### చిన్న బోనాల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల, నవంబర్ 29(తెలంగాణ పత్రిక)**విద్యార్థులు ప్రతి పరీక్షలో రాణించేలా సిద్ధం చేయాలని టీచర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యాలయం ఆవరణ, కిచెన్ గది, కూరగాయలు, బియ్యం, కోడిగుడ్లు, పండ్ల నాణ్యతను పరిశీలించారు. విద్యాలయం ఆవరణ స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? అని ఆరా తీశారు. మొత్తం 548 మంది విద్యార్థులు చదువుతున్నారని



ప్రిన్సిపాల్ థెరిసా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులను మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. ఇక్కడ విద్యాలయం టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసీఆర్ ది చెరిగిపోని సంతకం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):–** తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహా నాయకుడు కేసిఆర్ అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కేసిఆర్ అమరణ నిరాహార దీక్షను గుర్తు చేసుకుంటూ, దీక్ష స్ఫూర్తిని ప్రజల్లో రగిలిచేలా నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి ఆయన, దీక్ష దివాస్ కార్యక్రమ ఇంచార్జ్ తుల ఉమ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాటి ఉద్యమాన్ని గుర్తుచేసే ఫోటో ఎగ్జిబిషన్ ను బాల్క సుమన్, తుల ఉమా లు ప్రారంభించారు. అనంతరం కేసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చాడు అంటూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దీక్షకు దిగిన కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తదనంతరం ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ మాట్లాడుతూ,ఏప్రిల్ 27,2001న తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా గులాబీ జెండా ఎగర వేసిన నాయకులు కేసీఆర్ అని నవంబర్ 29,2009న కేసిఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అని గుర్తు చేశారు. అప్పుడున్న సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిధ్రమైనదని, మరల నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అవే నిర్బంధాలు, అణచివేతలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అంధకారంగా మారుతుందని విమర్శించారు. దీక్షా దివాస్ నుండి స్ఫూర్తి పొంది, కాంగ్రెస్ కబంధహస్తాల నుండి తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టడానికి తరుణం ఆసన్నమైందని స్పష్టం చేశారు. మరల ప్రజలంతా కేసీఆర్ నాయకత్వం



కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలందరూ మరొకసారి ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, అధికార మదంతో వేధించేవారికి తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా పార్టీ శ్రేణులందరు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పండగకి ఆహ్వానం



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం నవంబరు 29. (తెలంగాణ పత్రిక)** నేడు మధ్యాహ్నాము 3:00 గంటలకు గూడూరు మండలంలోని, భూపతిపేట రైతు వేదికలో మహబూబ్ నగర్ జిల్లా, అమిస్తాపూర్ లో జరగనున్న రైతు పండగ మహాసభను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భమున వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో, ఈ పండగ జరుపుతున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. ఇట్టి ప్రత్యక్ష ప్రసారానికి గౌరవ రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిగూడూరు మండల వ్యవసాయ అధికారిఎండి. అబ్దుల్ మాలిక్ కోరారు.

# ఉద్యోగులందరికీ ఆర్థిక అక్షరస్యతపై అవగాహన కార్యక్రమం

### - బ్యాంకుల్లో అందించే సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
### - ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనతో బీమా చేసుకోవాలి
### - ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద భీమా వర్తిస్తుంది
### - సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్



వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక బ్యాంకుల్లో అందించే సేవలు ప్రతి ఒక్కరూ విశ్వసించదగినవని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్,లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) కౌశల్ కిషోర్ లు చెప్పారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యోగులందరికీ ఆర్థిక అక్షరస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్



అశోక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యపడుతుందన్నారు.ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా,ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా ఉండే లబ్దిని వివరించారు.20 రూపాయలతో కూడిన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనతో బీమా చేయించుకుంటే ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద భీమా సొమ్ము అందుతుందన్నారు.భీమా చేయించుకొని ధీమాగా ఉండాలని అన్నారు.స్మార్ట్ఫోన్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సైబర్ భద్రత,డిజిటల్ సేవలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు డిజిటల్ లావాదేవీల పద్ధతులతో పాటు,సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఖాతాదారులకు వివరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి,ఎస్ ఎస్ టి డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి,అన్ని జిల్లా శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండుగ కు ఆహ్వానం

### రైతు సోదరులు అందరూ తరలిరావాలి
### సీఎం సభ ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రసారం
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల, నవంబర్ –29(తెలంగాణ పత్రిక)**ఈ నెల 30 వ తేదీన(శనివారం) రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారంహో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని 13 రైతు వేదికలలో ఈ కార్యక్రమము నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతు సోదరులందరూ తమ గ్రామాలకి సమీపంలో ఉన్నహో సోదరులందరూహో పెద్ద సంఖ్యలో రైతు వేదికలకు తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.కోనరావుపేట మండలం నిజామాబాద్, తంగళ్లపల్లి మండలం తాడూరు, గంభీరావుపేట మండలం నర్మాల, రుద్రంగి, ముస్తాబాద్ మండలం బద్దనకల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, చందుర్తి, బోయినపల్లి మండలం కొదురుపాక, వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వీర్నపల్లి, ఇల్లంతకుంట రైతు వేదికల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నామని, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



# రైతు పండుగ సభను జయప్రదం చేయండి

### తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**బీరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ లో ఈ నెల 30న నిర్వహించే రైతు పండుగ, రైతు భారీ బహిరంగ సభను తొర్రూరు మండలం లోని పలు గ్రామాల నుండి రైతులు ఆధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి పిలుపనిచ్చారు.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నేల 30 న జరిగే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గడిచిన ఏడాది పాలనలోనే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందన్నారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం 30 వేల మంది నుంచి 40 వేల మంది



రైతులు లబ్ది పొందారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు,వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు,ఆదర్శ రైతుల ప్రసంగాలు,ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయన్నారు.ఈ సభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు కాందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచార్యులు, బానోత్ గోపాల్, సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, సూపర్వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ ప్రారంభించిన ఎన్.హెచ్.ఏ.ఐ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిది, నవంబర్–29 (తెలంగాణ పత్రిక):** వరంగల్ –మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో జాతీయ రహదారుల అధారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల– వరంగల్ –ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను జాతీయ రహదారుల అధారిటీ నేడు ప్రారంభించిందని, జాతీయ రహదారి నిర్మాణ పనులు



సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరపు నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కోమటిపల్లి హై స్కూల్ "ప్రేమ్ కుమార్"

### ఇనుగుర్తి మండల-మ్యాస్ టాలెంట్ లో టాపర్

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 29** మండల కేంద్రం ఇనుగుర్తి జెడ్ పి హెచ్ ఎస్ లో తెలంగాణ గణిత ఫోరం(టిఎంఎఫ్) ఆధ్వర్యంలో డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం మండల స్థాయి గణిత టాలెంట్ పోటీలు నిర్వహించారు.చిన్న ముప్పారం, కోమటిపల్లి,మేచరాజు రాజు పల్లి హై స్కూల్స్ 10వ,తరగతి విద్యార్థులుపోటీలో పాల్గొనగా కోమటిపల్లి కి చెందిన ఇసంపల్లి ప్రేమ కుమార్ ప్రథమ స్థానంలో మండల టాపర్ గా ఎంపికయ్యాడు. డిసెంబర్ 11న తొర్రూరు మండలం మాటేడు లో జరిగే జిల్లాస్థాయి పోటీలో పాల్గొననున్నాడు. కోమటిపల్లి హైస్కూల్ హెచ్ఎం జ్యోతి తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,ప్రేమ్ కుమార్ కు



పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు,గణిత ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్ సార్ ఉత్తమ బోధన తో ఇది సాధ్యమైందని మెచ్చుకున్నారు.

# గణితంలో రాణిస్తే దేన్నైనా సాధించవచ్చు

### -మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్

**పాలకుర్తి నవంబర్ 29(తెలంగాణ పత్రిక)**శుక్రవారం రోజున తెలంగాణ గణిత ఫోరం పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత టాలెంట్ నిర్వహించనైనది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, మహాత్మ హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ లు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో గణితం ముఖ్యమైన స్థానం వహిస్తుందని, గణితంలో ముందున్న విద్యార్థి మిగిలిన అన్ని విషయాలలో ముందు ఉంటారని, గణితం సబ్జెక్ట్ అన్ని సబ్జెక్టులకు రారాజుని, శ్రీనివాస రామానుజన్ భారతదేశం గర్వించదగ్గ గణిత వేత్తని కొనియాడారు. శుక్రవారం రోజు నిర్వహించిన గణిత పోటీలలో ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ స్థానంలో గూడూరు ఉన్నత పాఠశాల




విద్యార్థి ఎస్ మధుకర్, ద్వితీయ స్థానంలో వావిలాల పాఠశాల విద్యార్థిని పి శృతి, తృతీయ స్థానంలో విస్నూర్, గూడూరు పాఠశాల విద్యార్థులు కే గణేష్, ఎం శ్రీజ, కే నితిన్ చారి తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో బొమ్మెర పాఠశాల విద్యార్థిని జె హరిత లు డిసెంబర్ లో జరిగే జిల్లాస్థాయి గణిత ప్రతిభా పోటీలకు ఎంపికైయ్యారన్నారు.

# నిరుపేద కుటుంబానికి హమీద్ బియ్యం వితరణ..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 29)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లొ శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల కేంద్రము లొ మార్కొండయ కాలానికి చెందిన ఇరవేణి గంగయ్య 45 గుండెపోటుతొ గత వారం రోజుల క్రితం మృతి చెందారు విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ మనసు చెల్లించి మానవతా దృకృథంతో అట్టి నిరుపేద కుటుంబానికి తృణప్రాయంగా 25 కేజీల సన్న బియ్యాన్ని వితరణగా ఆ కుటుంబానికి అందజేశారు గంగయ్య కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని భరోసా కల్పించారు ఇట్టి కార్యక్రమానికి సొషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కోటలింగం సీనియర్ నాయకులు




బంగ్లా రాజుగౌడ్జంగం రాజులు యువ నాయకులు రాజశేఖర్, లక్కం నాంపల్లి యండి తాహేర్ తోపాటు తదీతరులు పాల్గొన్నారు,

# చంద్రంపేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**సిరిసిల్ల, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.. ఈ రోజు కొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోదించారు.. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ,పాఠశాల ఉపాధ్యాయనీలు పల్లవి,శ్రీమతి, విద్యార్థులు పాల్గొన్నారు




# రైతులకు పలు పథకాల గురించి అవగాహన

### -సొసైటీ చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి

**ఎలిగేడు, నవంబర్–29 (తెలంగాణ పత్రిక):** ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో, సొసైటీ చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి రైతులకు చేకూర్చిన లబ్ధి వివిధ రకాల ప్రభుత్వ పథకాల గురించి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి రైతులకు రుణమాఫీ రూ.17,869 కోట్లు అయితే నేమి, ధాన్యం కొనుగోలు 15587 కోట్లు, ఉచిత కరెంటు 10,444 కోట్లు, పెట్టుబడి సాయం 7,625 కోట్లు, రైతు బీమా1,455 కోట్లు, పంట బీమా రూ.1,300 కోట్లు మొదలగు పథకాల గూర్చి అన్నదాత సంక్షేమానికి ఏడాది కాలంలో ఇప్పటి వరకే రూ. 54,280 కోట్ల ను రైతులకు




చేకూర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, సీఈఓ విక్రమ్, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ లో ఏ ఈ ఓ చేతివాటం

**పట్టా పాసు పుస్తకాలు 7.23 ఎకరాలు !**
**ఏఈఓ రాసిన కుపెన్ 8.02 ఎకరాలు నమోదు ?ఎకరానికి 25 క్వింటాలు వరకు**
**ప్రభుత్వం ఎసులుబాటువందల కొద్ది టన్నుల ధాన్యాన్ని మిల్లర్లకు తరలింపు !**
**మిల్లర్లు అధికారులు కుంభకై రైతన్నను ముంచుతున్న వైనం ?**
**మూడు రోజులకు ఒకసారి కేంద్రాలపై మోనిటరీ చేస్తున్న అధికారి..**
**రైతే రాజ లేక అప్పులు పాలు అన్న నినాదమా !**
**జిల్లా సహకార అధికారి మరియు సివిల్ సప్లై అధికారులు ఎక్కడ?**
**స్పందించాలంటూ ఆర్తనాదాలు !**

**అశ్వారావుపేట ఆర్సి నవంబర్ 29 ( తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని రైతులు



పండించిన పంట విక్రయాలకు ప్రభుత్వ అధికారులైన అగ్రికల్చర్ ఏ ఈ ఓ లు చేతు వాటాలను ప్రదర్శిస్తున్నారు. పట్టా పాస్ పుస్తకాల లో ఉన్న నమోదు కంటే ఎక్కువ శాతంగా ధాన్యం కొనుగోలు టోకెన్లు రైతులకు రాయటం మండలాలలో పలు విమర్శలకు దారితీస్తున్నాయి. ఇటువంటి టోకెన్లు పేరుతో కొందరు దళారు వ్యవస్థ ధాన్యం కొనుగోలు సెంటర్లో ధాన్యాన్ని మిల్లర్లకు ట్రక్ సీట్ ద్వారా తరలించి భారీ స్థాయిలో విక్రయాలు జరిపి లాభం పొందుతున్నారు. దీనితోపాటు ప్రభుత్వం సన్న ధాన్యానికి 500 రూపాయల బోనసును సైతం దళారి వ్యవస్థ మింగేస్తుందని విమర్శలు లేకపోలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణం,లో జమ్మిగూడెం,ఊట్లపల్లి , భీముడు గూడెం.అశ్వారావుపేట గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం( సొసైటీలు) నుండి ధాన్యం కొనుగోలు సెంటర్లను




ప్రతి పాదాలు చేయడం జరిగింది. ఇటువంటి కేంద్రాలలో రైతుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ముందుగా అగ్రికల్చర్ శాఖ అధికారి అయిన ఏ ఈ ఓ గ్రామాలలోని రైతుల భూములలో పంట నమోదు కార్యక్రమాన్ని జరుపుకున్న పెమట తదుపరి రైతు ఆయా శాఖకు సంబంధించిన అధికారులను సంప్రదించగా వారు కుపెన్ విడుదల చేస్తారు. కుపెన్ ను సొసైటీల సభ్యులు అయిన సెక్రటరీలు కు అందించడంతో రైతు ధాన్యాన్ని మేక్చర మిషన్ ద్వారా (తేమ శాతం) కోసం కొన్ని దినాలు సూర్య కిరణాలకు ఆరబెట్టిన పెమట ధాన్యాన్ని మరల మెర్చర్ మిషన్ చూసిన సొసైటీల సెక్రటరీలు మిల్లర్లకు పంపిణీ చేసేందుకు భారీ వాహనాలకు ట్రక్ సీటు ద్వారా ప్రభుత్వం ఆమోదించిన మిల్లర్లకు సరఫరా కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఇది ప్రభుత్వం నిబంధనలకు అనుసంధానంగా కొనసాగుతుంది. కానీ అశ్వరావుపేట పట్టణంలోని ఉన్న కొందరు అగ్రికల్చర్ అధికారులు




పట్టా ధర పాసు పుస్తకాల లో నమోదు అయిన భూమి విస్తరణ ఒక లెక్క ఉంటే కుపెన్ మరో లెక్కగా రాసి అధికం క్వింటాల ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయటంలో సూత్రధారుల పాత్ర వహిస్తున్నట్లు మండలం అంతా జోరుగా కోడై కోస్తుంది.నిజానికి ఇటువంటి ప్రక్రియ వల్ల రైతు పూర్తిగా మోసపోతున్నాడని తెలుస్తుంది. ఎందుకంటే దళారి వ్యవస్థ మిల్లర్లు అధికారులు కుమ్మక్కై కొందరు దళారులు అధిక మొత్తంలో అగ్రికల్చర్ ఏ ఈ ఓ ద్వారా రాసుకోవడం దళారులు నిల్వలు చేసిన ధాన్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా అదనంగా రాపించుకుంటున్నారు ముందుగా కొందరు రైతుల వద్ద కింటా ధాన్యం 1300 నుండి 1400 రూపాయల వరకు విక్రయాలు జరిపి నిలువలు చేసి కుపెన్ ద్వారా ప్రభుత్వానికి విక్రయాలు 2320/- రూపాయలకు జరిపి క్వింటా ధాన్యానికి సుమారు 700 నుండి 800 రూపాయల వరకు అదనంగా పొందుతూ ప్రభుత్వ ఇస్తున్న 500 రూపాయల బోనస్ ను సైతం మింగేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమంలో జిల్లాలోని కోట్ల రూపాయలు కుంభకోణం జరుగుతుందని ఇటువంటి వాటిపై నిఘా పెట్టాల్సిన ధాన్యం మొనటరింగ్ అధికారులు సైతం విజిట్ చేసే పరిస్థితి కనబడటం లేదని కాసులకు కక్కుర్తి పడి వారని ఒక రోజు రెండు రోజులు ఉద్యోగాలు చేస్తున్నారని భారీ స్థాయిలో విమర్శలు లేవలెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా డి సి ఓ మరియు డి.యస్. సి.ఓ సైతం కఠినంగా వ్యవహరించాలని అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు మొనటరింగ్ చేసే విధంగా రూపకల్పన చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద (తంబింగ్) ఏలిముద్ర మిషన్ ఏర్పాటు చేస్తే కొంతవరకు నివారణ కార్యక్రమాలు జరుగుతాయని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి, నవంబర్29 (తెలంగాణ పత్రిక):**అక్బర్ పేట-భూంపల్లి మండలంను పూర్తిస్థాయి మండలంగా ప్రకటించినందుకు శుక్రవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర సమాచార రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వము మండలం గా చేసి తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేసి చేతులు దులుపుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి మండలంగా ప్రకటించిందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 29.**వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన శ్యామల నర్సింహా అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ మామిడి సతి రెడ్డి పరామర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు యాస నిశాకర్ రెడ్డి, యాస అంజిరెడ్డి, వెలిసోజు నరేంద్ర చారీ, మహంకాళి సిద్దయ్య, శ్యామల వెంకటేష్, చెన్నారం మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర ఏ,బి వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
**- ఆహారం వండిన తర్వాత ఆ భోజనం ఆహార కమిటీ సభ్యులు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి**
**- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక** ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర ఏ, బి వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట చేసేటప్పుడు తర్వాత




వంట గదిని శుభ్రపరచుకోవాలని వంట చేయుటకు, త్రాగడానికి ఫిల్టర్ నీళ్లు మాత్రమే వాడాలని, బియ్యం, కూరగాయలు ఇతర సరుకుల నాణ్యతా విషయంలో రాజీ పడొద్దు అన్నారు.ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా మాదిరిగా చూడాలని,వారికి పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ప్రతి రోజు స్టోర్ రూమ్, కిచెన్ ను వసతి గృహ సంక్షేమ అధికారి పరిశీలించాలని, వంటకు వాడే వస్తువులు నాణ్యత లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. ఆహారం వండిన తర్వాత ఆ భోజనం ఆహార కమిటీ సభ్యులు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఆహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

**పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలి**
**డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు**



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 29:**నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పోలీసు స్టేషన్ ను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు శుక్రవారం ఆకస్మికంగా తనికీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను,రికార్డులను ఆయా గ్రామాలకు సంబంధించిన సమస్యలపై ఆయన ఆరా తీశారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా జరుగుతున్న సంఘటనలు వాటిపై నమోదయిన కేసులు, వాటిని అదుపు చేసే విషయంలో తీసుకుంటున్న చర్యలపై సంబంధిత ఎస్ఐను




వివరాలు అడిగి తెలసుకున్నారు. పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని అన్నారు.పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరుబాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు.విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికితీసుకురావలని అన్నారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.....

**ఓరుగల్లు వాసులకు మరో విభజన హామీని నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వం....**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29(తెలంగాణ పత్రిక)**వర్ధన్నపేట నియోజక వర్గం గ్రేటర్ వరంగల్ 45 వ డివిజన్ పరిధిలోని అయోధ్య పురంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించబోయే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని పరిశీలించి, అనంతరం మడికొండ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ..కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది, ప్రస్తుతం నిర్మిస్తున్న




రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్ ను అప్ గ్రేడ్ చేసి కోచ్ ఫ్యాక్టరీ గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం వల్ల వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఇప్పటికే గిరిజన వర్సిటీ ఏర్పాటు చేసిన కేంద్రం ప్రభుత్వం తాజాగా కోచ్ ఫ్యాక్టరీ ని కూడా మంజూరు చేయటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్, జలగం రంజిత్, కరుణాకర్, వెంకట్రావు, గడ్డం మహేందర్, పిట్టల రమేష్, దువ్వ నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ఎల్లారెడ్డిపేట,( తెలంగాణ పత్రిక )నవంబర్ 29**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుమాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అందే సతీష్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కది రే రజిత శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ రేండ్ల హనుమంత్. బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనవేని రవి.. ధర్మారం సతీష్.బద్దిపడిగే మాధవరెడ్డి కర్రోల్ల రాజు. గుంటి ఆగం. మల్యాల ఎల్లయ్య. ఉల్లి అంజయ్య. బట్టు దేవయ్య. డాక్టర్ బాలయ్య పాత పెల్లి రాజ%శీ% ఉల్లి ఎల్లం గూడూరు ఎల్లయ్య పెరుమాండ్ల రాజయ్య మల్యాల రాములు వీర్నపల్లి కిషన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు లబ్ధిదారులు. సోమరపు భగవంతు కు 30000 ,నిమ్మల భాగ్యమ్మ 50000,చల్ల ప్రశాంత్ 36000, వీర్నపల్లి నరసవ్వ 15000, శ్రీరాముల




వెంకవ్వ60000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ..నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

**గోరంటాల గ్రామంలో 62 లక్షలతో నిర్మించే వంతెనకు భూమిపూజ..**
**దమ్మన్నపేటలో 24 లక్షలతో పల్లె దావఖాన ప్రారంభోత్సవం..**

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 29)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని పలు గ్రామాలలో నేడు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు అందులో భాగంగా గోరంటాల లో 62 లక్షలతో నిర్మించే వంతెనకు భూమి పూజ దమ్మన్నపేటలో 24 లక్షలతో



నిర్మించిన పల్లె దావఖాన ప్రారంభించనున్నారు ఈ ప్రారంభోత్స ఏర్పాట్లను కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్మిరిశెట్టి తిరుపతి భూమరాజం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు వీరితోపాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 29)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని మల్లారెడ్డిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు అజయ్ కుమార్ శివరామ కిరణ్ కు
ప్రాథమిక పాఠశాల మల్లారెడ్డిపేట ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పాతూరి రజిత ప్రధానోపాధ్యాయులు జక్కుల యశ్పాల్ ఉపాధ్యాయులు చీకట్ల రాజు శిరీష భార్గవి శ్యామల సిఆర్పి మహేష్ మరియు ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ దస్తగిరి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు




# జూనియర్ కళాశాల అధ్యాపకుడు గుండెపోటుతో మృతి

**తెలంగాణ పత్రిక కోటగిరి.నవంబర్29.**
కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జ్వాలజి అధ్యాపకుడు గోవర్ధనగిరి తరగతి గదిలో పాటలను బోధించేటప్పుడు గుండెపోటు రావడంతో కళాశాల సిబ్బంది స్థానిక ఆసుపత్రికి తరలించగా అతనికి డాక్టర్ పరీక్షించి మరణించినట్లు వైద్యులు తెలిపారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.



# ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-29-తెలంగాణ పత్రిక:-** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులు, బిసి సంక్షేమ వసతి గృహ, మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహ ప్రిన్సిపాల్ ల్లు , హెడ్ కుక్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. మండలాల వారిగా వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటకు నాణ్యమైన కూరగాయలు, సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. కూరగాయల సరఫరాదారులు వసతిగృహాలకు నాణ్యమైన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లు, అరటి పండ్లు, పాలు ఇతర సరుకులను సరఫరా చేయాలన్నారు. సరఫరాదారులు అందించిన వస్తువుల నాణ్యతను ప్రిన్సిపాల్ ల్లు పరిశీలించి, వస్తువుల నాణ్యత సరిగా లేనట్లయితే వాటిని తిరిగి వెనక్కి పంపించాలని తెలిపారు. కుళ్ళిన, నిల్వ ఉంచిన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వంటకు ఉపయోగించరాదన్నారు. అన్ని సరుకులను పరిశుభ్రంగా, ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని తెలిపారు. కూరగాయలను నేరుగా నేలమీద ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వంటకు ముందు కూరగాయలను ఉప్పు నీటితో కడగాలని సూచించారు. పుచ్చులు, పురుగులు ఉన్న కూరగాయలను వంటకు ఉపయోగించరాదన్నారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాలును ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. వంట గదిలో దోమలు, ఈగలు, పురుగులు, బొద్దింకలు, బల్లులు, ఇతర కీటకాలు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంట మనుషులు ఇప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వంటకు ముందు చేతులు, కాళ్లను పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. వంట చేసే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, మాస్క్, ఆప్రాన్ ధరించాలన్నారు. వంట పాత్రలను డిష్ వాషర్లతో ఒకటికి రెండుసార్లు శుభ్రపరచాలన్నారు. వసతిగృహాల్లోని నీటి తొట్టెలను వెంట వెంటనే శుభ్రపరచాలని తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వంట సరుకులు వసతి గృహానికి రాగానే వస్తువుల గడువు తేదీ ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు తీరిన వస్తువులను వంటకు ఉపయోగించరాదని తెలిపారు. మరుగుదొడ్లను, వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి డి. శ్రీనివాస్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ రెడ్డి, ప్రాంతీయ సమన్వయకర్త గోపీచంద్, బీసీ సంక్షేమ గృహ, మహాత్మ జ్యోతిబాపూలే సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాల్ ల్లు, వంట మనుషులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# టీడీఎస్ఏ పల్లె దంత సేవ పోస్టర్ ఆవిష్కరణ

## -టీడిఎస్ఏ అద్యక్షులు బాలుసాని మణిదీప్

**సుల్తానాబాద్, నవంబర్-29 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ (టీడిఎస్ఏ) పల్లె ప్రాంత ప్రజల కోసం గొప్ప శుభవార్త తెలిపింది. గ్రామీణ ప్రాంత ప్రజల కోసం టీడిఎస్ఏ పల్లె దంత సేవ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు శుక్రవారం టీడిఎస్ఏ తొమ్మిది నెలల మైలు రాయిని చేరడంతో, 9 నెలలలో చేసిన




కార్యక్రమాలను పోస్టర్ ద్వారా ఆవిష్కరించారు. 2024 చివరి సర్వసభ్య సమావేశాల్లో పల్లె దంత సేవ కార్యక్రమాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా టీడిఎస్ఏ అద్యక్షులు బాలుసాని మణిదీప్ పల్లె దంత సేవ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మణిదీప్ మాట్లాడుతూ, వచ్చే నేలలో వెములవాడ లో అవగాహన కార్యక్రమం నిర్వహించి,అనంతరం పెద్దపల్లి జిల్లాలోని పూసాల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# ఆకస్మిక మృతి



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29(తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామం 65వ డివిజన్ లో గురువారం రాత్రి 10 గంటలకు వెలిశోజు సాంబయ్య చారి బిఆర్ఎస్ కార్యకర్త ఆకస్మికంగా మరణించడంతో శుక్రవారం కార్పొరేటర్ దివ్యరాణి రాజు నాయక్ అతని నివాసానికి వెళ్లి పార్ధివ దేహానికి పూలమాల వేసి అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పిఎ సిఎస్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి ఎల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి దేవన బోయిన కుమారస్వామి బిఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోమల శ్రీనివాస్ బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు బొర్ర సురేష్ మధ్యల తిరుపతి చిట్యాల కమలాకర్ గోలి విద్యాసాగర్ రెడ్డి నల్లాల సందేశ్ గంగిళ్ళ భాస్కర్ రెడ్డి దేవన బోయిన శంకర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగూడ రైతు వేదికలో ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం

## పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనుసరి సీతక్క ఆధ్వర్యంలో

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)** కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క, కొత్తగూడా గంగారం మండల ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వంలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో, ఆ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు, పూర్తి అయినవి, టెండర్లు పూర్తయిన ఇంకా మొదలు కానీ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడ, గంగారం మండలాలకు కావలసిన అభివృద్ధి పనుల నమూనాలను, అంచనా వ్యయాలకు సంబంధించిన అన్ని వివరాలను పంపాలని అధికారులను ఆదేశించారు. టెండర్లు పూర్తయినా, ప్రారంభం కానీ, పూర్తి చేయనికాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి,ఆటంకాలను సమీక్షించి, ఒకే కాంట్రాక్టర్ కు ఎక్కువ మొత్తంలో కాంట్రాక్టు పనులు ఉన్నట్లైతే, కొన్ని పనులకు టెండలను రిమూవ్ చేసి, కొత్త కాంట్రాక్టర్లకు ఇవ్వాలని ఆదేశించారు. పోడుభూము రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఫారెస్ట్ ఉన్నతాధికారికి సూచించారు. ములుగు నియోజకవర్గంలోని ఈ రెండు మండలాలను అభివృద్ధి పథంలో ముందుండే విధంగా తీర్చిదిద్దాలని, అభివృద్ధికి కృషిచేసిన ప్రభుత్వ అధికారులకు, సన్మానాలు, ప్రమోషన్లు ఉంటాయని తెలిపారు.గుంజేడు ముసలమ్మ దేవస్థానం రహదారి అస్తవ్యస్తంగా ఉండడంతో, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఆ రహదారి కాంట్రాక్టర్ తక్షణమే పనులను ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, లేనియెడల వేరే కాంట్రాక్టర్ కు టెండర్ అప్పజెప్పి, త్వరితగతిన పూర్తయ్యే విధంగా ఆర్ అండ్ బి అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. నేడు వాతావరణ ప్రభావంతో, గ్రామాలలో ప్రబలుతున్న, రోగాల భారీన ప్రజలు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి గ్రామ లలోసందర్శించి, అవసరమైతే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వైద్యం అందించాలన్నారు. డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి, ప్రజల రోగాలను గుర్తించి, తగు విదంగా వైద్య




సేవలు అందించాలని అన్నారు. యువత గుట్కా, మట్కా, గంజాయి, డ్రగ్స్ కో కాయిన్స్ లాంటి చెడు అలవాట్లకు గురై పెడదారిన పడకుండా, సక్రమమైన మార్గంలో నడిచే విధంగా పోలీస్ అధికారులు చొరవ చూపాలని వారికి బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రంగ అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పీడీఎస్యు.. విద్యార్థి ఉద్యమాల దిక్సూచి!

## - ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి
## - సిద్దిపేటలో పీడీఎస్యు అర్థ శతాబ్దోత్సవ సభ..!!

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):** పీడీఎస్యు అనేది ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఆవిర్భవించి యాభై సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో శివానుభవ మండపంలో అర్థ శతాబ్దోత్సవ సభ పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌతమ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డి హాజరై మాట్లాడుతూ సమాజ మార్పుకు పిడిఎస్యు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పది దశాబ్దాలుగా శాస్త్రీయ విద్య సాధన కోసం,పేద ధనిక తేడా లేని కామన్ స్కూల్ విద్యా విధానం కోసం పీ.డీ.ఎస్.యు నిరంతరం ఉద్యమిస్తుందని అన్నారు. విద్యారంగ సమస్యలకే పరిమితం కాకుండా అనేక పౌర,ప్రజాస్వామిక ఉద్యమాల్లో పాలుపంచుకున్నదని తెలిపారు. యాభై సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఎన్నో త్యాగాలు చేసిందని, జార్జిరెడ్డి, జే.సీ.ఎస్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి, మారోజు వీరన్న , స్నేహాలత లాంటి విప్లవ వీరకిషోరాలు అమరత్వం చెందారని గుర్తు చేశారు. సినిమా నటుడు అభయ్ నవీన్ మాట్లాడుతూ




జార్జిరెడ్డి ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు.జార్జి రెడ్డి తనను ఎంతగానో ప్రభావితం చేశాడని అన్నారు. పేద విద్యార్థుల పక్షాన చివరి శ్వాస వరకు నిలబడ్డా గొప్ప వ్యక్తి అన్నారు.అదే విధంగా పీడీఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కీ శ్రీకాంత్ మరియు టీపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ వస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు పూర్వ మరియు ప్రస్తుత విద్యార్థులు ప్రేమ్, స్వామి, దేవులపల్లి రమేష్, ఉదయ్, రాణా ప్రతాప్, రవి తేజ, నిరంజన్,పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క కి ఘనస్వాగతం పలికిన మల్లంపల్లి మండల ప్రజలు

## మల్లం పల్లి మండలం గా ప్రకటించినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు. మంత్రి సీతక్క

**తెలంగాణ పత్రిక నవంబర్ 29(ములుగు జిల్లా ప్రతినిధి )**ములుగు జిల్లా లో ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి మండలం చేసిననూతన మల్లంపల్లిమండల ప్రజలకు నా శుభా కాంక్షలు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గ్రామీణ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి మండలం గా ప్రకటించడం జరిగిందని మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం మల్లంపల్లి మండలం



ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చెయ్యడం జరిగిందని త్వరలోనే మండల కార్యాలయాలు నిర్మించి పరిపాలన అందిస్తామని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మండల సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# మైనింగ్ స్టాఫ్, ఈ అండ్ ఎం సిబ్బంది సంబరాలు

**మందమర్రి, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):-**సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు కార్మిక సంఘం గురువారం నిర్వహించిన కార్పొరేట్ స్థాయి స్ట్రక్చర్ సమావేశాలలో మైనింగ్ స్టాఫ్, ఈ అండ్ ఎం సూపర్ వైజర్ సిబ్బందికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడానికి హర్షిస్తూ శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిపై సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గని ఇంచార్జ్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు. అనంతరం మైనింగ్ స్టాఫ్, ఈ అండ్ ఎం సూపర్ వైజర్ సిబ్బంది మాట్లాడుతూ, గురువారం జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యజమాన్యానికి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి మధ్య పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదరడం జరిగిందని తెలిపారు. మైనింగ్ స్టాఫ్ సూపర్వైజర్ గా పని చేస్తూ, మెడికల్ అన్ ఫిట్ అయితే వారికి సూటబుల్ జాబ్ ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించడంతో పాటు గతంలో డిస్మిస్ అయిన జెఎంఈటి సిబ్బంది అందరిని తిరిగి తీసుకోవడానికి యాజమాన్యం



ఒప్పుకోవడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేం లాల్, మైనింగ్ స్టాఫ్ పిట్ కార్యదర్శి, బ్రాంచ్ ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి బానోతు నాగేశ్వర్ నాయక్, ఓవర్ మెన్ జైనాథ్, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ సురేందర్, మెకానికల్ ఫోర్ మెన్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ కుమార్, మైనింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేశాయి బీడీ కంపెనీని నిర్బంధించిన సిఐటియు బీడీ కార్మికులు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29** :పర్దీపేట్ దేశయి బీడీ కంపెనీ లో శుక్రవారం మేనేజ్మెంట్ మరియు టేకదారులు బీడీ కార్మికుల సమస్యల పరిష్కరిస్తామని మాట ఇచ్చి కార్మికులను అందర్నీ పరిదీపెట్ సెంటర్కు రమ్మన్నారు కార్మికులందరూ వచ్చిన తర్వాత టేకదారులు మరియు యాజమాన్యం ముఖం చాటేసి రాకుండా ఎగొట్టారు దాంతో కార్మికులు కోపో దృక్తులైన కార్మికులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆఫీసు ముట్టడించడం జరిగింది దీంతో యజమాన్యం దిగివచ్చి రేపటినుండి 2000 బీడీలు తీసుకోవడం బంద్ చేస్తామని అలాగే అగ్రిమెంట్ పేపరు ప్రతి బ్రాంచ్లో టేకదారులతో వ్రాసి కార్మికులకు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ ఒప్పందం మీడియా మిత్రులు పోలీస్ అధికారులు గ్రామ పెద్దలు యూనియన్ నాయకుల మరియు కార్మికుల సమక్షంలో ఒప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బి డి అండ్ సి గారి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కే



చంద్రశేఖర్ మరియు జిల్లా కోశాధికారి సత్యం జిల్లా నాయకులు శ్రీహరి నాయకులు భాగ్యమ్మ మంజుల రాణి మంజుల జ్యోతి లక్ష్మి కళావతి శ్రీలత మమత తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ మర్యాదపూర్వకంగా కలిసిన ట్రస్ట్

**మంగపేట,నవంబర్, 29 (తెలంగాణ పత్రిక)**మంగపేట మండలానికి నూతనంగా వచ్చినటువంటి తహసీల్దార్ తోట రవీందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ , ప్రధానకార్యదర్శి మునిగాల రాకేశ్ ,ప్రచారకార్యదర్శి గగ్గురి మహేష్,ట్రస్ట్ సభ్యులు ఇంతియాజ్, రోహిత్ పాల్గొన్నారు



# అప్పుల బాధతో గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు మృతి

## నాగారం గ్రామానికి చెందిన వెంకటేష్ మృతితో గ్రామంలో విషాదం

**కొనరావుపేట, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగరం గ్రామానికి చెందిన దూస వెంకటేష్ (34) అనే వ్యక్తి గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి తల్లి, తండ్రి, భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. గత ఆరునెలల క్రితం గల్ఫ్ వెళ్లి అక్కడ ఉపాధి లేక ఇంటికి వచ్చిన వెంకటేష్ వేములవాడలో ఒక బట్టల షాపులో జీతం ఉంటు కుటుంబాన్ని పోషిస్తూ జీవిస్తున్నాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక వారం క్రితం గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి



చెందాడు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీస్ లు దర్యాప్తు చేస్తున్నారు

## కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం



(తెలంగాణ పత్రిక) వెంకటాపురం నవంబర్ 29: వెంకటాపురం మండలం మండల కేంద్రంలోని హైస్కూల్ సమీపంలో కుమ్మరి వీధి లో జరిగినటువంటి కాంగ్రెస్. అతీయ సమ్మేళనానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ. యువ నాయకులు.కిరణ్ కుమార్ వర్మ. పాల్గొన్నారు. వీధిలోని ప్రజలతో ఆప్యాయతగా మాట్లాడుతూ. వీధిలో వారి సమస్య ల గురించి అడగగా. పలు సమస్యలు ఉన్నాయని. తెలియచేయటంతో. ఇట్టి సమస్యలును భద్రాచలం నియోజక వర్గం. శాసన సభ్యులు. ఎమ్మెల్యే డా " తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకెళ్తానని. ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో మున్నా ఎక్కేల కుమార్ ఏక్కేల వెంకటేశ్వర్లు.సరికొప్పుల నాగమణి తోట స్వర్ణ. సీనియర్ నాయకులు చిట్టిమల్ల దేవ. మల్లికార్జున సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలమూరుకు సీఎం రేవంత్ రెడ్డి

### రైతు సంబరాలసభలో పాల్గొన్న మంత్రులు ఎమ్మెల్యేలు





తెలంగాణ పత్రిక ప్రతినిధి30 మహబూబ్నగర్ జిల్లా.అమిస్తాపూర్ దగ్గర నిర్వహిస్తున్న రైతుల సంబరాలలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు, పాలమూరు ఎమ్మెల్యేలు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు విజయోత్సవాల రైతుల పండుగ లో భాగంగానిన్న మహబూబ్ నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ దగ్గర ఏర్పాటుచేసిన స్టాళ్ల సందర్శనకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సహచర పాలమూరు ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే జనం పల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి నేడు మహబూబ్నగర్ జిల్లాకు పలు మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి సభకు పాల్గొనున్నారు.

## రైతు పండుగ కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి



ఎలిగేడు, నవంబర్–29 (తెలంగాణ పత్రిక): ఎలిగేడు మండల వ్యవసాయ అధికారి ఉమాపతి మాట్లాడుతూ శనివారం రోజున మహబూబ్ నగర్ లో జరగబోయే రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారం, రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించబడునని ఎలిగేడు రైతు వేదిక నందు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు ఏర్పాటు చేయడమైనదని,ఈ కార్యక్రమంలో సన్న వడ్ల బోనస్, రుణమాఫీ, ఏడాది కాలంలో రైతులకు చేకూర్చిన పథకాల గురించి మాట్లాడడం జరుగుతుందని అన్నారు.కావున రైతులు అందరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏవో ఉమాపతి, ఏఈఓ గణేష్, సురేష్, నరేష్, పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) శుక్రవారం రోజు తేదీ 29.11.2024 న పాపక్కపల్లి గ్రామానికి చెందిన బోరాల రాజేందర్ పంట దిగుబడి సరిగ్గా రాకపోవడంతో అప్పుల బాధకు గురై మనస్థాపనతో తేదీ 23.11.2024 రోజున తన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోగా నేడు 29.11.2024 రోజున మధ్యాహ్నం జమ్మికుంటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు అని తన భార్య అయిన బోరాల స్వప్న దరఖాస్తు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది.



## రైతన్నకి అండగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం

### -ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్వర్యంలో రైతులంతా సంతోషంగా ఉన్నారు. -గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):–అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం పరిధిలోని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న రైతు పండుగ గురించి పాలకవర్గం శుక్రవారం రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు రుణమాఫీ చేసి రైతుల కళ్లలో సంతోషం ని చూపించిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు.మిగతా రైతులకు కూడ రుణమాఫీ జరుగుతుదన్నారు.తెలం గాణ రాష్ట్రం వరి దిగుబడిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని రైతులు పండించిన సన్నాలకు రూ 500 రూపాయలు బోనస్ ఇచ్చిన చరిత్ర మన ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.రైతులంతా సంబరాల్లో ఉన్నారని అన్నారు.కొహెడ ప్రాంతంలో దాదాపు 2000 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారంతో సమీకృత మార్కెట్ నిర్మాణం ప్రతి పాధనలు తుది దశ లో ఉన్నాయని త్వరలో శంకుస్థాపన ఉంటుదని అన్నారు.సంక్రాంతి లోపు ఎకరానికి 7500 చొప్పున రెండు పంటలకు కలిపి 15000 అందిస్తామని అన్నారు.రైతుల పట్ల ఇంత ప్రేమ చూపించి రైతును రాజు



చేస్తూంటే ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు.బి ఆర్ ఎస్ హయాంలో రైతులకు ఎటువంటి రుణమాఫీ చేయకుండా రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతును మోసం చేసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు లక్షలాది రైతులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.ప్రతి రైతుకు బరోసాగా ప్రజా ప్రభుత్వం ఉంటుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాస్కర చారి,మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి,అంజయ్య,మేకం లక్ష్మి,మచ్చేందర్ రెడ్డి,రఘుపతి రెడ్డి,గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు,నవరాజ్,గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా,ఇబ్రహీం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం కొండంత అండ



టేక్మాల్ ప్రతినిధి నవంబర్ 29: తెలంగాణ పత్రిక: కళ్యాణ లక్ష్మి, షాదీమూరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జోగిపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మెదక్ జిల్లా టేక్మాల్ కేంద్రంలోని శుక్రవారం రైతు వేదికలో టేక్మాల్ మండల పరిధిలోని పలు గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణి లక్ష్మి షాదీమూరక్ చెక్కులను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. టేక్మాల్ మండల సంబంధించిన చెందిన 73 మంది కళ్యాణ లక్ష్మి షాదీ మూరక్ లబ్ధిదారులకు చెక్కులను మండల అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జోగిపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడు తూ. అర్హులైన ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో పేదింటి ఆడపడుచుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెద్దింటి ఆడపిల్ల పెళ్లిళ్లకు కానుకగా ఒక లక్ష 116 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, ఇన్స్పెక్టర్ సాయి శ్రీకాంత్, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి సంగమేశ్వర్ , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూసుఫ్ సంగమేశ్వర్ గౌడ్, షేక్ మహజర్, శ్రీధర్ చారి, కిషోర్ అవినాష్ కుమార్, సర్దార్ నాయక్, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సిద్దు రెడ్డి పేద ప్రజల కోసం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం గర్వంగా ఉంది.: సినీ నటుడు సోనూసూద్

శంషాబాద్ ప్రతినిధి,నవంబర్ 29,తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పాలమాకుల గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించిన సినీ నటుడు సోనూసూద్ మాట్లాడుతూ నేను పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని కానీ తెలుగు ప్రజలే నా కుటుంబ సభ్యులు అని అన్నారు. నా సోదరుడు సిద్దు రెడ్డి పేద ప్రజల కోసం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం గర్వంగా ఉందన్నారు. సిద్దు రెడ్డి నాదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజసేవలో ముందుకెళ్లాలని సూచించారు. కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులు మాట్లాడుతూ సోను సూద్, సిద్దు రెడ్డి లను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మేము కూడా నిర్వహిస్తామని విద్యార్థులు అన్నారు. పాలమాకుల మోడల్ స్కూల్ విద్యార్థులకు లాప్టాప్లు పంపిణీ చేస్తామని సోను సూద్ తెలిపారు.సోను సూద్ రాకతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు చేరి సోను సూద్ తో సెల్ఫీల కోసం జనం ఎగబడ్డారు. సామాజికవేత్త సిద్ది రెడ్డి చేస్తున్న మంచి పనులకు శంషాబాద్ ప్రజానీకం కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇంతకుముందు సిద్ధాంతిలో ప్రభుత్వ పాఠశాలను తన సొంత డబ్బులతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ఇప్పుడు పాల్మాకుల గ్రామంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను



ఎరిగి వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలను ఒక కార్పొరేట్ స్థాయి పాఠశాల మాదిరి ఏర్పాటు చేయడం పట్ల ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి పనులు చేసిన సిద్దు రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాలమాకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నేను కూడా సిద్దు రెడ్డి అన్నను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి మంచి చేస్తానని విద్యార్థులు ఎంతో సంతోషంగా తెలిపారు.

## డిసెంబర్ 10న ఇబ్రహీంపట్నంలో జరిగే మాదిగల మహాసభకు తరలిరండీ-మాదిగ జేఏసీ



ఇబ్రహీంపట్నం నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):–డిసెంబర్ 10న ఇబ్రహీంపట్నంలో జరిగే మాదిగల మహాసభకు అధిక సంఖ్యలో తరలి రావాలని మాదిగ జేఏసీ పిలుపునిచ్చింది.మండల కేంద్రంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కొంద్రు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది.డిసెంబర్ 10న జరిగే మాదిగల మహాసభను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన మాదిగ ముఖ్య నాయ కులు,మాదిగ జర్నలిస్ట్ ల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా మాదిగ జే ఏ సి నాయకులు మాట్లాడుతు డిసెంబర్ 10 న ఇబ్రహీంపట్నంలో జరిగే మాదిగల మహాసభ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా మందకృష్ణ మాదిగ,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం విచ్చేస్తారని నియోజకవర్గంలో ఉన్న మాదిగ సోదరులు ఉద్యోగస్తులు,జర్నలిస్టులు,ప్రజాప్రతినిధులు వేలాదిగా మాదిగ ఉపకులాల నాయకులు అందరూ ఇబ్రహీంపట్నంలో జరిగే భారీ బహిరంగ సభకు విచ్చేసి సభను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు కోరారు.కార్యక్రమంలో వివిధ పార్టీ లకు చెందిన నాయకులు,ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గా గెలిపించండి ప్రశించే గొంతుకనవుతా

### – పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మదనం గంగాధర్



సిద్దిపేట, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక): టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్లుగా న్యాయవాదుల ఎమ్మెల్సీ కూడా ఉండాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మదనం గంగాధర్ అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ లో జరిగిన సమావేశంలో గంగాధర్ మాట్లాడారు. చట్టసభలలో న్యాయవాదులు ప్రముఖ పాత్రలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపించినట్లయితే మీకోసం నేను న్యాయవాదులకు ఒక ఎమ్మెల్సీ సీటు కోసం ఆ పాటుపడతానని వాగ్దానంచేశారు. సమాజంలో విద్యా వంతులు వెనుకంజలో ఉన్నారు.. సమాజంలో ఉన్న సమస్యలపై పోరాటం జరగడం లేదు అన్నారు. అందుకే ప్రశ్నించే గొంతుకగా మీ ముందుకు వస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్సీగా నిలబడుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.సిద్దిపేట బార్ జనరల్ సెక్రెటరీ మంతూరి సత్యనారాయణ, న్యాయవాదులు సాయిబాబా, లక్ష్మినారా యణ, ఆత్మా రాములు,పర్వతం రాములు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## హాకీ క్రీడకు హుజురాబాద్ పుట్టినిల్లు



హుజురాబాద్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హైస్కూల్ క్రీడా మైదానంలో 68వ అండర్14 ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలను శుక్రవారం హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకొని హాకీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ హాకీ కి పుట్టినిల్లు లాంటిదని, హుజురాబాద్ నుండి ఎంతోమంది రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడాకారులను అందించిన ఘనత హుజురాబాద్ కి దక్కుతుందన్నారు.60 సంవత్సరాల కెళ్ళి హుజురాబాద్ లో హాకీ కి క్రేజ్ తగ్గలేదన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం..



తెలంగాణ పత్రిక ఖమ్మం ఏన్కూర్ (నవంబర్ 29) :ఏన్కూరు పట్టణ కేంద్రంలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలో భాగంగా శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణ ఘనంగా నిర్వహించారు ఆలయ మండప ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో స్వామివారి కల్యాణాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు దంపతులు పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు భక్తులు పాల్గొన్నారు ఆలయ కమిటీ అధ్యక్షులు వేముల రమేష్ బాబు,ఉపాధ్యక్షులు కొప్పుల ప్రభావతి రెడ్డి, అర్చకులు మేడూరి రంగాచార్యులు, కిరణ్, కిషోర్ భక్తులు పాల్గొన్నారు

## తెలంగాణ మ్యాత్స్ ఫోరం విద్యార్థులకు గణితంలో ప్రతిభ పోటీలు

### కొడిమ్యాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయేందిర

కొడిమ్యాల నవంబరు 29: (తెలంగాణ పత్రిక.) కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ మ్యాథ్స్ ఫోరం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గణితంలో ప్రతిభ పోటీలు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని పరీక్షలలోతమ ప్రతిభను చాటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు విద్యార్థులను జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలకు మ్యాత్స్ టాలెంట్ టెస్ట్ కు పంపనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొడిమ్యాల స్కూల్‌హా కాంప్లెక్స్ హెచ్ఎం విజయేందిర ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతి ప్రధానం అందజేశారు. కార్యక్రమంలో మ్యాథ్స్ ఫోరం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజగంగయ్య, వివిధ పాఠశాలల గణిత, ఉపాధ్యాయులు అంజయ్య, సత్యానందంహా విద్యార్థులు పాల్గొన్నారు.



# పట్టుకుంటేనే లంచంగొండి- లేదంటే అధికారి..!?

### ఈ నెలలో ఈ రైడ్ రెండవది..



ఈసారి ఏకంగా కలెక్టరేట్ కార్యాలయంలోనే..! నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్ 29–తెలంగాణ పత్రిక:- పని కావాలి అంటే నిజాయితీ పనికిరాదు. మాక్కూడా పై అధికారులు అడుగుతారు, మాకు ఫ్యామిలీలు ఉంటాయి ఎంతో కొంత ఆమ్యామ్య.. అంటూ అలా ఎవరికి అర్థం కాదేమో అనుకొనే రీతిలో అధికారి అనే ముసుగు వేసుకొని సామాన్యులు వారికి బంగారు గుడ్లు పెట్టే బాతు లాగా కనిపిస్తారు. రోజులు గడుస్తున్నా కూడా పని జరగడం లేదు ఎందుకని ఆలోచిస్తే తర్వాత అర్థమవుతుంది నిజాయితీకి మనం నిజంగా ఏమి చేయలేదు కాబట్టి పని అవ్వలేదు ఏమో అని. ఏ ఆఫీసులోకి వెళ్లి పని జరగాలి అని అడిగినా కూడా పక్కాగా అధికారులు అడిగే విధానం మాత్రం ఒక్కొక్కరి శైలి ఒక్కోరకంగా ఉంటుంది అందులో నష్టపోయేది కేవలం సామాన్యులే కాదు సాతి సహుద్యోగులు అని కూడా చూడరు. తప్పకుండా ఎంతో కొంత అమౌంట్ వారి చేతుల్లో పడితే గాని ఫైల్ కదలదు అలా నిర్మల్ పట్టణ కేంద్రంలో ఏసీబీ అధికారులకు అవినీతి అధికారులు పట్టుబడుతుండటం ఇలాంటి అనుమానాలకే తావిస్తోంది. మొన్నిమధ్య మున్సిపల్ కార్యాలయంలో, అంతకు మునుపు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, అంతకుమునుపు ఇంకోచోట ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిరోజు లంచావతారం ఎత్తి సామాన్య ప్రజల రక్తం తాగుతున్న అవినీతి అధికారులు చాలానే ఉన్నారు. శుక్రవారం ఏకంగా కలెక్టరేట్ కార్యాలయంలోనే నిర్మల్ పట్టణకేంద్రంలోని బుధవార్ పేట్ కి చెందిన ఓ వ్యక్తి సేత్వార్ కావాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పట్టించుకోకపోవడంతో చేసేదేమీ లేక వాళ్లు అడిగినట్లుగా అమౌంటు సర్దుకుని అధికారులకు ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలి అనే కోణంలో ఆలోచించి అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఈ విషయాన్ని తెలపడంతో కలెక్టరేట్ కార్యాలయంలోనే రెడ్ హ్యాండెడ్ గా 10 వేల రూ. బాధితుని వద్ద నుండి జూనియర్ అసిస్టెంట్ అయిన జగదీష్ కార్యాలయానికి సంబంధించిన అటెండర్ ద్వారా తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఇలాంటి అవినీతి అధికారులు ప్రతి కార్యాలయంలో ఉన్నప్పటికీ అవినీతి అధికారులకు ముడుపులు సమర్పించుకునే వ్యక్తులు సామాన్యులు సమాచారం ఇవ్వకపోవడం వల్ల చేపలుగా ఉన్న అవినీతి అధికారులు తిమింగలాలుగా మారుతూ వస్తున్నారు. అలాంటి కొన్ని అవినీతి తిమింగలాల పూర్తి వివరాలను "తెలంగాణ పత్రిక" సరైన ఆధారాలతో మీ ముందు ఉంచే ప్రయత్నం చేయబోతోంది.

# డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తు సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

### -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపు

తెలంగాణ పత్రిక, నల్లగొండ నవంబర్ 29: మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న వేలాది మందితో నిర్వహిస్తున్న సిపిఎం జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చినారు. నల్గొండ మండల కమిటీ సమావేశం ఉప్పుల గోపాల్ అధ్యకత సుందరయ్య భావనంలో జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుటు మహోజ్వల పోరాట చరిత్ర కలిగిన సిపిఎ నల్గొండ



జిల్లా మహాసభలు డిసెంబర్ 2,3,4, తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. జిల్లాలో అనేక సమస్యలు నేటికీ జిల్లా ప్రజల్ని వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో విద్య, వైద్యం, ప్రాజెక్టులు, కాలువలు, సంక్షేమం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని చెప్పి ఆ ప్రభుత్వం దిగి ఈ ప్రభుత్వం వచ్చినా నేటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడ లాగే సమస్యలు ఉన్నాయని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు, కలెక్టరేట్ ముందు 48 గంటల దీక్షలు, మూసి జల కాలుష్యానికి వ్యతిరేక పోరు యాత్రలు చేసి సమస్యలను ఎజెండా మీదికి తెచ్చి పరిష్కారం కోసం ముందుండి పనిచేసింది, పని చేస్తుంది అన్నారు. ఇప్పటికీ జిల్లాలో సాగునీటి సమస్యలు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి, చేతివృత్తులు, కాలుష్యం, మహిళా, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కాక ఎదురు చూస్తున్నారని ఆ సమస్యల పరిష్కారం కోసం ఈ మహాసభల్లో చర్చించి నూతన పోరాటాలను రూపొందిస్తామని తెలియజేశారు. నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి వన్నెతెచ్చిన ప్రాంత ఉద్యమ వీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న పోరాటాల పురిటిగడ్డ మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్న మహాసభల సందర్భంగా 2వ తేదీన వేలాది మంది తోటి భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మల్లు లక్ష్మి తోపాట జిల్లా, మండలా నాయకత్వం పాల్గొంటున్నారని ఈ సభలన సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరినారు. సిపిఎం మండల కార్యదర్శి నాలుపరాజు సైదులు జిల్లా కమిటీ సభ్యులు కొండా అనురాడా పోలె సత్యనారాయన,కొండా వెంకన్న బొల్లు రవీందర్ బొల్లోజు భారతమ్మ మల్లెబోయిన లింగస్వామి కండె యాదగిరి పాల్గొన్నారు.

### ఆహారం కలుషితం కాకుండా

# అప్రమత్తంతో వివరించాలి

### కస్తూర్బా గాంధీ పాఠశాల సందర్శించి తనిఖీ చేసిన అల్లాదుర్గం సీఐ రేణుక.



టేక్మాల్ ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక: టేక్మాల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వసతి గృహాన్ని జిల్లా ఉన్నంత అధికారుల ఆదేశాల ప్రకారం అల్లాదుర్గం సీఐ రేణుక ,టేక్మాల్ ఎస్సై రాజేష్ తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన మంచి భోజనం అందించాలని సిఐ రేణుక అన్నారు. కస్తూర్బా గాంధీ హాస్టల్లో స్టోర్ రూమ్ కిచెన్ డైనింగ్ ఆల్ తదితర వాటిని సిఐ రేణుక సిబ్బంది తో పరిశీలించారు. కూరగాయలు ఉన్నా స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్న బియ్యం కూరగాయలను సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్నా భోజనాన్ని పరిశీలించి కస్తూర్బా గాంధీ హాస్టల్ వార్డెన్ కు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. ఆహార పదార్థాలు కూరగాయలు ఇతర సరుకులు భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రమైన వాతావరణంలో పరిశుభ్రతతో కూడిన భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ పాత్రలో భద్రపరచాలని వాటిపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని ఏ దశలోనూ ఆహారం కలుషితం కాకుండా అప్రమత్తంతో వ్యవరించాలని కస్తూర్బా గాంధీ హాస్టల్ వార్డెన్ కి విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రతిరోజు భోజనం ఉండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు . భోజనం వండిన తర్వాత కూడా విద్యార్థులకు వడ్డించడానికి ముందు రుచి చూడాలని వంట చేసే నిర్వాహకులను ఆదేశించారు. నాసిరకమైన బియ్యం వంటనూనె ఇతర సరుకులు సరఫరా జరుగుతే అధికారుల దృష్టికి తేవాలని వాటి స్థానంలో నాణ్యమైన సరుకులను సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని అల్లాదుర్గం సీఐ రేణుక తెలిపారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా రోజువారి మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి పోషకాహారం భోజనం అందించాలని కస్తూర్బా గాంధీ హాస్టల్ వార్డెన్ ఎస్ఓ బాలమణి కి అల్లాదుర్గం సీఐ రేణుక సూచించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై రాజేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### -విద్యార్థుల ఆత్మహత్యలపై న్యాయవిచారణ జరిపించాలి- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

ఇబ్రహీంపట్నం నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):-సంవత్సరం గడవకముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంధని,విద్యార్థుల ఆత్మహత్యలపై న్యాయవిచారణ జరిపించాలి అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు శుక్రవారం రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ దొంతగోని శివ కృష్ణ మాట్లాడుతూ గురుకుల హాస్టల్లలో విద్యార్థుల మరణాలపైన,వారి సమస్యలపైన హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది అని అన్నారు. కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారని మధ్యాహ్నా భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు అన్నారు. ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారని వారు మృత్యువుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది. ఈ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేదు అని, ఈ ప్రభుత్వం విద్యార్థుల గురుంచి అసలు పట్టించుకోవడం లేదు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఎక్కడైనా ఏమైనా సంఘటన జరిగితె అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు




అన్నారు. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయి లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరుతున్నాము అని అన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్,వీరపట్నం నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్,జాయింట్ సెక్రెటరీ గుంజ నవీన్,అజయ్,అశ్వంత్,సన్నీ,మౌనిక,వాని,స్వాతి, ఎప్రియ,ప్రీతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన







తెలంగాణ పత్రిక ప్రతినిధి 30 మహబూబ్నగర్ జిల్లాలో రైతు దినోత్సవంసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించేందుకు మల్టీ జోన్-2 ఐజి శ్రీ సత్యనారాయణ, ఐపీఎస్ మరియు జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ పర్యటన ప్రదేశం, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. వాసవి కన్వెన్షన్ హాల్ నందు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఐజి. మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారి మరియు సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని సూచించారు. విభాగాల వారీగా బాధ్యతలు కేటాయించడంపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేసారు. పర్యటన ప్రాంతం చుట్టూ కట్టుదిట్టమైన భద్రత. పోలీసు సిబ్బంది మొహరించబడ్డారు. రైతులు మరియు ప్రముఖులకు ప్రత్యేక ప్రాధాన్యం, భద్రతా ఏర్పాట్లలో సమన్వయానికి కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం. శాంతిభద్రతల పరిరక్షణ, ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టడం. ఈ పర్యటన ప్రజలకు సాఫల్యంగా ముగిసేలా ప్రతి ఒక్కరు తమ పాత్రలో నిబద్ధతతో వ్యవహరించాలని ఐజి గారు సూచించారు.

# తప్పుడు నిర్ణయాలతో... సర్కార్ కు భంగపాటు తప్పదు

### - లగచర్ల భూములపై రేవంత్ సర్కార్ వెనుకడుగు - బీఆర్ఎస్ పోరాటం, రైతుల తిరుగుబాటుతో దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వం- ఇది బీఆర్ఎస్, బాధిత రైతుల విజయం- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



షాద్ నగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 30 : అనాలోచిత నిర్ణయాలతో రేవంత్ ప్రభుత్వం ప్రజల చేతుల్లో అబాసపాలైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీ పేరుతో పేద ప్రజల భూములను దోచుకునేందుకు ప్రయత్నించిన రేవంత్ సర్కారుకు బీఆర్ఎస్ పార్టీ, బాధిత రైతులు ఎదురు తిరగడంతో ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చిందని అన్నారు. లగచర్ల భూములను తీసుకోవడంలేదని ప్రభుత్వం ప్రకటించడం రైతుల విజయమని, పేద ప్రజల తిరుగుబాటుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టి, ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులపై, రైతులకు మద్దతు తెలిపిన నాయకులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైల్లో ఉన్న నాయకులను, రైతులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు, ప్రజల సమస్యలపై స్పందించేందుకు ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నాయకులు అండగా ఉంటారనే విషయం మరో మారు రుజువైందని, రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను తిప్పి కొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని విషయం ప్రభుత్వం గ్రహించాలని సూచించారు

# డిసెంబర్ 1,2న సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయంది

### – సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 29, (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 1,2న గజ్వేల్ లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా, గ్రామాల హమాలి కార్మికుల సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1, 2తేదీలలో సిపిఎం సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతున్నాయని 1వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, దానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టిస్తున్నారని, హామీల అమలు కోసం ప్రతి ఒక్కరు పోరాటాలకు రావాలని రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. 1న బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు, హాజరు అవుతున్నారని తెలిపారు. సభకు ఉమ్మడి మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు తటోజు రవీంద్రచారి నాయకులు జక్కుల నర్సింలు, కార్మికులు జాలిగామ నర్సింగరావు బాల నర్సింరాజు నర్సింహులు బిక్షపతి కనకయ్య మల్లేశం ఆంజనేయులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# లంబాడి హక్కుల పోరాట సమితి ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడిగా పాత్లవత్ సంతోష్ నాయక్ నియామకం

తెలంగాణ పత్రిక:- షాద్ నగర్ నవంబర్ 30 ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన ప పాత్లవత్ సంతోష్ నాయక్ పేదరికంలో జన్మించి ఉన్నత చదువులు చదివి గ్రామంలో నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తూ గ్రామంలో మరియు షాద్నగర్ టౌన్ లో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకెళ్తున్న సందర్భంగా. సంతోష్ నాయక్ చేసిన సేవలను గుర్తించి. నాపై నమ్మకం ఉంచి నాకు ఈ మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంతోష్ నాయక్ మాట్లాడుతూ 1997లో ఏర్పడిన లంబాడి హక్కుల పోరాట సమితి అంచంచలుగా ఎదుగుతూ లంబాడి హక్కుల కోసం పోరాడుతూ ముందుకు వెళ్తున్న తరుణంలో నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఇంకా బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఇప్పటినుండి ఇంకా బాధ్యతగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తానని , ప్రజల పక్షాన పోరాడుతానని ప్రజల గొంతు గా వినిపిస్తానని ప్రత్యేకంగా లంబాడి హక్కుల గురించి పోరాడుతానని తెలియజేశారు.



## కొడంగల్ లో లగచర్ల రోటిబండ తండా ఫార్మసిటీ భూసేకరణ రద్దు

# లంబాడిల ఐక్య పోరాటంతో దిగివచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం...

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్



షాద్ నగర్, తెలంగాణ పత్రిక నవంబర్ 30 రేవంత్ రెడ్డి కొమ్ములు వచ్చిన లంబాడి మహిళలు ఎన్ని కేసులు పెట్టారు ఎన్ని కుట్రలు, కుతంత్రాలతో లంబాడీ రైతులపై అక్రమంగా కేసులు పెట్టి అన్యాయంగా జైల్లో వేసి వారు భూములను తీసుకొని ప్రైవేటు ఫార్మా కంపెనీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని రోటిబండ తండా తండా మైసమ్మ గడ్డ తండా తదితర పొండాలకు సంబంధించిన మహిళల అంకితభావం దీక్ష తమ వాదించే మాటలో బలం రేవంత్ రెడ్డి సర్కారును వెనక్కి తగ్గించి ప్రైవేటు ఫార్మా కంపెనీలకు భూములను సేకరించి అంశాన్ని రద్దు చేసుకోవడంతో లంబాడి మహిళల పాత్ర కీలకమని ఈ కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ తరఫున ప్రతి ఒక్కరికి ఉద్యమాభి వందనాలు తెలియజేస్తూ ఏదైనా పోరాడితేనే సాధించుకో గలం అనే నమ్మకాన్ని విశ్వాసాన్ని కల్పించిన లంబాడి హక్కుల పోరాట సమితి ఆలోచనతో ఇందులో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరోసారి లంబాడి హక్కుల పోరాట సమితి ఉద్యమాభిమానాలు తెలియజేస్తూ, రెండు వేల ఎకరాల భూసేకరణ జరుగుతున్న ఇప్పటికీ రద్దు చేసింది ఆరువందలపై చిల్లర ఎకరాలు మాత్రమే కనుక మిగిలిన పరిశ్రమ కవాడను సంబంధించిన భూములను కూడా ప్రభుత్వం రద్దు చేయాలని ఆ ప్రాంతంలో ఫార్మసిటీతోపాటు సిమెంట్ పరిశ్రమలు ఇండస్ట్రియల్ పార్కు లాంటివి పెట్టకుండా వేరే ప్రాంతంలో పెట్టాలని మిగిలిన భూములను కూడా రద్దు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది, అక్రమంగా భూసేకరణ పేరుమీద అక్రమ కేసులు పెట్టిన వారిపైన అక్రమ కేసులను ఎత్తివేసి జైలు నుండి విడుదల చేయాలని అదేవిధంగా ఇంకా కొంతమందిపై కేసును పెడతామని భయపెట్టిస్తూ వారిని తండాలని విడిచి హైదరాబాద్ ముంబై పూనా లాంటి ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి స్వేచ్ఛగా బతికేటట్టు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని పోలీస్ పికెటింగ్లను 144 సెక్షన్ లను ఎత్తివేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది, ప్రత్యేక కృతజ్ఞతలు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు గారికి మా లంబాడీల పక్షాన నిలబడి మాకు అండగా ఉంటూ నేనున్నాను అంటూ మా మహిళలకు ధైర్యం చెప్పిన నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు వారి పార్టీ బృందం అందరికీ పేరుపేరునా లంబాడి హక్కుల పోరాట సమితి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తుంది, లంబాడి హక్కుల పోరాట సమితి భాగస్వామ్యంతో కలిసి వచ్చిన ప్రతి ఒక్క గిరిజన సంఘం సేవాలాల్ సేన గిరిజన విద్యార్థి సంఘం గిరిజన సంఘం ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అన్ని సంఘాల పక్షాన పోరాటం చేసిన నాయకులకు ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు నాయకులు తమ మద్దతును తెలియజేస్తూ ఈ లంబాడి తండాల భూ రక్షణ పోరాటంలో భాగస్వామ్యులై మీ ప్రాంతంలో ఉద్యమం చేస్తూ రెండు మూడుసార్లు పోలీస్ స్టేషన్లో అరెస్టు అయిన సందర్భంగా మీ నాయకత్వ పట్టినతో ఇంకా ఏ సమస్య వచ్చిన మీ అందరి సహకారంతో సమస్యను పరిష్కరించుకుంటామని ఇలాగే అందరం రాష్ట్రవ్యాప్తంగా ఏ పోరాటం జరిగిన లంబాడీల పక్షాన నిలబడదామని కలబడదామని తెలియజేస్తూ మీ అందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, లంబాడి మహిళలు రైతులకు, దళితులకు గిరిజనులకు అండగా నిలబడి అలుపెరగని పోరాటం చేసిన. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా నాయకులకు మండల నాయకులకు గ్రామ నాయకులకు అభినందనలు..సభావట్ లక్ష్మణ్ నాయక్, వి ,చందు నాయక్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మోహన్ నాయక్ , బాబురాజ్ నాయక్, రవి నాయక్ , జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం... మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.



తెలంగాణ పత్రిక:-షాద్ నగర్ నవంబర్ 30: అన్నదానం మహాదానం అని అన్నిదానాల కంటే అన్నదానం గొప్పదని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల పార్టీ ప్రెసిడెంట్ జంగా నర్సింహా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, కిషన్ నగర్ మాజీ ఎంపీటీసీ భార్గవ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ రంగనాథ్, లక్కాకుల రమేష్, సంజీవ్ కుమార్, రాఘవేందర్ గౌడ్, ఆనంద్ గౌడ్, హరి జీవన్, మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ కు కన్నం వేసి మందు బాటిళ్లు ఎత్తుకెళ్లిన మందుబాబులు



శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 29,తెలంగాణ పత్రిక. వైన్స్ షాప్ గోడ పగలగొట్టి మద్యం సీసాలు ఎత్తుకెళ్లిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల గ్రామంలో చోటుచేసుకుంది. శంషాబాద్ పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామంలో లక్ష్మి నరసింహ వైన్స్ షాప్ లో దొంగతనం జరిగినట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించగా వైన్స్ షాపు వెనుక వైపు గోడను పగులగొట్టి గుర్తు తెలియని దుండగులు మాస్కులు ధరించి వైన్స్ లోపలికి వెళ్లి అందులో ఉన్న విలువైనటువంటి మధ్యపు బాటిల్లను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.మద్యం ఖరీదు దాదాపు 8000 రూపాయలుగా గుర్తించినట్లు తెలిపారు. క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటు సందర్భంగా



మేడిపెల్లి, భీమారం. నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) భీమారం మండలానికి నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల భీమారం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నివాసానికి వెళ్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మిట్టపల్లి రాజారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, యస్సి సెల్ అధ్యక్షులు దాసరి గణేష్, మాజీ సర్పంచ్ లచ్చునాయక్, సీనియర్ నాయకులు చెక్కపెల్లి శంకర్, ప్యాట నారాయణ, పుల్లురి దేవయ్య, పడాల వెంకటచారి, దువ్వస గంగాధర్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, కొత్తపెల్లి అజయ్, ఎండి హైమద్ తదిరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ -గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29: కామారెడ్డి పట్టణంలోని 6వ, వార్డులోని సరంపల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్, గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది కలగకుండా చూడాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు, మెనూ ప్రకారం ఆకు కూరలు, కూరగాయలు,గుడ్లు,పప్పు, ఉండేటట్టు చూడాలని, మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ఆకుల రూప,పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీకృష్ణ,పిడుగు మమతా సాయిబాబా,పాఠశాల ప్రిన్సిపాల్, అమర్ సింగ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## మొట్ట మొదటి సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే -బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):-మొట్ట మొదటి సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే అని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ అన్నారు.శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు పట్నం రమేష్ కురుమ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్,రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్,జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బహుజనుల జీవితాల్లో వెలుగు నింపడానికి తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి మొట్టమొదటి సంఘ సంస్కర్తలు జ్యోతిరావు పూలే,తల్లి సావిత్రిబాయి దంపతులు వారి త్యాగ ఫలితమే నేటి మన జీవితాలని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు వంగాల కృష్ణ ప్రసాద్,కోశాధికారి బంగారుగళ్ల మహేందర్,ఉపాధ్యక్షులు లపంగి రాజు,సీనియర్ నాయకులు డాక్టర్ యడవల్లి శ్యామ్,బూతం రమణ,రవి,నెమలి సత్యనారాయణ,గోరేటీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కడ్తాల్లో ఘనంగా దీక్ష దివాస్



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించాలని పిలుపు మేరకు కడ్తాల్ మండల గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిస్తే నేటి కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కార్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందన్నారు.
ఇవాళ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో ఫెయిల్ అయిన సర్కార్ ఏదైనా ఉందంటే అది రేవంత్ సర్కారే అని మండిపడ్డారు. ప్రజలను మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే కావాలని కోరుకుం టున్నారన్నారు. నాటి ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సాధనలో దీక్ష దివాస్ ఎంత ముఖ్య పాత్ర పోషించిందో, నేడు రేవంత్ సర్కార్ ని గద్దె దించేందుకు దీక్ష దివాస్ అంతే ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, యాదయ్య, హరిచంద్ నాయక్, సులోచన, సాయిలు, శ్వేతాబునాద్, భాగ్యమ్మ, జంగయ్య, మాజీ ఎంపిటిసిలు మంజుల, చంద్రమౌళి, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు జంగయ్య, లక్ష్మణాచారి, నరసింహ, కృష్ణ, వెంకటేష్, వినోద్, మహేష్, శ్రీను, అంజి, జెడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ , యాదయ్య, మల్లేష్, పవన్, జంగయ్య, రమేష్, సురేష్, శ్రీకాంత్, సాయి, హంజాద్, కృష్ణయ్య, పాండు, రాజు, గణేష్, లింగం, పవన్, వెంకటయ్య, మహేష్, రాజశేఖర్, సుమన్, జగన్, సక్రు,గణేష్,మురళి, భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్,29, (తెలంగాణ పత్రిక) చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అనుమానాస్పద స్థితిలో ఫ్యాన్నుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, చందానగర్ పోలీస్ స్టేషన్హూ పరిధిలో నీ ఇంటి నెంబర్హూ : 1-52/1/200, శంకర్ నగర్, చందానగర్లో నమోదైన ఎస్,స్రవంతి, అనే మహిళ ఆత్మహత్య కేసు పిటిషనర్, దూల బోయిన సుధీర్ కుమార్, సన్నాఫ్ రమేష్, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి : ప్రైవేట్ ఉద్యోగం, కులం: ముదిరాజ్, చిరునామా ఇంటి నెంబర్ : 8-40, మేడ్చల్, మరణించిన మహిళ : ఎస్. స్రవంతి భర్త ఎస్,నర్సింగ్ రావు, వయస్సు: 35 సంవత్సరాలు నేరం జరిగిన ప్రదేశం : ఇంటి నెంబర్.1-52/1/200, శంకర్ నగర్, చందానగర్, కేసు వాస్తవాలు ఏమిటంటే, 28.11.2024న సుమారు 09 : 44 ఉదయం గంటలకు నలభై నాలుగు నిమిషాలకు,హూ ఫిర్యాదుదారు సోదరి,మృతి చెందిన స్రవంతి, వయస్సు: 35 ఏళ్లు ఫిర్యాదుదారుడికి కాల్ చేసింది, అయితే అతను డ్రైవింగ్లో ఉన్నందున అతను ఫోన్కు స్పందించలేకపోయాడు ఆ తర్వాత అతను తన సోదరికి మూడుసార్లు ఫోన్ చేసినా స్పందించలేదు, సుమారు 12 : 05 మధ్యాహ్నం గంటల ఐదు నిమిషాల, సమయంలో అతనికి నవీన్ అనే వ్యక్తి నుండి ఫోన్ వచ్చింది అతని సోదరి ఉరివేసుకుని చనిపోయిందని తెలిపాడు. వెంటనే ఇదే విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపి అక్కడికి వచ్చాడు. అతను తన సోదరి మరణంపై ఎస్. నర్సింగ్ రావు,కు తన బావపై అనుమానం వ్యక్తం చేశాడు. బావ తన సోదరిని మానసికంగా వేధించడంతో ఆమె వేధింపులుహూ భరించలేక అద్దె ఇంట్లో ఫ్యాన్కు చీరతో ఉరివేసుకుని చనిపోయింది. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరిన ఫిర్యాదుదారు..

## వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 29( తెలంగాణ పత్రిక): జరగ బోయే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన సన్నాహక సమావేశంను స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాల, మహబూబాబాద్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మన విద్యాశాఖ పేరుని నిలబెట్టే విధంగా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించాలని చెప్పారు. ఈ సైన్స్ ఫెయిర్ విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసుకున్నటువంటి కమిటీలు కూడా తమ తమ బాధ్యతలు సక్ర మంగా నిర్వహించాలని తెలియజేశారు. అదేవిధంగా బాలికలకు సంబంధించి అకామిడేషన్ తగిన సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని విజయ కుమారి జి సి ఈ ఓ సూచించారు. జిల్లా సైన్స్ అధికారి అప్పా రావు మాట్లాడుతు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ ప్రభుత్వ పరీక్షల సహాయ అధికారి మందుల శ్రీరాములు, ఫైనాన్స్ ఎకౌంట్స్ ఆఫీసర్ బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులులచ్చిరాం, డీసీఈబీ సెక్రెటరీ బాలాజీ, కోఆర్డినేటర్, విజయ కుమారి పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు..

### - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్-

### నెహ్రు నగర్, గోపినగర్ లలో పాదయాత్ర చేపట్టిన కార్పొరేటర్





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 29, (తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూ నగర్, గోపినగర్ లలో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు మరియు తదితర సమస్యలపై ఎలక్ట్రికల్ బృందం, (హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బీ) జిహెచ్ఎంసి సంబంధిత అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వాసులు కార్పొరేటర్ కి పలు సమస్యలను వివరించగా ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.గోపి నగర్, నెహ్రూ నగర్ లలో సీసీ రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన చోట్ల ఎమ్మెల్యే తో, అధికారులతో చర్చించి త్వరలోనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని తెలిపారు. డివిజన్ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో కాలనీల వారిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.హూ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రి స్తంభాలను తొలగించి క్రమపద్ధతిగా ఏర్పాటు చేసి, కరెంట్ వైర్లను ఇళ్లపై వేలాడకుండా సరైన విధంగా సమకూర్చాలని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి కార్పొరేటర్ ఆదేశించారు. స్థానికవాసులు సీసీ రోడ్డు వేసే సమయంలో సంబంధిత అధికారులకు వారి బృందానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నల్లగండ్ల సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్, కాన్స్టిట్యూన్సీ జనరల్ సెక్రటరీ యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నెహ్రు నగర్ యూత్ ప్రెసిడెంట్ గఫ్ఫర్, బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, నర్సింహా, మహేందర్ సింగ్, దస్తగిర్, తుకారామ్, షైక్ రాజాక్, గపుర్, సాయి కిరణ్ గౌడ్, రంజిత్, యాకయ్య, మల్లేశం, ఉపేందర్, శంకర్ సింగ్, సర్వేష్, విజయ్, హరీష్, ఫకృద్దీన్, రమేష్, రవి, రియాజ్, ఖాజా, ఇజాజ్, ఇలియాజ్ మహిళలు దివ్య, నిరూప, గౌసియా బేగం, మేరీ, పుష్ప, అనుపమ స్థానికవాసులు పాల్గొన్నారు..

# కెసిఆర్ దీక్ష స్ఫూర్తితో మళ్లీ ఉద్యమ దీక్ష తీసుకుందాం

## -ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం
## - దీక్షా దివస్ లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు







సిద్ధిపేట, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక): " కెసిఆర్ దీక్ష స్ఫూర్తితో మళ్ళీ ఉద్యమ దీక్ష తీసుకుందాం. ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ సర్కారును గద్దె దించే వరకు రైతులు, యువకులు, బాధితుల పక్షాన, పోరాటానికి సంకల్పం తీసుకుందాం" అని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీశ్ రావు అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎంఎల్ఏ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ సి యాదవ రెడ్డి, వంటేరు ప్రతాపరెడ్డిలు సిద్దిపేటలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి ,రంగాధాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉద్యమ పోటో గ్యాలరీని సందర్శించిన హరీష్ రావు, ఎంఎల్ఏ కొత్త ప్రభాకర రెడ్డి ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలు గుర్తుకు చేసుకున్నారు. దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ... ఉద్యమకారులందరిని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీక్షా దివస్ లో ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీ చూస్తే ఆరోజు దీక్షలో కూర్చున్న ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలు నెమరు వేసుకున్నట్టు అనిపించిందని చెప్పారు. నాడు తెలంగాణ కోసం రాజీనామా చేయాలని కోరితే నేటి సిఎం రేవంత్ రెడ్డి ,ఇతర పార్టీల ఎమ్మెల్యేలు వెన్ను చూపారని చెప్పారు. సిద్దిపేటలో తెలంగాణ కోసం చేపట్టిన దీక్ష శిబిరం 1531 రోజులు నడిపామని తెలిపారు. తెలంగాణ కోసం సిద్దిపేటలో దీక్ష చేయని వారు లేరని అన్నారు. తెలంగాణ సాధనలో ఒక కార్యకర్తగా పాల్గొన్న తృప్తికి ఏది సమానం కాదని చెప్పారు. ఉద్యమ సమయంలో రేవంత్ రెడ్డి జై తెలంగాణ అని పలుక లేదని, ఉద్యమంలో ఒక్క కేసు కూడా కాలేదన్నారు. కనీసం అమరులకు పూలనన్నా వేశాడా అని ప్రశ్నించారు. కొందరు ఉద్యమ దొంగలు పార్టీలోకి వచ్చి, పందికొక్కులా తిని, అధికారం పోగానే వెళ్లి పోయారు. తెచ్చుకున్న తెలంగాణ పదిలంగా కాపాడాలని కెసిఆర్ ఆరోజు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగానే వారిని పార్టీ లో చేర్చుకున్నాం. ఇకపై అలాంటి వారికి పార్టీలో చోటు ఉండదు అని స్పష్టం చేశారు. రాష్ట్ర సాధన కోసం చెమట చుక్కలు చిందించిన ఉద్యమకారులు అందరినీ పార్టీ తప్పకుండా కాపాడుకుంటుందని చెప్పారు. దొంగలను మళ్ళీ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో నవంబర్ 29 దీక్ష దివస్ కు చాలా ప్రత్యేకత ఉందని చెప్పారు. 1956 నుండి మనకు అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేస్తూ వచ్చామని. అప్పట్లోనే ఉమ్మడి రాష్ట్ర ఏర్పాటు అప్పటి పెద్దలు వ్యతిరేకించారని తెలిపారు. విలీనం నాటి హామీలు అమలు కాలేదన్నారు. తెలంగాణ ఆంధ్రతో కలిస్తే అన్యాయం జరుగుతుందన్న మేధావుల భయం నిజమయిందని అన్నారు. 1969 ఉద్యమంలో అన్ని పోరాటాలు చేసినా తెలంగాణ రాష్ట్రం రాలేదని చెప్పారు. ఎంతోమంది ప్రాణ త్యాగం చేసినా ఫలితం రాలేదన్నారు. తెలంగాణ వస్తదా, రాదా అన్న సందేహం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేదని తెలిపారు. మనం 11 మంది ఎంపీలు గెలిచినప్పుడు కూడా తెలంగాణ రాలేదనే భయం ఉండేదని చెప్పారు. ఝార?ండ్, ఛత్తీస్ ఘడ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను కొత్తగా ఏర్పాటు చేయడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ఆశలు చిగురించాయి అని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒక నాయకత్వం కావాలని అందరి ఎదురుచూస్తున్నారని చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పెళ్లి చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే తన జీవితాన్ని త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాయకుడు రాక పోతాడా అని ఎదురుచూస్తున్న సందర్భంలో కెసిఆర్ జై తెలంగాణ నినాదంతో ముందుకు వచ్చారని తెలిపారు. 2001 ఏప్రిల్ 27వ తేదీన జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం మొదలుపెట్టారని గుర్తు చేశారు. సిద్దిపేట గడ్డపై తను నమ్మిన కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామికి దండం పెట్టుకొని జలదృశ్యానికి వెళ్లి అక్కడ పార్టీని స్థాపించారని వివరించారు. అప్పటి పరిస్థితుల్లో రాజకీయ ప్రక్రియ ద్వారా స్వరాష్ట్ర సాధనకు కేసీఆర్ ఉద్యమించారని చెప్పారు. 2004లో కాంగ్రెస్ పార్టీ పొత్తు పొత్తు పెట్టుకునే నాటికి తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సమితి బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జై తెలంగాణ అని అంటేనే పొత్తుకు ఒప్పుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంలో మంత్రి పదవి తీసుకోవాలని కోరితే కనీస ఉమ్మడి ప్రణాళిక(కామన్ మినిమం ప్రోగ్రాం)లో తెలంగాణ రాష్ట్రం ఇస్తామని రాస్తేనే ప్రభుత్వంలో చేరుతామని కేసీఆర్ షరతు పెట్టాడని గుర్తు చేశారు. సోనియా గాంధీ గారి తరపున ఆనాటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రణబ్ ముఖర్జీ కేసీఆర్ గారిని కలిశారని చెప్పారు. కేంద్రంలో కనీస ఉమ్మడి ప్రణాళిక (కామన్ మినిమం ప్రోగ్రాం)లో తెలంగాణను అప్పటి యూపీఏ ప్రభుత్వం చేర్చిందని తెలిపారు. కామన్ మినిమం ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని చెప్పిన తర్వాతే క్యాబినెట్లో చేరారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వస్తే కేసీఆర్ తన మంత్రిత్వ శాఖను కూడా త్యాగం చేసి ప్రభుత్వం కాపాడారని తెలియజేశారు. నౌకాయాన శాఖను, డీఎంకే పార్టీ కోసం త్యాగం చేసి, తెలంగాణ కోసం శాఖ లేని మంత్రిగా కేసీఆర్ ఆరు నెలలు పని చేశారని తెలిపారు. 'ద కోయిల్యూషన్ ఇయర్' అనే పేరుతో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ రాసిన పుస్తకంలో కేసీఆర్ గురించి గొప్పగా చెప్పారని తెలిపారు. ఏ శాఖ మీకు కావాలి అనే ప్రణబ్ ముఖర్జీ గారు అడిగినప్పుడు "నేను శాఖ కోసం రాలేదు మంత్రి పదవి కోసం రాలేదు నాకు కావాల్సింది తెలంగాణ రాష్ట్రం" అని సమాధానం చెప్పారని ప్రణబ్ ముఖర్జీ రాశారని వివరించారు. కెసిఆర్ లో తెలంగాణ రాష్ట్రం కోసం నిబద్ధతను చూశాను అని పుస్తకంలో ప్రణబ్ ముఖర్జీ రాశారని చెప్పారు. "ఈరోజు ఎవరెవరో కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారు.కేసీఆర్ పని చేయక పోయి ఉంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా" అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో తెలిసిందేనన్నారు. అవమానాలు ఎదురయ్యాయని, కనీస ఉమ్మడి ప్రణాళిక (కామన్ మినిమం ప్రోగ్రాం)లో పెట్టి 2004 నుండి 2009 వరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించకుండా ఇబ్బందులు పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్రం గురించి అసెంబ్లీలో అడిగితే 100 కోట్ల మంది ఒప్పుకుంటేనే తెలంగాణ ఇస్తామని ఎద్దేవా చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి ఇదేమైనా సిగరెట్టా, బిరియానియా అంటూ అవహేళన చేసేవారని బాధను వ్యక్తం చేశారు. హైదరాబాదుకు వెళ్లాలంటే పాస్ పో, వీసా కావాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను రెచ్చగొట్టారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీని లేకుండా చేయాలని ఇక్కడ ఎమ్మెల్యేలను ప్రలోభాల గురిచేసి కాంగ్రెస్ పార్టీలో కలుపుకున్నారని చెప్పారు. కేసీఆర్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినా కాంగ్రెస్ పార్టీకి చలనం రాలేదని, దీంతో ఎంపీ, ఎమ్మెల్యే పదవులకు కూడా రాజీనామా చేశామని చెప్పారు. తెలంగాణ కోసం పదవులను గడ్డి పోచల్లాగా త్యాగం చేశామని తెలిపారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు తెలంగాణకు అనుకూలమని తీర్మానాలు చేసి, అవసరం తీరాక మాట మార్చాయని ఆరోపించారు. కేసీఆర్ తెలుగుదేశం పార్టీ చేత కూడా జై తెలంగాణ అనిపించి, తెలంగాణకు అనుకూలమని ఆ పార్టీతో తీర్మానం చేయించారని చెప్పారు. ఎన్నికల తర్వాత మళ్లీ తెలుగుదేశం పార్టీ కూడా మాట మార్చింది. బిజెపి ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని చెప్పి మాట తప్పిందన్నారు. "కాంగ్రెస్ పార్టీ కామన్ మినిమం ప్రోగ్రాంలో పెట్టి తెలంగాణ రాష్ట్రం ఇస్తానని మోసం చేసింది. తెలుగుదేశం పార్టీ తెలంగాణకు అనుకూలమని ప్రకటన చేసి తర్వాత మాట మార్చి మోసం చేసింది. తెలంగాణ ప్రజల ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేశారు" అని ఆనాటి సంఘటనలను వివరించారు. "హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా ప్రకటిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. దీంతో మన హైదరాబాద్ మనకు కాకుండా పోతుంది. మన పిల్లలకు ఉద్యోగాలు రాకుండా పోతాయి" అని ఫ్రీ జోన్ పై పెద్ద ఎత్తున కేసీఆర్ ఆందోళన చేశారన్నారు. టిఆర్ఎస్ పార్టీ సిద్దిపేటలో ఉద్యోగ గర్జనకు శ్రీకారం చుట్టిందని చెప్పుకొచ్చారు. 2009 అక్టోబర్ 12 వ తేదీన సిద్దిపేట అంబేద్కర్ భవన్లో ఉద్యోగ గర్జన సన్నాహక సమావేశంలో హైదరాబాద్ ఫ్రీ జోన్ కాదు ప్రాణాలకు తెగించి అయినా సరే హైదరాబాద్ ను కాపాడుతామని కేసిఆర్ ప్రకటించారన్నారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదం ఇచ్చారని చెప్పారు. ఆ నినాదమే తెలంగాణ ఉద్యమ రూపురేఖలను మార్చిందన్నారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని కెసిఆర్ ప్రకటించారని తెలిపారు. అక్టోబర్ 21న ఉద్యోగ గర్జన పెద్ద ఎత్తున విజయవంతం అయ్యిందని, ఈ గర్జనలోనే నవంబర్ 29న సిద్దిపేట కేంద్రంగా ఆమరణ దీక్షకు కూర్చుంటానని కేసీఆర్ గారు ప్రకటించారని వివరించారు. 2009లో జరిగిన ఉద్యోగ గర్జన సన్నాహక సమావేశంలో ఆమరణ నిరాహార దీక్షకు కేసీఆర్ సంకల్పం తీసుకున్నారని తెలిపారు. దీక్ష కోసం కరీంనగర్ నుంచి కేసీఆర్ వస్తుంటే అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారని గుర్తు చేశారు. ఖమ్మంలో తెలంగాణ ఉద్యమం ఉండదని అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య కెసిఆర్ ను ఖమ్మం తరలించారని చెప్పారు. కేసీఆర్ కు మద్దతుగా సిద్దిపేట దీక్ష చేపట్టామన్నారు. కెసిఆర్ అరెస్టుకు నిరసనగా తాను సిద్దిపేటలో నిరాహార దీక్షకు కూర్చున్నానని తెలిపారు. ఎముకలు కొరికే చలిలో కూడా వేలమందితో దీక్ష శిబిరాన్ని కాపాడుకున్నామని అన్నారు. నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసేందుకు వేలమంది పోలీసులకు సిద్దిపేటకు వచ్చారని తెలిపారు. శిబిరంలో దీక్ష చేస్తున్న తమను గొర్రెల మందపై తోడేళ్ళు దాడి చేసినట్లు చేసి పోలీసులు అరెస్టులు చేశారని వాపోయారు. రెండు వేల మంది పోలీసులు వచ్చి దీక్షా శిబిరాన్ని కూల్చి లాఠీచార్జి చేసి తనతో పాటు వేల మందిని సిద్దిపేటలో అరెస్టు చేసి మెదక్ జైల్లో పడేశారని తెలిపారు. అయినా పోరాటం ఆగలేదని, కెప్టెన్ లక్ష్మీకాంతరావు, రాజయ్య యాదవ్, నాయని నరసింహారెడ్డి కేసీఆర్ తో ఖమ్మం జిల్లాలో ఉన్నారని అన్నారు. ఉద్యమం తీవ్ర రూపం దాల్చిందని, శ్రీకాంతచారి ఆత్మ బలిదానం చేసుకున్నారని బాధపడ్డారు. ఉద్యోగులు, న్యాయవాదులు, ప్రజలు పెద్ద ఎత్తున ఖమ్మం చేరుకున్నారని వివరించారు. దీంతో డిసెంబర్ మూడో తేదీన కెసిఆర్ ఆరోగ్యం క్షీణిస్తోందని, హైదరాబాద్ లోని నిమ్స్ అసుపత్రికికి తరలించారని చెప్పారు. అన్ని వర్గాలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ కుమద్దతుగా పోరాడాయని తెలిపారు. తెలంగాణ సమాజం కేసిఆర్ ఏమవుతుందోనని భయపడిందన్నారు. మరోవైపు కెసిఆర్ అయితే తెలంగాణ జైత్రయాత్ర, లేకపోతే కెసిఆర్ శవయాత్ర అని పట్టుదలతో కూర్చున్నారని చెప్పారు. "కెసిఆర్ కు ఏమైనా అయితే తెలంగాణ అగ్నిగుండం అవుతుంది. తెలంగాణ సమాజమంతా ఏకమవుతుంది అనే విషయం ఢిల్లీ కాంగ్రెస్ తెలుసుకుందని చెప్పారు. దీంతో కేంద్ర హెూం మంత్రి చిదంబరం జయశంకర్ సార్ తో ఫోన్లో మాట్లాడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని, దీక్షను విరమించాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు. ప్రకటన వచ్చిన తర్వాతే దీక్ష విరమిస్తానని కెసిఆర్ గారు తేల్చి చెప్పారన్నారు. ఏమని ప్రకటన చేయాలో రాసి పంపితే తాము ప్రకటిస్తామని చిదంబరం అడిగారని తెలిపారు. జయశంకర్ సార్ చేతులతో రాసిన పదాలనే ఆనాడు చిదంబరం చదివి వినిపించారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రకటన కెసిఆర్ గారి త్యాగ ఫలితమని, డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన రోజు అన్ని పండుగలు కలిసి ఒక్కరోజే వచ్చినట్టు తెలంగాణ సమాజం పండుగలా జరుపుకుందని చెప్పారు. ఆ సంతోషాన్ని సమైక్య శక్తులు ఎక్కువ కాలం లేకుండా చేశాయన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆంధ్ర ఎమ్మెల్యేలు రాజీనామా చేయడం మొదలుపెట్టారని తెలిపారు. తెలంగాణలో మళ్లీ ఉద్యమం మొదలైందని అన్నారు. అన్ని ప్రాంతాల్లో నిరాహార దీక్ష శిబిరాలు వంటా వార్పు, రాస్తారోకో వంటి కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం రాజీనామా చేయమంటే రేవంత్ రెడ్డి.వెన్నుచూపి పారిపోయాడని విమర్శించారు. ఆరోజు తాము తప్ప ఎవరూ రాజీనామా చేయలేదన్నారు. "కిషన్ రెడ్డి రాజీనామా చేయమంటే చేయకుండా ఢిల్లీ పారిపోయాడు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్ర కోసం రాజీనామా చేయమంటే జిరాక్స్ పేపర్లు ఇచ్చారు. ఆ జిరాక్స్ పేపర్ కూడా రేవంత్ రెడ్డి ఇవ్వలేదు"అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అనుకూలంగా రాజీనామా ఇవ్వని వ్యక్తి రేవంత్ రెడ్డి అని చెప్పారు.డిసెంబర్ 24 నాడు దీక్షా శిబిరాన్ని సిద్దిపేటలో ప్రారంభిస్తే 1531 రోజులపాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగే వరకు దీక్ష శిబిరాన్ని కొనసాగించామన్నారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన సమరయోధులది ఎంత గొప్ప పాత్రనో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులది కూడా అంతే గొప్ప పాత్ర అని పొగిడారు. తెలంగాణ ఉద్యమంలో 350 పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టి తమను అణచి వేయాలని చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలకు చెందిన సీమాంధ్ర ఎమ్మెల్యేలు ఎంపీల ఆందోళనలకు భయపడి డిసెంబర్ 9వ తేదీన ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కేంద్రం అదే నెల 23 వ తేదీన వాపస్ తీసుకుందని తెలిపారు. ఉద్యమంలో ప్రతి ఉద్యమకారుడు మీద వందల్లో కేసులు నమోదయ్యాయని రేవంత్ రెడ్డి పైన ఒక కేసైనా ఉందా? అని ప్రశ్నించారు. ఎప్పుడైనా జై తెలంగాణ అని అన్నాడా ?అమరులకు ఎప్పుడైనా ఒక పువ్వు పెట్టాడా? అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి మీద ఒక కేసు మాత్రం అయిందని,అది ఓటుకు నోటు కేసు అని చెప్పారు.కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటున్న రేవంత్ రెడ్డి అలుగునూరులో కేసీఆర్ ను అరెస్టు చేసిన ఆనవాళ్లను, ఖమ్మం జైలులో దీక్ష చేసిన అనవాళ్ళను తుడువ గలడా అని ప్రశ్నించారు. తెలంగాణ సాధించి, తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అగ్ర పథాన నిలిపిన ఆనవాళ్లు ఎక్కడికి పోతాయని ప్రశ్నించారు. జై తెలంగాణ అన్న వారి పైకి తుపాకీతో వెళ్లిన మరక రేవంత్ రెడ్డి జీవితంలో ఎన్నటికీ పోదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు రెండు నాలుకల మాటల మాట్లాడుతొందని ఎద్దేవా చేశారు. లగచర్ల లో గిరిజనులు తిరగబడితే వెనక్కి తగ్గారని పేర్కొన్నారు. "కెసిఆర్ లేకపోతే నవంబర్ 29 లేదు. కేసీఆర్ లేకుంటే డిసెంబర్ 9 లేదు .కేసీఆర్ లేకపోతే జూన్ రెండు లేదు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదు" అని పేర్కొన్నారు.

## నవచేతన విజ్ఞాన సమితి సంచార

# పుస్తకాలయం ప్రదర్శన ప్రారంభోత్సవం

కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 29. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నవచేతన విజ్ఞాన సమితి ప్రజాపక్షం దినపత్రిక వారి సంచార పుస్తకాలయం ప్రదర్శనను నవ చైతన్య విజ్ఞాన సమితి సంస్థ ఆదేశాల మేరకు ప్రజాపక్షం దినపత్రిక కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ , ఆర్.సి.రిపోర్టర్ మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు గంగుల రామ్ గోపాల్ తో కలిసి నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయం ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని ఆహ్వానించిన ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్ అలీ ని అభినందిస్తున్నామని పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చని కావున ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రపంచానికి సంబంధించిన, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన, జ్ఞానానికి సంబందించిన, చైతన్యానికి సంబందించిన అన్నిటికి మూలాధారం ఒక పుస్తకమే కాబట్టి ప్రతీఒక్కరూ పుస్తకాలు చదవాలని కోరారు. పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చని, పుస్తకాలు ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని, ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, మంచి నడవడికని నేర్పుతాయన్నారు. ఈ మధ్యకాలంలో ప్రజలు సెల్ఫోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారని, వాస్తవంగా ఒక సెల్ఫోన్లో 30 శాతం సమాచారం మాత్రమే ఉంటుందని, పుస్తకంలో 100 శాతం సమాచారం ఉంటుదన్నారు. ప్రజలకు, పాఠకు లకు వినోదానికి, విజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలు ఎక్కడికో దూరప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే ఇబ్బంది కలగకుండా మన కోరుట్ల పట్టణానికి విచ్చేసి



మనకు కావాల్సిన పుస్తకాలను పాఠకులకు అందిస్తున్నందుకు నవచేతన విజ్ఞాన సమితి వారిని అభినందిస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయంలో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణితం, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతికత, సామాజిక శాఖలకు చెందిన పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతీఒక్కరికీ ఎంతగానో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు లభిస్తాయన్నారు. ఈ నెల నవంబర్ 29 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇక్కడే మన కోరుట్ల పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ వినియోగించు కోవాలని కోరారు. ఈ సందర్భంగా నవచేతన సంచార పుస్తకాలయం ప్రదర్శనను ప్రారంభించిన ముఖ్య అతి థులకు, అధికారులకు, నాయకులకు, కోరుట్ల ప్రాంత ప్రజలకు నవచేతేన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయా సిబ్బంది ఇంచార్జి సి.హెచ్. గోపాలకృష్ణ,జి.ప్రభాకర్, యాదయ్య,కోరుట్ల ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్అలీ నవచేతన విజ్ఞాన సమితి సంస్థ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జువ్వడి నర్సింగరావు తో పాటు జువాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్, అన్నం అనిల్, చెన్న విశ్వనాథం, సుతారి రాములు, ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ ఏంబేరి నాగభూషణం, చిట్యాల లక్ష్మీనారాయణ, పసుల కృష్ణ ప్రసాద్, ఎడ్ల రమేష్ , కడకుంట్ల గంగాధర్ వివిధ హెూదాల నాయకులు వివిధ పార్టీల కార్యకర్తలు ప్రజాపక్షం రిపోర్టర్ మహమ్మద్ అలీ తోపాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల హక్కుల కోసం ఉద్యమించాలి
## రాజకీయ పార్టీలకు అతీతంగా
## మాల మహానాడు మండల
## అధ్యక్షుడు బక్కూరి నరేష్

మేడిపల్లి, భీమారం. నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో మాల మహానాడు మండల కమిటీ అధ్యక్షుడు బక్కురి నరేష్ నేతృత్వంలో చలో హైదరాబాద్ డిసెంబరు 1 తారీఖున పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాల సింహ గర్జన సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ మాలల హక్కుల కోసం పోరాటం చేయాలని ఎన్నో ఏండ్ల నుండి వెనుక బాటు తనంతో దూరంగా ఉన్న మాల కులస్తులు ఏకమై రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున హాజరై మాల సింహగర్జనలో పాల్గొని సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ తేలు నరేష్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, ఉమ్మడి రవి, ప్రధాన కార్యదర్శి తలారి సుమన్, మాజీ ఎంపీటీసీ అవ శంకర్, హనుమంత్, బూచిరాజం, లక్ష్మణ్, రాములు, రంజిత్, రవితేజ, అజయ్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్



హైదరాబాద్నవంబర్ 29 తెలంగాణ పత్రిక: తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కలను సాకారం చేసిన గొప్ప నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనిమాజీమంత్రి, సనత్ నగర్ MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం బేగంపేటలోని పాటిగడ్డలో తెలంగాణ భవన్ వరకు సాగే భారీబైక్ ర్యాలీని ప్రారంభిం చారు. పాటిగడ్డ నుండి తెలంగాణ భవన్ సమీపంలోని బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ వరకు సుమారు 5 కిలోమీటర్ల దూరం MLA తలసాని శ్రీనివాస్ యాదవ్ బైక్ నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా KCR 2001 సంవత్సరంలో TRS పార్టీని స్థాపించి రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు,ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ నాటి పాలకులు స్పందించకపోవడంతో తెలంగాణ వచ్చుడో... KCR సచ్చుడో అనే నినాదంతో 2009 సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలో KCR ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని పేర్కొన్నారు.

ఈఆమరణ నిరాహారదీక్ష తెలంగాణఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిందని అన్నారు. KCR ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలు, పోరాటాలకు అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు పూర్తి మద్దతు తెలిపారని చెప్పారు. ఎన్నో సంవత్సరాల కల తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి KCR చరిత్రలో గొప్ప నాయకుడిగా నిలిచారని అన్నారు. KCR ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 15సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పండుగవాతావరణంలో దీక్షాదివస్ వేడుకలను జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ లోరాష్ట్ర యువనాయకులు తలసాని సాయి కిరణ్ యాదవ్, KCR అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, ఆకుల హరికృష్ణ, కొలన్ బాల్ రెడ్డి, గుర్రం పవన్ కుమార్గౌడ్, అత్తిలి మల్లికార్జున్గౌడ్,వివిధ డివిజన్ లకు చెందిన పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టొయో యునిసెక్స్ సెలూన్ని ప్రారంభించిన డైనమిక్ హీరో విష్ణు మంచు, విరానికా మంచు



డైనమిక్ స్టార్ హీరో విష్ణు మంచు, విరానికా మంచు వారి వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్ మహేష్ టొయో యునిసెక్స్ సెలూన్ను శుక్రవారం బంజారాహిల్స్లో ప్రారంభించారు. లాంచ్ స్పాట్లో ముఖ్య అతిథుల సమక్షంలో ఈప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హీరో విష్ణు మంచు మాట్లాడుతూ.. 'నేను స్టోర్స్ ఓపెనింగ్స్కు చాలా అరుదుగా వెళ్తుంటాను. మహేష్ నా పర్సనల్ హెయిర్స్టైలిస్ట్. అతనుచాలా టాలెంటెడ్ పర్సన్. 5సంవత్సరాల క్రితం పర్మనెంట్ పర్సనల్ హెయిర్స్టైలిస్ట్ కోసం వెతుకుతున్నప్పుడు నాకు ఈయన తారసపడ్డాడు. మహేష్ ఎంతో కష్టపడి ఈస్థాయికి వచ్చాడు. అతను ఇందులో ఇంకా ఎక్కువగా మెళుకువలు నేర్చుకోవాలని దుబాయ్, యూరప్కు పంపాను. కన్నప్ప చిత్రానికి కూడా స్టైలిస్ట్గా పని చేశాడు. ఇప్పుడు ఇలా కొత్తగా సెలూన్ ప్రారంభించడం ఆనందంగా ఉంది'అని అన్నారు. టొయో యునిసెక్స్ సెలూన్ మహేష్ మాట్లాడుతూ.. 'నా కొత్త సెలూన్ ఓపెనింగ్ సందర్భంగా విష్ణు మంచు గారు, విరానికా మంచు గారు రావడం, ఇలా నా సెలూన్ను ప్రారంభించడం, వారు ఆశీస్సులు అందించడం నాకు చాలా సంతోషంగా ఉంది. నేను సెలూన్ ప్రారంభించాలని అనుకున్నప్పుడు ఆ విషయాన్ని విష్ణు గారికి చెప్పాను. కొద్ది రోజులు వేచి ఉండమని ఆయన చెప్పారు. నా నైపణ్యాన్ని పెంచుకోవడానికి ఆయన నాకు సలహా ఇచ్చారు. కన్నప్ప సినిమాకు నాకు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఆయన ఆశీర్వాదంతో సెలూన్ని ప్రారంభించాను' అని అన్నారు.



# ఎల్ వో సి అందజేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



*తెలంగాణ దినపత్రిక నవంబర్ 30 జగిత్యాల జిల్లా ప్రతినిధి : జగిత్యాల ఇందిర భవాన్ లో శ్రీ టీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ సహకారం తో టి ఆర్ నగర్కు చెందిన షేక్ శేరిపోద్దిన్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయినా రూ 60000 రూపాయల చెక్కు ను ఎమ్మెల్సీ శ్రీ టీ జీవన్ రెడ్డి అందచేశారు ఈ కార్యక్రమం లో టి ఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెల్ల రవీందర్, షేక్ శీరాజ్ మరియు తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు*

# సిద్దు రెడ్డి పేద ప్రజల కోసం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం గర్వంగా ఉంది

## - సినీ నటుడు సోనూసూద్



శంషాబాద్ ప్రతినిధి,నవంబర్ 29,తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పాలమాకుల గ్రామంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించిన సినీ నటుడు సోనూసూద్ మాట్లాడుతూ నేను పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని కానీ తెలుగు ప్రజలే నా కుటుంబసభ్యులు అని అన్నారు. నాసోదరుడు సిద్దు రెడ్డి పేద ప్రజల కోసం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం గర్వంగా ఉందన్నారు. సిద్దు రెడ్డి నాదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజసేవలో ముందుకెళ్లాలని సూచించారు. కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులు మాట్లాడుతూ సోను సూద్, సిద్దురెడ్డి లను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మేముకూడా నిర్వహిస్తామని విద్యార్థులు అన్నారు.పాలమాకుల మోడల్ స్కూల్ విద్యార్థులకు లాప్టాప్లు పంపిణీ చేస్తామని సోను సూద్ తెలిపారు.సోను సూద్ రాకతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు చేరిసోను సూద్ తో సెల్ఫీల కోసంజనం ఎగబడ్డారు. సామాజికవేత్త సిద్దిరెడ్డిచేస్తున్న మంచి పనులకు శంషాబాద్ ప్రజానీకం కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇంత కు ముందు సిద్ధాంతిలో ప్రభుత్వ పాఠశాలను తన సొంత డబ్బులతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ఇప్పుడు పాల్మాకుల గ్రామంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎరిగి వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలను ఒకకార్పొరేట్ స్థాయి పాఠశాల మాదిరి ఏర్పాటు చేయడం పట్ల ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్నారు.



ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి పనులు చేసినసిద్దు రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాలమాకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నేను కూడాసిద్దురెడ్డి అన్నను స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి మంచి చేస్తానని విద్యార్థులు ఎంతో సంతోషంగా తెలిపారు.

# అన్స్టాపబుల్ విత్ ఎన్బీకేలో శ్రీలీల



టాలీవుడ్యాక్టర్ బాలకృష్ణ హోస్ట్గా వ్యవహరిస్తున్న టాక్ షో అన్స్టాపబుల్ విత్ ఎన్బీకే. బాలకృష్ణ సీజన్ 4లో ఎంటర్టైన్ మెంట్ డోస్ పెంచుతూ కొత్త కొత్త సెలబ్రిటీలతో సందడి చేస్తున్నాడు. ఇటీవలే పుష్ప2ది రూల్ ప్రమోషన్స్లో భాగంగా పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ అన్స్టాపబుల్ విత్ ఎన్బీకేలో బాలకృష్ణతో సందడి చేశాడని తెలిసిందే. ఈ ఎపిసోడ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. భగవంత్ కేసరిలో బాలకృష్ణతో కలిసి నటించిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోకు మంచి ప్రశంసలు దక్కాయి.

తాజాగా బాలయ్య, శ్రీలీల మరోసారి సందడి చేయబోతున్నారన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్లో రౌండప్ చేస్తోంది. తాజాగా మరో అతిథిగా డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలను ఫైనల్ చేశారు మేకర్స్. శ్రీలీల అన్స్టాపబుల్ తాజా ఎపిసోడ్ షూట్లో జాయిన్ అయింది. స్లీవ్ లెస్ టాప్, చీరకట్టులో క్యారవాన్ ముందు హొయలు పోతున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింటవైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రీలీల ఎపిసోడ్ ప్రోమో ఎప్పుడొస్తుందనేది తెలియాల్సి ఉంది. అన్స్టాపబుల్ షోలో శ్రీలీల తర్వాత రాబోయే గెస్ట్ నవీన్ పొలిశెట్టి అని ఫిలింనగర్ సర్కిల్ టాక్.

# మెగా ప్లాన్ ఏంటో..?




భోళాశంకర్ తర్వాత ఇకరొటీన్ టెంప్లేట్ కి బ్రేక్ ఇచ్చి ఒక భారీ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాడు మెగాస్టార్ చిరంజీవి. అందుకే బింబిసారతో సత్తా చాటిన డైరెక్టర్ వశిష్టతో సినిమా లాక్ చేసుకున్నాడు. విశ్వంభర అంటూ ఒక భారీ బడ్జెట్ సినిమాను చేస్తున్నారు. ఈ సినిమాను యువి క్రియేషన్స్ నిర్మిస్తున్నారు. మెగా విశ్వంభర సినిమా అసలైతే జనవరిలో సంక్రాంతి బరిలో రిలీజ్ చేయాలని అనుకున్నారు. రిలీజ్ టార్గెట్ తో సినిమాను స్పీడ్ స్పీడ్ గా చేస్తూ వచ్చారు. కానీ సినిమా జనవరి నుంచి వాయిదా పడటంతో టీం అంతా రిలాక్స్ అయ్యారు. అదీగాక విశ్వంభర సినిమా కన్నా ముందు గేం ఛేంజర్ సినిమా వస్తుంది.

దాని మీద మెగా ఫ్యాన్స్ ఎక్కువ ఫోకస్ ఉంటుందని గుర్తించిన విశ్వంభర టీం గేమ్ ఛేంజర్ రిలీజ్ తర్వాత సినిమా ప్రమోషన్స్ ప్లాన్ చేయాలని అనుకుంటున్నారు. సంక్రాంతికి చరణ్ గేమ్ ఛేంజర్ భారీ అంచనాల మధ్య వస్తుంది. ఈ సినిమాను శంకర్ డైరెక్ట్ చేశారు.

తనమార్క్ సోషల్ మెసేజ్ తో పాటు రియల్ కమర్షియల్ సినిమా చూపించాలని ఫిక్స్ అయ్యారు శంకర్. అందుకే గేమ్ ఛేంజర్ విజువల్స్ చాలా డిఫరెంట్ గా ఉన్నాయి. ఇక విశ్వంభర సినిమా కూడా షూటింగ్ దాదాపు చివరి దశకు రాగా సినిమాకు సంబంధించిన కొన్ని మేజర్ సీన్స్ షూట్ చేయాల్సి ఉందని తెలుస్తుంది.

చిరు విశ్వంభర సినిమా విషయంలో మేకర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కావట్లేదని తెలుస్తుంది. సినిమాలో చిరుకి జోడీగా త్రిష నటిస్తుంది. ఆమెతో పాటు మీనాక్షి చౌదరి, ఆషిక రంగనాథ్ కూడా ఉన్నారు. విశ్వంభరతో చిరంజీవి మరోసారి తన మాస్ స్టామినా చూపించాలని అనుకుంటున్నారు.

# ఇక్కడ ప్రతిదీ కష్టమే : కృతిసనన్



ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చితనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కృతిసనన్. తెలుగులో మహేశ్ బాబుతో వన్ నేనొక్కడినే, నాగచైతన్యతో దోచెయ్ సినిమాల్లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీపైనే ఫోకస్ పెట్టిందని తెలిసిందే. ఈ బ్యూటీ 2024 ఈవెంట్లో సందడి చేసింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఇండస్ట్రీలో నెపోటిజమ్ (బంధు ప్రీతి)తోపాటు తన డ్రీమ్ రోల్ ఏంటో చెప్పుకొచ్చింది. డ్రీమ్ రోల్ గురించి మాట్లాడుతూ.. నాకు సూపర్ ఉమెన్ పాత్ర చేయాలని ఉంది. పూర్తిగా నెగెటివ్ పాత్రలో నన్ను నేను ఆవిష్కరించుకోవాలను కుంటున్నానని చెప్పింది. నెపోటిజమ్కు ఇండస్ట్రీ పెద్దగా బాధ్యత వహించదని నేను భావిస్తున్నా. కానీ ఈ విషయంలో మీడియా, ప్రేక్షకులు చాలా కీలక పాత్ర పోషిస్తారు. కొందరు స్టార్ కిడ్స్ పట్ల మాత్రం మీడియా ఎలా వ్యవహరిస్తుందో ప్రేక్షకులు చూడాలనుకుంటారు. ప్రేక్షకులు ఆ స్టార్ కిడ్స్ పట్ల ఆసక్తి చూపించడం వల్ల వారితో సినిమా చేయాలని ఇండస్ట్రీ భావిస్తుంది. ఇది ఒక సర్కిల్ అని నేననుకుంటున్నానంది. మీరు ప్రతిభావంతులైతే ఇండస్ట్రీకి చేరుకుంటారు. ప్రతిభావంతులు కాకపోతే, ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వలేకపోతే, అక్కడికి చేరుకోలేరు. నేను వచ్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నాకు సాదర స్వాగతం పలికింది. మీరు సినిమా బ్యాక్ గ్రౌండ్ నుంచి రానప్పుడు.. మీరు కోరుకున్నది అందుకునేందుకు సమయం పడుతుంది. మ్యాగజైన్ కవర్లో చోటు సంపాదించుకోవడానికి కూడా టైం పడుతుంది. కాబట్టి ప్రతిదీ కొంచెం కష్టంతోనే కూడుకుని ఉంటుందని చెప్పుకొచ్చింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## విద్యార్థులు సమాజాన్ని
# మార్చే శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### -మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు



సిద్దిపేట, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):విద్యార్థులు సమాజాన్ని మార్చే సామాజిక వేత్తలుగా ఎదగాలని సిద్దిపేట శాసన సభ్యుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కావద్దని, నియోజకవర్గం లోని పేద విద్యార్థుల కు వైద్య విద్యకు ఆర్థిక సహాయాన్ని అందిస్తానని చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సిటు వచ్చిన విద్యార్థులకు రుసుము తానే చెల్లిస్తామని చెప్పారు. ఫీజు కట్టడం తన బాధ్యత అని డాక్టర్ అయ్యేది విద్యార్థుల బాధ్యత అని తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటిలో సిటు సాధించిన విద్యార్థులకు ట్యాబ్ లు అందిస్తామన్నారు. గత 5 సంవత్సరాల స్ఫూర్తితో పదిలో జిల్లా అగ్రస్థానంలో నిలపాలని సూచించారు. అన్నింటిలో సిద్దిపేట ఆదర్శమని అన్నారు. విజ్ఞాన ప్రదర్శనలో 1733 ప్రదర్శనలతో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు. విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థుల ప్రదర్శన ఎంతో చైతన్యం కలిగించాయని అన్నారు. ప్రతి విద్యార్థిలో ఒక శాస్త్రవేత్త కనిపించాడని చెప్పారు. వ్యవసాయ ఆధారిత ప్రదర్శనలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాత్రి పూట పొలం వద్ద కరెంట్ పోయినపుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాంకేతికంగా ఎరువులు ఉపయోగించే విధానం వంటి ప్రదర్శనలు బాగున్నాయని చెప్పారు. వరదలు వచ్చినప్పుడు అప్రమత్తం చేసే అలారం, సౌర విద్యుత్ వినియోగంపై విద్యార్థులు మంచి ప్రదర్శనలు చేశారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులు ప్రయివేట్ పాఠ శాలలతో పోటీ పడుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లిష్ లో మాట్లాడటం చాలా సంతోషంగా ఉందన్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగాలు పొందే వారు అన్ని నైపుణ్యాలు ఉన్నపటికీ, కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంతో మంచి ఉద్యోగాలు పొందలేక పోతున్నారని తెలిపారు. అలాంటి వారికి ఇలాంటి ప్రదర్శనల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని చెప్పారు. విద్యార్థులు నేటి రోజుల్లో సోషల్ మీడియా, సెల్ ఫోన్ లు డ్రగ్స్ వంటి వాటికీ బానిస అవుతున్నారని,అలాంటి వాటికీ దూరం ఉండి చదువుకోవాలని సూచించారు.మరో వంద రోజుల్లో పదో తరగతి పరీక్షలు ఉన్నాయని, ఇప్పటి నుండే టీవీలు, ఫంక్షన్స్ లు, ఫోన్ లు బంద్ చేయాలని కోరారు.పదికి పది జీ పీఏ సాదించిన విద్యార్థుల కు మంచి బహుమతి ఇస్తానని తెలిపారు. వైద్య విద్య కు ఎక్కువ బాలికలు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగాలకు కెసిఆర్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లు ఇచ్చారని తెలిపారు. అందరు అన్నింటిలో రాణించాలని ఆకాంక్షించారు.

## కస్తూరిబా పాఠశాలలో
# అర్హులైన వారిని నియమించాలి

### డివైఎఫ్ఐ , కెవిపిఎస్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ గమనియల్ గారికి వినతి పత్రం



కొమురంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 29:తెలంగాణ పత్రిక :కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో ఆయా మండలాల్లో కస్తూరిబా గురుకుల పాఠశాలలో నాలుగో తరగతి ఉద్యోగుల నియమాకానికి మండల విద్యాశాఖ అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారు, ప్రభుత్వా నిబంధన ప్రకారం నియమించాలి , కానీ కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పైరవీల పేరుతో ఉద్యోగాలను ఇచ్చేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి, అందుకని మండలంలో స్థానికులు అయి ఉండి లేదా అదే మండలాలకు సంబంధించి కోడలుగా వచ్చిన వారిని కనీస అర్హత ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదువుకొని ఉండేవారిని ఎంపిక చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ, కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్ గమనియల్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ పాల్గొన్నారు,

# రజకులు అన్ని రంగాల్లో రాణించాలి

### నవాబుపేటలో రజక సంఘం కమిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి,నవంబర్ 29(తెలంగాణ పత్రిక):రజకులు అన్ని రంగాల్లో రాణించాలని,రజకులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రజక కమ్యూనిటీ హాల్ భవనమును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రజక సంఘం నాయకులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి వారు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘము రాష్ట్ర అధ్యక్షులు బస్వారాజు శంకర్,ఉపాధ్యక్షులు గంపల శ్రీనివాస్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,రజకసంఘము అధ్యక్షులు వరుకొలు సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు వరుకొలు తిరుపతి,గౌరవ అధ్యక్షులు పున్నం నర్సయ్య,సంఘము సభ్యులు వరుకొలు సారయ్య, కనుకయ్య, ఐలయ్య,వరుకొలు బాలయ్య,పోచయ్య, కొమురయ్య, పున్నం ఆశయ్య, వరుకొలు కనుకయ్య, వెంకటేష్ రవీందర్, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నం

### బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేసిన ఆరోపణలు తప్పు
### ఏఐసిసి సభ్యులు,టిపిసిసి సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



పాలకుర్తి(తెలంగాణ పత్రిక) :బిఆర్యస్ అధికారం కోల్పోయినకనుండి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే మాటలు మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్న నిజామాబాద్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నీ ఖండిస్తున్నం.టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పై మతిలేని చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిదికాదని బట్టకాల్చి మీద వేసే పద్దతులు మానుకోవాలని ఏఐసిసి సభ్యులు,టిపిసిసి సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగ హెచ్చరించారు.మంచి మనుసున్న మహారాజులాంటి వారు,సౌమ్యుడిగా, నీతి నిజాయితీకి నిభద్దతకు నిలువెత్తు అద్దంలాంటి వారు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. వారి జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని మేము గత 40 సంవత్సరాల నుండి కలసి మెలసి పార్టీలో పనిచేసిన వారం కాబట్టి వారి క్రమశిక్షణ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం,ప్రజల పక్షాణ వారి పోరాట పనితీరు గురించి మాకు తెలుసు అని కార్యకర్తలకు అండగా ఉంటూ ఎదిగిన కొద్ది ఒదగమని పద్దతిలో పనిచేసే అధ్యక్షుడని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు.మహాసముద్ర లాంటి కాంగ్రెస్ పార్టీ లో ఒక యన్‌యస్‌యుఐ విధ్యార్థిగా సామాన్య కార్యకర్త స్థాయి నుండి పనిచేసి అంచలంచలుగా ఎదిగిన యువ నాయకుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ బడుగు బలహీనవర్గానికి చెందిన అతను టిపిసిసి అధ్యక్షుడిగా నిజామాబాద్ నుండి ఎదిగితే ఓర్వలేక జలసితో అక్కస్సు తో బలుపుతో పూర్తి నిరాధారణమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని జీవన్ రెడ్డిని హెచ్చరించారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పసలేని నిరాదార ఆరోపణల ద్వారా వారి అధి నాయకుని ద్రుష్టిలో పడాలనే తాపత్రయంతో ఆరోపణలు చేయడం జీవన్ రెడ్డికి పరిపాటి గా మారింది. కెసిఆర్ కు కాపలా కుక్కలా ఉంటూ బాంచన్‌గిరి చేస్తూ, అలాగే బిఆర్ఏస్ కళక్కకు అటెండర్‌గా సర్వ స్వపర్యాలు చేసన్తా సిగ్గులేని నీచ రాజకీయ నాయకుడిగా భూకబ్జదారుడిగా నిజామాబాద్ లో సుపరిచితుడు అని ఆయన చేసిన నిరాధారణమైన ఆరోపణలు పట్టించుకోనవసరం లేదన్నారు. బలహీనవర్గ గౌడ సామాజిక వర్గం నుండి అంచలంచెలుగా తెలంగాణ లో ఎదిగి టిపిసిసి అధ్యక్షుడి హెూదాలో ఉంటే చూసి ఓర్వలేక నిరాధారణమైన ఆరోపణలు జీవన్‌రెడ్డి చేస్తే మాలాంటి కరడుగట్టిన కాంగ్రేస్ వారలము చూస్తూ ఊరుకోమని అన్నారు.టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై మరోసారి ఎవరైన నోరు జారితే తగిన గుణపాఠం తప్పదని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.

# మహిళలు,పిల్లల సంక్షేమానికే శుక్రవారం సభ

## ప్లాస్టిక్ నిషేధాన్ని ఈ సభ ద్వారా ప్రచారం చేయాలి

### - ముదిమాణిక్యం,నావబుపేట గ్రామాల్లో గ్రామ పంచాయతీల ప్రారంభోత్సవం...- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి,నవంబర్29:(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న శుక్రవారం సభ మహిళలు,పిల్లల సంక్షేమానికి ఎంతో దోహదపడుతోందని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.చిగురుమామిడి మండల కేంద్రంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన,నవాబుపేట గ్రామంలో రజక సంఘం కమిటీ హాల్ భవనమును,యాదవ సంఘం కమిటీ హాల్ భవనమును,ముదిమాణిక్యం, నవాబుపేటలో గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభోత్సవం చేశారు.గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు.బాల్య వివాహ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించారు.గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గర్భిణీ,బాలింతల ఆరోగ్యం పట్ల శుక్రవారం సభలో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.మహిళా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా నిలుస్తోందని అన్నారు.ప్లాస్టిక్ నియంత్రించాలని నినాదాన్ని కూడా శుక్రవారం సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెడతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులందరి సమన్వయంతో గత ఆరు నెలలుగా ఈ శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సభ ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారాన్ని సూచిస్తారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్వాడి, ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయంతో తల్లులకు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సుమారు రూ.50 వేలు ఖర్చయే 60 రకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు.దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జైలులోని నిరుపేద నిందితులకు
# బెయిల్ నిమిత్తం కేంద్రం ఆర్థిక సహాయం

### – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక): జైలులోని నిరుపేద నిందితులకు బెయిల్ నిమిత్తం కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్, జిల్లా న్యాయ 'సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, లక్షెట్టిపేట సబ్ జైల్ జైలర్ తేజావత్ స్వామి, డి.సి.పి. భాస్కర్ లతో నిరుపేద నిందితుల అంశంపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని పూర్ అండర్ ట్రైల్ ప్రిసనర్స్ కొరకు బెయిల్ నిమిత్తం కేంద్రం 40 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందని, నేరం రుజువు కాకుండా అకారణంగా వ్యక్తులను జైలులో ఉంచడం జరుగదని, జిల్లాలో నేరం రుజువు కాబడి శిక్ష అనుభవిస్తున్న వారు లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పి.రాజేశ్వర్ పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గ పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అధ్యక్షులు గా ఎన్నికైన షేక్ జానీ





తుంగతుర్తి నవంబర్ 28 తెలంగాణ పత్రిక ప్రతినిధి :సూర్యాపేట జిల్లా లోని తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జాని నూతనంగా ఎన్నికైన సందర్భంగా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక,జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ పాల్గొని నూతన అధ్యక్షులు షేక్ జాని నీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ ఛానల్ అధ్యక్షులు షేక్ జానీ మాట్లాడుతూ. తనను నియమించిన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రెంటాల కరుణ కుమార్, రాష్ట్ర కార్యదర్శి డి ఎస్ యాదవ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ముత్యాల బాలకృష్ణ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిరుమర్తి సైదులు, ఎండి సయ్యద్, ఎండి ఖయ్యుమ్, తాటికొండ సత్తిరెడ్డి, ఉయ్యాల లింగయ్య, లక్ష్మణులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ మాట్లాడుతూ నేను అసోసియేషన్ ఏర్పాటు చేయక ముందు తెలంగాణ,ఆంధ్రపదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో నెలకు ఐదు నుంచి పది యూట్యూబ్ న్యూస్ చానల్స్ సీఈఓ,ఎండి,ఛైర్మెన్ ల మీద రాజకీయ కోణంలో అక్రమ కేసులు నమోదు అయ్యేవని,అదే కాకుండా పీడీఎఫ్ దిన పత్రికల ఎడిటర్లు,రిపోర్టర్లు మీద యెన్నో కేసులు నమోదయ్యాయి అని నేను ఈ అసోసియేషన్ ఏర్పాటు చేశాక ఏ ఒక్క మండలం నుంచి మొదలు కొని జిల్లా,రాష్ట్ర,భారత దేశంలోని 29 రాష్ట్రాలలో అక్రమ కేసులు లెవ్వని ఎందుకంటే ఒక మహా వృక్షం యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ ఏర్పాటుతో ఉమ్మడి కుటుంబం ఏర్పడ్డాదని, మరో ఒకటి రెండు నెలల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యూట్యూబ్ న్యూస్ చానల్స్ అసోసియేషన్ యాజమాన్యాల సమస్యల డిమాండ్ల హామీల పై గొప్ప శుభవార్త చెప్పబోతున్నారని ఆయన అన్నారు.

# రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 29( తెలంగాణ పత్రిక):కేసముద్రం మండలం అన్నారం గ్రామంలో కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.మాట్లాడుతూ శుభ్రపరచిన వరి ధాన్యాన్ని కొను గోలు కేంద్రముకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ క్వింటాలు 500 రూపాయలు పొందగలరని. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభు త్వం రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి తీసుకుంటుం దని అన్నారు. సమావేశ అధ్యక్షులు సింగిల్విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, ధనసరి సింగిల్ విండోవైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, తహసిల్దార్ ఎర్రయ్య, ఎంపీడీవో క్రాంతి,ఏవో వెంకన్న,సీఈఓ వెంకటాచలం,బండారు వెంకన్న, దస్రు నాయక్, కదిరే సురేందర్,బండారు దయాకర్, పృధ్వి, వాసు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలు... కూలుస్తారా...? లేదా?

**పట్టింపు లేదా...? పంచాయతీ అధికారులకు...**
**అక్రమ నిర్మాణ యజమానిపై ఇంత ప్రేమ ఎందుకో...!**
**సంవత్సరాలుగా సాగుతున్న అక్రమ నిర్మాణ సమస్యలు**
**నోటీసులతో సరి పెట్టుకుంటారా..?**
**కోరాడ ఝులిపిస్తారా...**
**చేతులు తడిపినందుకేనా అనే అనుమానాలు?**

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 29( తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలు యాదేచ్ఛకంగా కొనసాగుతున్నాయి. ఇది అధికారుల అలసత్వమా...? లేదా నిర్లక్ష్యమా...? లేక అక్రమ నిర్మాణదారుల బరితెగింపులా...? అనీ కేసముద్రం పట్టణ ప్రజలు ముక్కున వెలుసుకుంట్టున్న పరిస్థితి స్పష్టంగా కనబడుతుంది.ఒక సామాన్యుడు రెండు గదుల ఇంటి నిర్మాణం చేపట్టాలంటే పర్మిషన్ల పేరుతో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆ పేపరు ఈ పేపర్ తీసుకురా అంటూ చెప్పులు అరిగేలా తిప్పించుకునే అధికారులు అదే బడా వ్యాపారస్తు లు డబ్బున్న మహారాజుల నిర్మాణ సముదాయలకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నన్ను ఎవరేం చేయలేరు అనే ధీమాతో నిర్మాణాలు పూర్తి పూర్తి చేస్తున్న సంఘటనలు. యాదేచ్ఛకంగా అధికారుల కళ్ళేదుట బహుళ అంతస్తుల అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు నిర్మించినా కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక అనుమానాలకు తావిస్తుంది.. వివరలోకి వెళితే కేసముద్రం మండల కేంద్రం నడిబొడ్డున మార్కెట్ రోడ్ ప్రధాన రహదారి లో భద్రకాళి టెక్స్టైల్స్ షాపింగ్ కాంప్లెక్స్ జి ప్లస్ టు..అనుమతులు పొంది పంచాయతీరాజ్ చట్టం - 2018 నియమ నిబంధన లను అతిక్రమించి జి ప్లస్ టు ఉన్న నిర్మాణాన్ని బహుళ అంతస్తుల అనగా ఐదు ఫోర్లతో అక్రమ నిర్మాణం చేపట్టి ఎలాంటి ఫైర్ సేఫ్టీ మరియు వెంటిలేషన్ రూల్స్ పాటించకుండా నిర్మాణం చేపట్టారు. నిర్మాణం చేపట్టిన ప్రదేశంలో అంత పెద్ద బహుళ అంతస్తులు నిర్మాణానికి అనువైన ప్రదేశమేనా? అంతటి అంతస్థకు ఆ ప్రదేశంలోని నేల సరి అయినదేనా కాదా అది తేల్చాల్సింది జులాజికల్ వైన్స్ అధికారులు అనుమతులు తప్పనిసరిగా పాటించాలి అలాగే ఎలాంటి ఫైట్ సేఫ్టీ లేకుండా ఐదు ఫ్లోర్లకు గాను లిఫ్ట్ నిర్మించారని ఏదైనా షార్ట్ సర్క్యూట్ అయి అగ్ని ప్రమాదం సంభవిస్తే షాపులో పనిచేసే వర్కర్స్ ప్రాణాలతో చెలగాటమేనని పలువురు భావిస్తున్నారు.కానీ ఎలాంటి సేఫ్టీ రూల్స్ పాటించకుండా సేఫ్టీ అనుమతులు అవేమీ లేకుండా ఎలా నిర్మిస్తారని, అనేక ప్రశ్నలకు తావిస్తుందనేది ప్రజల మాట.అట్టి బహుళ అంతస్తుల నిర్మాణంతో చుట్టుపక్కల ఉన్నటువంటి నిర్మాణాలకు ప్రమాదం జరుగుతుందని అనేది చర్చ జరుగుతుంది.గతంలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ అదనపు అంతస్తుల నిర్మిస్తున్న సమయంలో ఒక భవన నిర్మాణ కార్మికుడు పై అంతస్తూ నుండి పడి మృతి చెందిన సంఘటన జరిగిందని, ప్రమాదం జరిగిన ఏ మాత్రం నిర్మాణం ఆపకుండా నిర్మాణాలు పూర్తి చేసిన పరిస్థితి కళ్ళముందే కనబడుతుంటే అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ యజమాని తో కుమ్మక్కయ్యారని ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి.ఎన్నో సంవత్సరాలుగా ఈ తతంగం జరుగుతున్న కూడా అధికారులు కేవలం నోటీసులతోనే సరిపెడుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకుకపోవడం వెనక ఆంతర్యం ఏమిటో...?అనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలిందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అధికారులు చట్టాలను కేవలం నిరుపేదలపై సామాన్యులపై ప్రయోగిస్తారా.బడా వ్యాపార స్థులకు డబ్బు పలుకుబడి దారులకు కొమ్ము కాస్తున్నారని ప్రజల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు అనుకున్నట్టుగానే పరిస్థితులు కొట్టొచ్చినట్టు కనబడుతున్నాయని. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి అక్రమ నిర్మాణదారులపై కొరడా ఝులిపించాలని వెంటనే స్పందించి పంచాయతీ రాజ్ చట్టాలకు లోబడి చర్యలు తీసుకోవాలని,అలాగే ఇంకా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కట్టడి చేయాలని పంచాయితీ అధికారులు ఇకనైనా చట్టాలపై నమ్మకం కలిగిస్తారా లేదా అని ప్రజలు వేచి చూస్తున్నారు.




## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా
# గుల్లపు రాజేంద్రప్రసాద్ నియామకం



**ధర్మసాగర్ నవంబర్29 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన గుల్లపు రాజేంద్రప్రసాద్ ను తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ రాజేంద్ర ప్రసాద్ కేవలం పద్మశాలిల సేవలో ధర్మసాగర్ మండల ప్రాంతానికే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలి జాతి శ్రేయస్సు కోసం చైతన్యం కోసం ప్రగతి కోసం హక్కుల సాధన కోసం ఆయన సేవలు వినియోగించాలనే ఉద్దేశంతో ఈ గురుతర బాధ్యత ఇచ్చామని ఈ సామాజిక సేవ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలీల ఉజ్వల భవిష్యత్తుకోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు హృదయ పూర్వక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా
# తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి నవంబర్ 29(తెలంగాణ పత్రిక)**పాలకుర్తి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల వసతి గృహాన్ని అకస్మితకంగా తనిఖీ చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని , పాఠశాలలోని సదుపాయాల, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల ఫై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

# “రైతు పండుగ” రైతుల సంక్షేమం కోసమే

**- మహబూబ్ నగర్ రైతు పండుగను విజయవంతం చేద్దాం**
**- పెండింగ్ రుణమాఫీపై అక్కడే సీఎం కీలక ప్రకటన**
**- ఇందిరమ్మ కమిటీల ద్వారానే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు**
**- తూంకుంట నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 29, (తెలంగాణ పత్రిక)**:రైతు పక్షపాతి, రైతుల క్షేమం కోరే కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం రైతు సంక్షేమం కోసం మహబూబ్ నగర్ లలో శనివారం రైతు పండుగను నిర్వహిస్తుందని దీనిని రైతులు, పార్టీ వర్గాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా నిలదొక్కు కోవాలని, వ్యవసాయంలో తిష్టి వేసిన సమస్యలను పరిష్కరించి రైతుకు మేలు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వీటిపై పలు రకాలుగా పరిశీలించిన తర్వాత రైతు కోసం తాము చేస్తున్న వాటిని వివరిస్తూ ఇంకా ఏం చేయాలన్న దానిపై మహబూబ్ నగర్ రైతు పండుగలో సీఎం రేవంత్ రెడ్డి వివరించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు రుణమాఫీ గురించి ప్రకటించారని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీపై తగిన చర్యలు చేపట్టి అమలు చేశారన్నారు. రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న రైతులకు వివిధ కారణాలవల్ల రుణమాఫీ కానీ వారికి రుణమాఫీ అమలు జరుగుతుందన్నారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సీఎం రేవంత్ రెడ్డి రైతు పండుగ సభలో వివరిస్తారన్నారు. రెండు లక్షల పై రుణాలు ఉన్న వారు మిగతా మొత్తాన్ని చెల్లిస్తే వెంటనే రుణమాఫీ జరుగుతుందని నర్సారెడ్డి తెలిపారు. రైతుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ, సహకారం పై అవగాహన కల్పించడానికి 150 స్టాల్స్ ఏర్పాటు చేసి మహబూబ్ నగర్ లో రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. రైతు పండుగ కార్యక్రమానికి రైతులు వెళ్ళడానికి మండలానికి ఒక ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ లో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు ఈ సమస్య తీసుకపోవడం జరిగిందని త్వరలోనే ఆయన దీనికి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ఇందిరమ్మ కమిటీల ద్వారానే జరుగుతుందని నర్సారెడ్డి వివరించారు. గ్రామాలలో పరిశుభ్రం ఇతర పనుల కోసం మండలానికి



కోటి రూపాయలు చొప్పున ఇటీవలే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. గతంలో కూడా నియోజకవర్గానికి రూ. పది కోట్లు కేటాయింపు జరిగిందన్నారు. కొండ పోచమ్మ కమిటీ ఎవరో చెప్తే రాలేదని దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను నియమించడం జరిగిందని నర్సారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా తాను ఎంపిక చేసిన దానికే ప్రభుత్వం నియామకం చేస్తుందని స్పష్టం చేశారు. ఎవరో చెప్తే వారి పెత్తనమే కొనసాగితే వచ్చిందనడం సరికాదని వివరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మోహన్, వెంకట నరసింహారెడ్డి, నక్క రాములుగౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, బోస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ఖాసిం కు శుభాకాంక్షలు
# తెలిపిన బైరపాక ప్రభాకర్




**ధర్మసాగర్ నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)**హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా ఇటీవల నూతనంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ ఖాసిం ని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ హాడ్ హాక్ సభ్యులు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ నాయకులు బైరపాక ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

# కలెక్టర్ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు పై ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ సమీక్ష సమావేశం

**తెలంగాణ దినపత్రిక నవంబర్ 30జగిత్యాల జిల్లా ప్రతినిధిజగిత్యాల** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రోజున జిల్లా జాంట్ కలెక్టర్ మరియు వ్యవసాయ అధికారులతో వరి ధాన్యం కొనుగోలు అంశం పైన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలు అంశాలపైనా అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..మహబూబ్ నగర్ లో జరగనున్న ప్రజా విజయోత్సవాలు- రైతు పండగ మహా సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులను ఉద్దేశించి మాట్లాడే ప్రసంగాన్ని జగిత్యాల జిల్లా లోని 18 మండలాల రైతు వేదికల వద్ద ఏర్పాటు చేయనున్న డిజిటల్ స్క్రీన్ ద్వారా రైతులు చూడవచ్చని ,ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 1 లక్ష 26 వేల 890 మెట్రిక్ టన్నులకి పైగా వరి ధాన్యాన్ని ఐకెపి, సొసైటీ ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని,దానికి సంబంధించి 27వేల 530 కి పైగా రైతుకు సుమారు 433 కోట్ల రూపాయలను వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని, సుమారు 2148 మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగొలు చేయడం జరిగిందని దానికి సంబంధించిన బొనస్ 3 కోట్ల 16 లక్షలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని,ఇప్పటివరకు సన్న రకం వడ్లకు సంబందించిన 377 కోట్ల రూపాయలను మరియు దొడ్డు రకం వడ్లకు సంబందించిన 438 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని,జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అధికారులు ఎక్కడ రైతుకు చిన్న పాటి ఇబ్బంది లేకుండా మిల్లర్ల నుండి తాలు తప్ప అనే దోపిడీ లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని,ఇప్పటి వరకు 72వేల 1వంద మంది రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణాలు మాఫీ చేయడం జరిగిందని,కొన్ని సాంకేతిక కారణాల వల్ల 19 వేల 464 మంది రైతులకు రుణాలు మాఫీ జరగలేదని వారి విషయంలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించడం జరిగిందని వారికి సంబంధించిన రుణాలను త్వరలోనే మాఫీ చేస్తామని,రాష్ట్ర ప్రభుత్వం సన్న రకానికి 500 బోనస్ ప్రకటించడం ద్వారా రైతులు సన్న రకం వడ్ల సాగుపై ఎక్కో దృష్టి సారించడం జరిగిందని, మిల్లర్లె నేరుగా రైతుల వద్దకు వెల్లి అదంగా డబ్బులు ఇచ్చి సన్న రకం వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని,కొన్న వడ్లకు కూడా ట్రక్ షీట్ ను ఇవ్వడం జరుగుతుందని,దాని ద్వారానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.









## వీడియో కాన్ఫరెన్స్ లో రైతు పండుగ..
## వీక్షించడానికి కర్షకులు రావాలి..ఎంఎఒ.



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 29** రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లాలో నేడు(శనివారం) మధ్యాహ్నం జరిగే రైతు పండుగ మహాసభ లైవ్ ను వీక్షించడానికి నెల్లికుదురు రైతు వేదికకు తరలిరావాలని ఎంఎఒ షేక్ యాస్మిన్ మండల రైతులను కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో అన్నదాతలను ఉద్దేశించి చేసే ప్రసంగం రైతులు తిలకించాలని ఆమె సూచించారు.

## ప్రస్తుత సంవత్సరం సీఎంఆర్ కోసం రైస్ మిల్లర్లు
# బ్యాంకు గ్యారంటీ అగ్రిమెంట్ సమర్పించాలి




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 :**ప్రస్తుత 2024-25 సంవత్సరం సి.ఎం.ఆర్. కోసం రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం సి.ఎం.ఆర్. కోసం మిల్లుల యజమానులు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు వెంటనే సమర్పించాలని తెలిపారు. ఈ సంవత్సరం ధాన్యం కేటాయింపులు జరుగుతున్న దృష్ట్యా మిల్లర్లు గ్యారంటీ లను, అగ్రిమెంట్లు అందజేయాలని తెలిపారు. గత 2021-22, 2022-23 సంవత్సరాలకు సంబంధించిన పెండింగులో ఉన్న సి.ఏం.ఆర్. వెంటనే సరఫరా చేయాలనీ లేనిచో డిఫాల్ట్ అయిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 :**మాచారెడ్డి కేంద్రం ఎల్లంపేట గ్రామం వెనుక తండా జీపీ కి చెందిన విస్లావత్ చందర్ కొన్ని రోజుల క్రితం చనిపోవడం జరిగింది వారికీ ,షబ్బీర్ అలీ ఫౌండేషన్ “ఆధ్వర్యం లో ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈకార్యక్రమాలో పోడుభూముల సమన్వయకమిటీ మండల అద్యక్షులు కొమరయ కామారెడ్డి జిల్లా కాంగ్రేస్ పార్టీ ప్రచారా కార్యదర్శి కెలోత్ స్వామి నాయక్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ భూక్యా రాజు రాథోడ్ గ్రామా కమిటీ అధ్యక్షులు కేలోత్ నరేష్ శ్రీరామ్ శ్రీను దారిషింగ్ రాజు సురేష్ సక్ర పెద్దలు పాల్గోనడం జరిగింది.

వారికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని

ఇంకా రాబోవు రోజులో ఫారెస్ట్ ల్యాండ్ కి పట్టాలు కొత్త రేషన్ కార్డు గృహాలక్మి పథకాలు అందచేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది ,కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని బరోసా ఇవ్వడం జరిగింది.

# బీసీల ఎదుగుదలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్

- ప్రభుత్వనికి మంచి పేరు వస్తుందిఅని బీఆర్ఎస్ డ్రామాలు
- ప్రజల ముసుగులో సర్వేచేస్తున్న అధికారులను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**చిన్నకోడూరు/ సిద్ధిపేట, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):** బీసీల ఎదుగుదలను బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం చిన్నకోడూరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రం లో కులగనన చేసి బీసీ లకు రిజర్వేషన్ లు కల్పించి తగిన రాజకీయంగా, విద్యపరంగా అన్ని ఇలా అన్ని రంగాల్లో న్యాయం చేసే దిశగా అన్న మాటకు కట్టుబడి అధికారులు సర్వే చేయడానికి గ్రామల్లోకి వెళితే ఈ అవినీతి దొంగ బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముసుగులో అడ్డుకొని సోషల్ మీడియాలో.. గ్లోబల్స్ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో వున్నప్పుడు కులగనన పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టి దూర ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వెళ్లిన వారిని మరి రప్పించి రాకుంటే రేషన్ కార్డులు రద్దుచేస్తామని బెదిరించి మరి సర్వే చేసి కోడి పిల్లల లెక్కలు కూడా రాసుకున్న సన్నాసులు మరి ఆ సర్వేను ఎం చేసారని ఎందుకు చేపించినరో చెప్పాలని బీఆర్ఎస్ నాయకులను నిలదీశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేపించి బీసి లకు న్యాయం చేస్తే ప్రభుత్వనికి మంచి పేరు వస్తుందనే అది ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ఇలా అడ్డుకుంటుంటున్నారని.. వారికీ ప్రజలే తగిన బుద్ధిచెపుతారన్నారని.. అంతేకాకుండా ప్రజలు అందరూ సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు సహకరించాలని మీ వివరాలను ప్రభుత్వం గొప్యంగా ఉంచుతుందన్నారు. ఈ అవినీతి




బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దాన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, మండల యూత్ కాంగ్రెస్ ప్రధానా కార్యదర్శి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భర్తను కత్తితో పొడిచిన భార్య..



**తెలంగణ పత్రిక ఖమ్మం: వైరా (నవంబర్ 29)**వైరా మండల పరిధిలోని గొల్లపూడిగ్రామంలో శుక్రవారం భార్య కత్తితో భర్తను పొడిచింది గ్రామస్తుల, పోలీసుల కథనం ప్రకారం సుమారు 8 గంటల సమయంలో దంపతుల మధ్య ఘర్షణ ఏర్పడి పరస్పరం వివాదం ముదిరి నేపథ్యంలో కోపద్రికులైన భార్యలక్ష్మి ఇంట్లో కూరగాయలు కోసే కత్తి తోటి భర్తపై దాడి చేసి గాయపరిచింది వివాహం జరిగి 9 సంవత్సరాలు అయినది 8 సంవత్సరాల ఒక కుమార్తె ఉంది దంపతులు ఇద్దరూ కూడా ప్రైవేటు ఉపాధ్యాయులుగా జీవనం సాగిస్తున్నారు వారి మధ్య తలేత్తిన వివాదం కారణంగా తరచు గొడవ పడుతూ ఉన్నారు ఈ క్రమంలో ఒక్కసారిగాఈ క్రమంలో భార్య విజ్ఞత కోల్పోయి భర్తపై కత్తితో దాడి చేసింది ఈ సంఘటన పై బాధితుడు అన్న చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనాక్ ఎగ్జిబిషన్ లో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 29:**తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో ఎస్ టి మేరీ పాఠశాలలో జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనాక్ ఎగ్జిబిషన్ లో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ కనబరిచారు,రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ఇన్స్పైర్ ప్రదర్శన కార్యక్రమం లో ఏసిఏంఓ పూర్క్ ఉదవ్ మాట్లాడుతు జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనాక్ ఎగ్జిబిషన్ ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల ప్రతిభ బయటపడుతుందని వారిలో సృజనాత్మకత మృతి చెందుతుందని భవిష్యత్తులో అక్రమ పాఠశాల విద్యార్థుల మరింత ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమంలో పాల్గొంటారని ఆశబావం వ్యక్తం చేశారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరచడం చాలా సంతోషకరమని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఇఓ ఉదవ్ బాబు, కేరమేరి ఏంఇఓ ఆడే ప్రకాష్, ప్రధానోపాధ్యాయుడు



చవా న్ ప్రసాద్, జి అశోక్, కే రవీందర్, రొంపల్లి ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఎస్ సి ఆర్ పి రాథోడ్ రవీందర్ పాల్గొన్నారు,

## డిసెంబర్ 05 లోపు పదవ తరగతి ఫీజు చెల్లించాలి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29:ఈ సంవత్సరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు మార్చ్ 2025 సంవత్సరంలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లింపుకు ప్రభుత్వం డిసెంబర్ 5వ తేదీ లోపు చెల్లించాలని, ఫీజు రుసుము 125 రూపాయలుగా పేర్కొనబడిందని

జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. అపరాధ రుసుము ద్వారా మూడు దశల్లో చెల్లించె ఏర్పాటు ప్రభుత్వం చేసిందని డిసెంబర్ 12వ తేదీలోగా అయితే 50 రూపాయల అపరాధరుసుం చెల్లించవలసి ఉంటుందని, డిసెంబర్ 19 లోగా అయితే 200 రూపాయలు,

చివరిగా డిసెంబర్ 30వ తేదీ లోపు చెల్లించే విద్యార్థులు 500 రూపాయలు అపరాధరుసుం తో విద్యార్థి చదివే పాఠశాలలో చెల్లించవలసి ఉంటుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసిన ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకులు

మేడిపల్లి, భీమారం నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) భీమారం మండల కేంద్రంలోని పలు గ్రామాల ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి భీమారం మండల కేంద్రంలో తమ సంఘ కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుగా

కొంత భూమిని కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఈ ప్రయాణం..చాలా ప్రమాదకరం

పెద్దవూర:ఆటోల్లో ప్రయాణించడం ప్రయాణికుల పాలిట శాపంగా మారుతోంది. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తుండడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. వివిధ గ్రామాలనుంచి పత్తి, మిరప,వరి కోతలు, బత్తాయిలు తెంచడానికి, నాట్లకోసం హైదరాబాద్, నాగార్జున సాగర్, కోదాడ, జెడ్చర్ల జాతీయ రహదారి పై50,నుంచి 60 కిలోమీటర్లు దూరం ఆటోలలో కూలీలు వెళుతుంటారు.ఆటోలో 20 మందికి పైగా వున్నారని, నిదానంగా వెళ్లాలని ఆలోచనఆటో డ్రైవర్లకు లేకపోవడంతో అదుపు తప్పి పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. కాని ఆటో ప్రయాణికులు తమ గమ్య స్థానాలు చేరుకునే వరకు ప్రాణాలకు గ్యారంటీ లేకుండా పోతోంది. వరుసగా అక్కడక్కడ జరుగుతున్న ఆటో ప్రమాదాల వల్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆటో డ్రైవర్ పక్కన కూర్చున్న వాళ్ళు కొద్ది దూరం వెళ్లే సరికి పట్టుతప్పి కింద పడిపోయి మృతి చెందిన పలు సంఘటనలు మండలంలో చోటు చేసుకున్నాయి.ఎక్కువ మందిని తీసుకెళుతున్న ఆటోలు మలుపుల వద్ద బోల్తాపడి అనేక ప్రమాదాలు జరుగుతున్నా యి. ఆటో ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, నిర్లక్షపు డ్రైవింగ్, అజాగ్రత్తేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. డ్రైవర్కు ఇరుపక్కల, లగేజీ వేసే చోట కూడా ప్రయాణికులను కూర్చొబెట్టి పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో తరలిస్తున్నారు. ఆటోలో పైన కూర్చొని వెళుతున్నారు. తగిన జాగ్రత్తలు పాటించకుండా అతివేగంతో వాహనాలు నడ పడం వల్ల, మద్యం సేవించి



నడపడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

డ్రైవర్లు పోటీపడి నడపం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పరిమితికి మించి ప్రయాణికులను తరలించడంవల్ల ఆటోలు అదుపు తప్పుతున్నాయి. ఆటో కెపాసిటీ ఐదునుంచి ఎనిమిది మంది మాత్రమే కాగా అంతకు మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కిస్తున్నా రు. కూలీలను తీసుకువెళ్లే ఆటోలలో ఆటోలోపల, పైన, ఆటో చుట్టూ నిలబడడం దాదాపు 20 నుంచి 25 మంది వరకు ప్రయాణికులను తరలిస్తుంటారు. దీంతో ఆటోలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. మహిళా కూలీలు నిల్చోని మరీ ప్రయాణించడం కనిపిస్తుంది. వరుస ప్రమా దాలు జరుగుతున్నా.. ప్రమాదాల కారణాలు అధికారులకు తెలిసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది.

# సీసీ కెమెరా పై అవగాహన సదస్సు



తుంగతుర్తి నవంబర్ 28.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు సీఐ మరియు ఎస్సై రుద్ర క్రాంతికుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరా అవగాహన సదస్సుపై తుంగతుర్తి పట్టణంలోని వ్యాపారుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. ఈరోజుల్లో అడుగడుగునా దొంగల బెడద



ఎక్కువ అవుతున్నందున సందర్భంగా ప్రతి వ్యాపారికూడా సీసీ కెమెరాలు అ మర్చుకోవాలని సీసీ కెమెరాల పైన అవగాహన కల్పించారు. దొంగఎక్కడో ఉండరు మన చుట్టూ మన సమక్షంలోనే ఉంటారని జాగ్రత్తపడాలని లేనియెడల మోసపోతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వ్యాపారులు ఇతరులు పాల్గొన్నారు.

# త్రిబులార్ భూ నిర్వాసితుల ధర్నా..



చౌటుప్పల్ :చౌటుప్పల్ మండల కేంద్రంలో త్రిబులార్ 3జి నోటిఫికెషన్ భూ నిర్వసితుల సమావేశాన్ని రైతులు బహిష్కరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. త్రిబులార్ అలైన్మెంట్ మార్చాలని నినాదం చేస్తూ భూసేకరణకు ఒప్పుకోమని నార్త్ సైడ్ త్రిపల్ ఆర్ అలైన్మెంట్ నీ ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్ల కి పరిమితం చేశారని అన్నారు. దీని వలన చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండు మూడు భాగాలుగా విడిపో తున్నవని అన్నారు. 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపా లిటీ విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మున్సిపాలిటీలోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా రూ.2-5 కోట్లు, హెచ్ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా రూ.20 వేలు ఉండగా. ప్రభుత్వం మాత్రం నష్టపరిహారము ఎకరాకి రూ.20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండిఏ ప్లాట్లలో గజానికి రూ.5-6 వేలు వరకే ఇస్తా మంటున్నారని వాపోయారు. గతంలో తమ భూము లను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం,విద్యుత్ స్తంభా ల కోసం మరియు నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పు డు ట్రిపులర్ వలన ఉన్న కాస్త భూమి కోల్పోతున్నామని తెలిపారు. దీనివలన రైతులు బిచ్చగాళ్ళు అయిపోయే పరిస్థితి వచ్చిందని వాపోయారు. సౌత్ సైడు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు చేస్తున్నట్లుగా నార్త్ సైడ్ అలైన్మెంట్ ని కూడా శాస్త్రీయబద్ధంగా 40 కిలోమీటర్లుకి మార్చాలని లేదా బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తూ జీవనోపాధి కల్పించాలని చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ కుమార్ ని,చౌటుప్పల తాసిల్దార్ నీ కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి పెద్దేటి బుచ్చిరెడ్డి బిజెపి మండల నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, సంత గళ్ళ మల్లేష్ గౌడ్ వందలాది భూ నిర్వాసితులు, ప్లాట్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# జలసేద్యం.. ఆరోగ్య భాగ్యం



మిర్యాలగూడ: అతనో సాధారణ రైతు కుటుంబంలో జన్మించాడు. డిగ్రీ వరకు చదివినప్పటికీ వ్యవసాయంపై మక్కువతో తమకున్న భూమిలో పలు రకాల పంటలు సాగిస్తున్నాడు. అందరిలా కాకుండా.. వినూత్నంగా, ఆరోగ్యకరంగా ఆకుకూరలు పండించాలని సంకల్పించి.. ఇది వరకే సాగు చేస్తున్న వారి సలహాలతో జలసేద్యాన్ని ప్రారంభించాడు. ఇటీవలే పంట వినియోగానికి సైతం వచ్చింది. జలసేద్యం కోసం మిర్యాలగూడలోని బైపాస్ రహదారి పక్కన పది గుంటల స్థలంలో సుమారు రూ.50లక్షల వ్యయంతో ప్రత్యేకంగా పాలీ హౌస్ ఏర్పాటు చేశాను. వీటి ప్రత్యేకత ఏంటంటే కాలమేదైనా వాతావరణం మారకుండా చూసుకుంటాయి. దీంట్లో భాగంగా తొలుత ఆకుకూరల విత్తనాలను చిన్న చిన్న ట్రేలలో కోకోపిట్(కొబ్బరి పీచు పొడి)లో 15 రోజుల పాటు ఉంచుతాం. అనంతరం ఆ మొక్కలను పైపు ఛాంబర్లలోకి మార్చుతాం. ఇందులో ఎటువంటి మట్టి, కోకోపిట్ ఉండదు. వీటికి పైపుల ద్వారానే కావాల్సిన పోషకాలు అందిస్తాం. మొత్తం మూసి ఉంచడం వల్ల ఎటువంటి పురుగులు, దోమలు లోపలికి రావు. మరీ అవసరమైతే వేప నూనె మాత్రం కొడతాం. నిరంతరం 30డిగ్రీల సెల్సియస్ లోపు ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాం. సాధారణ పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో అధిక శాతం వృథాగా పోతుంది. జలసేద్య పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో ఎటువంటి వృథా ఉండక పోగా.. కాడలు సైతం తినొచ్చు. ఆరోగ్యంతో పాటు రుచిలో ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం పాలకూర, తోటకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, చెర్రీ టమాట వంటి పంటలు సాగు చేస్తున్నాం. నా పేరు పడిగపాటి వెంకట్‌రెడ్డి. మాది దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామం. నాకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టం.

దీంతో కొన్నేళ్లుగా వ్యవసాయంలో వినూత్న పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నాను. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆకుకూరలు అందించాలనే లక్ష్యంతో అన్వేషిస్తుండగా.. యూట్యూబ్‌లో హన్మకొండకు చెందిన రవికిరణ్‌రెడ్డి వీడియోలు చూసి వారి సలహాలతో జలసేద్య పద్ధతిలో

ఆకుకూరలు సాగు చేయడం ప్రారంభించాను. ప్రస్తుతం మేము ఇటీవలే ప్రారంభించిన హోటల్ విహార్‌లో ఈ ఆకుకూరలు, కూరగాయలు వినియోగిస్తున్నాం. దీంతో పాటు ఇక్కడికి వచ్చిన వినియోగదారులకు సైతం ఆకుకూరలు విక్రయిస్తున్నాం. ప్రతి 25 రోజులకోసారి పంట వస్తుంది. త్వరలోనే ఆన్‌లైన్‌లో విక్రయాలు ప్రారంభించి.. డోర్ డెలివరీ సైతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

# కులాంతరాలు లేని సమాజానికై ముందుకు సాగుదాం

నల్గొండ :మనిషిని మనిషి ఇష్టపడి కలిసి జీవిస్తామనే చేసుకున్న ఒప్పందమే పెళ్లి అని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదవూర మండలం దళిత సామాజిక వర్గానికి చెందిన హరి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం బిసి సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరి ల వివాహం చేయడం జరిగింది. వీరిద్దరు పరస్పరం ఇష్టపడి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘాన్ని ఆశ్రయించడంతో ఆదర్శ వివాహం చేయడం జరిగింది. ఈ కులాంతర వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరి నరేష్ మాట్లాడుతూ పెళ్లి అనే బంధం ఈ సమాజాన్ని ముంధుకు తీసుకుపోయే విధంగా ఉండాలని,సమాజానికి ప్రాథమిక మెట్టు కుటుంబం అన్నారు. వివాహ బంధాలను కు..లంతో ముడిపెట్టి మానవ సంబంధాలలో అంతరాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి కులాంతర వివాహాల ద్వారానే కుల నిర్మూలన జరిగి సమసమానత్వం సాధ్యమైతుందని



బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేసారు. భారతదేశం లో కులం అన్ని రంగాలలో పట్టిపీడిస్తుందని వారన్నారు. మనువాదులు సృష్టించిన నిచ్చనమెట్ల కుల వ్యవస్థే ఈ దేశంలో పెద్ద జబ్బును సృష్టించిందన్నారు. ఈ దేశంలో వివాహాలు ఆర్థికంతో ముడిపడి ఉన్నాయని వాటికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు.

# కొలువుల గ్రంథాలయం

సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకేంద్ర గ్రంథాలయం కొలువులకు నిలయంగా మారింది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అభ్యర్థులు వచ్చి చదువుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారు. 400 మందికిపై సభ్యత్వాలు పొందగా.. రోజూ 300 పైగా యువకులు, విద్యార్థులు వస్తుంటారు. విశాలమైన గదు లతోపాటు, అన్ని రకాల వసతులు, వివిధ దినపత్రికలను అధికారులు సమ కూర్చుతున్నారు. ఈ గ్రంథాలయంలో 28 వేలకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవడం విశేషం. సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్న వారిలో ఇటీవల వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో 25 మంది ఉద్యోగాలు సాధించారు. కొంతమంది మహిళలకు వివాహాలు జరిగినా భర్తల ప్రోత్సాహంతో రోజూ వచ్చి చదువుకొని తమ కొలువు కలను నెరవేర్చుకున్నారు. మాది నిరుపేద కుటుంబం. పెయింటింగ్ పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. మా నాన్న మరణంతో మా కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి చేరుకుంది. క్రీడలపై మక్కువతో బీపీఈడీ, ఎంపీఈడీ పూర్తి



చేసి 2017లో డీఎస్సీ పరీక్ష రాశాను. కొన్ని మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయాను. రోజూ పది గంటలు సూర్యాపేట గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగం సాధిం చాను. సూర్యాపేట మండలం సోలిపేట విధుల్లో చేరాను. మా అక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఆమె స్ఫూర్తితో ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలనే పట్టుదలతో సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్నా. ఇక్కడ మాకు కావాల్సిన పుస్తకాలు ఉన్నాయి. వాటిని రెండు నెలలుగా చదవడంతో ఉద్యోగం వచ్చేందుకు దోహదపడింది. కోదాడ మండలం గణపవరం ఎంపీపీఎస్ పాఠశాలలో విధుల్లో చేరాను.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



జగిత్యాల పట్టణం నవంబర్29(తెలంగాణ పత్రిక)జగిత్యాల నియోజకవర్గ మాజీ ఎంపీపీలు వైస్ ఎంపీపీలు జెడ్పీటిసిలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీసీసీ సభ్యులు పట్టణ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2 కోట్ల 10 లక్షల 15 వేల రూపాయలు 278 సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం ఈ సందర్భంగాపట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ,రాజీవ్ ఆరోగ్య శ్రీ తో గుర్తింపు బడిన వైద్యం పది లక్షల రూపాయలు దాకా ఉచితంగా సేవలు పొందవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మనకు లక్ష ఖర్చు అయితే 25% మాత్రమే సహాయం లభిస్తుంది.ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచిత వైద్యం లభిస్తుంది ప్రభుత్వ ఆసుపత్రిలో లేని వైద్యం ఆరోగ్యశ్రీలో ఉచితంగా వైద్యం లభిస్తుంది ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీని వినియోగించుకోవాలి.గ్రామీణ ప్రాంత రైతాంగం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడతాం.ప్రభుత్వం రైతులను ఆదుకోవడం ప్రధాన లక్ష్యంగా భావిస్తుంది.రైతును ఆదుకోవాలని భావనతో సన్న రకాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుంది. సన్నారకలను ప్రోత్సహించడానికి 500 రూపాయల బోనస్.రేషన్ పై నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.దేశంలో ఏప్రభుత్వం2లక్షలరుణమాఫీచేయలేదు.కేవలం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే 2 లక్షల రుణమాఫీ రుణమాఫీ చేస్తుంది అని అన్నారు.75% శాతం రుణమాఫీ జరిగింది ఇంకో 25% రుణమాఫీ జరగాల్సింది వాస్తవమే రుణమాఫీ కానీ మిగిలి ఉన్న వారికి కూడా రుణమాఫీ అవుతుంది ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం.నిధుల కొరతతోనే ఆలస్యం అవుతుంది.గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంవత్సరానికి 60 వేల కోట్ల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా రుణమాఫీ చేయలేదు. మోదీ గారు మాటలే తప్ప రైతాంగానికి రుణమాఫీ చేద్దామన్న మనసు రాదు.ఆదాని అంబానీ పెద్దపెద్ద వ్యాపారస్తుల రుణాలు మాఫీ చేస్తారు కానీ రైతాంగానికి రుణమాఫీ చేయరు.పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళ సంక్షేమానికి పెద్ద పీట వేసింది.మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మహిళలను ఆడబిడ్డల సంక్షేమం ఆలోచించే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు అన్నారు.2014 ఎమ్మెల్యేగా శాసనసభలో 2019 ఎమ్మెల్సీగా శాసన మండలిలో పది సంవత్సరాలు గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం గళం విప్పిన, గల్ఫ్ కుటుంబాల సమస్యను మాట్లాడ కానీ ఆనాటి ప్రభుత్వం గల్ఫ్ సమస్యలను పట్టించుకోలేదు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతోనే దురదృష్టం నేను గెలుపొంద లేకపోయినా పార్లమెంట్ పోటీ చేసే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి సంక్షేమ బోర్డు అమలుచేయించగలరు.గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సహాయం అందిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రతి నిరుపేద కుటుంబానికి అందాల్సిన సంక్షేమ పథకాలు అందజేయడంజరుగుతుంది.

# పదవ తరగతి పరీక్షల గురించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పానుగల్ మండలం ప్రతినిధి నవంబర్ 29పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. పదో తరగతి పరీక్షల్లో గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలికింది. విద్యార్థులకు ఇక నుంచి మెమోలో గ్రేడింగ్‌కు బదులుగా మార్కులు ఉండనున్నాయి. పదో తరగతి విద్యార్థులకు ఉమ్మడి రాష్ట్రంలో 2010 నుంచి గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి విద్యార్థుల మెమోలో మార్కులకు బదులుగా గ్రేడింగ్‌ను ఇస్తున్నారు. అంటే 92 నుంచి వంద మార్కులొస్తే ఏ1 గ్రేడ్, 91 నుంచి 83 మార్కులొస్తే ఏ2 గ్రేడ్, 82 నుంచి 75 మార్కులొస్తే బీ1 గ్రేడ్, 74 నుంచి 67 మార్కులొస్తే బీ2 గ్రేడ్, 66 నుంచి 59 మార్కులొస్తే సీ1 గ్రేడ్, 58 నుంచి 51 మార్కులొస్తే సీ2 గ్రేడ్, 50 నుంచి 43 మార్కులొస్తే డీ1 గ్రేడ్, 42 నుంచి 35 మార్కులొస్తే డీ2 గ్రేడ్‌ను కేటాయిస్తారు. 34 అంతకంటే తక్కువ మార్కులొస్తే ఈ గ్రేడ్‌ను కేటాయిస్తారు. అంటే వారు ఫెయిలైనట్లుగా భావించాల్సి ఉంటుంది. పదో తరగతి విద్యార్థులకు 2010కి ముందు మార్కుల విధానమే మళ్లీ అమల్లోకి రానుంది. ప్రస్తుత విద్యాసం వత్సరం నుంచి వంద మార్కులకు పదో తరగతి పరీక్షల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సబ్జెక్టులోనూ ఇంటర్నల్ అసైన్‌మెంట్స్ పేరుతో 20 మార్కులను కలిపే విధానాన్ని ఎత్తేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసారి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 24 పేజీల బుక్‌లెట్ ఇవ్వాలనే మరో నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ మరో ఉత్తర్వును జారీ చేసింది. ఇప్పటివరకూ పదోతరగతి పబ్లిక్ పరీక్షలను ఎస్ఎస్సీ బోర్డు 80 మార్కులకు నిర్వహిస్తున్నది. ఇంటర్నల్ అసైన్‌మెంట్స్ పేరుతో పాఠశాలలే విద్యా ర్థులకు 20 మార్కులను ఇస్తాయి. ఈసారి అలాకా కుండా వంద మార్కులకు పదో తరగతి వార్షిక పరీక్షలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఇప్పటి వరకు మెయిన్ ఆన్సర్ షీట్,నాలుగు పేజీలుతో పాటు అదనంగా నాలుగు పేజీల ఆన్సర్ షీట్ ఇస్తున్న విషయం విదితమే. ఈ విద్యా సంవత్సరం వార్షిక పరీక్ష నుంచి సైన్స్ మినహా మిగతా ఐదు పరీక్షలకు 24 పేజీల ఒకే బుక్‌లెట్‌ను ఇవ్వనున్నారు. ఫిజికల్ సైన్స్, బయాల జికల్ సైన్స్ పేపర్లకు మాత్రం 12 పేజీల చొప్పున వేర్వేరుగా బుక్‌లెట్‌లను ఇవ్వనున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు–2025 నుంచే ఈ విధానం రాష్ట్రంలో అమ ల్లోకి రానుంది. ఈ మేరకు డీఈఓలు, డిప్యూటీ డీఈఓలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లకు, పదోతరగతి విద్యార్థులకు విద్యాశాఖ సమాచారాన్ని పంపింది.

# కాబ్రాస్థాన్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



## -గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29: కామారెడ్డి పట్టణంలోని శుక్రవారం 19, 04,వ వార్డు లో కాబ్రాస్థాన్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, రెండు రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు చేస్తున్నటువంటి, పొదల తొలగింపు,శుభ్రత,ఎలా ఉంది అని మున్సిపల్ అధికారులు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో, పట్టణ కౌన్సిలర్లు, అన్వర్ అహ్మద్,మెరోజ్ మెహర్ షేరు,తయాభ సుల్తానా సలీం,లడ్డు మొయినుద్దీన్,గొడుగుల శీను, ఎస్సై,పర్వేజ్,నరేష్,మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభ





- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు
- వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి
- దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగా ఈనెల 30న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాల లకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలంలోనే గ్యారెంటీలు అమలుతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా నిర్వహిస్తున్న రైతు పండగ ఉత్సవాల బహిరంగ సభకు దాదాపు లక్షమంది హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.

# జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి ఆకస్మిక తనిఖీ

జగిత్యాల,నవంబర్ 29(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ధర్మపురి లోని ఏరియా హాస్పిటల్ ను శుక్రవారం మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నెలవారీగా డెలివరీస్ జరిగిన రిజిస్టర్ ను పరిశీలించారు డెలివరీలు తక్కువగా నమోదు కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల తప్పకుండా కనీసం 50 డెలివరీలను జరిగేలాగా చూడాలని ధర్మపురి ఏరియా హాస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ రామకృష్ణ గారికి సూచించారు. పరిసర గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ హాస్పిటల్ లోనే ప్రసవం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ రామకృష్ణ , వైద్య సిబ్బంది మరియు హెల్త్ సూపర్వైజర్ ఇండి వర శ్యామ్ పాల్గొన్నారు



# రాష్ట్రస్థాయి పోటీల్లో దివ్యాంగుల ప్రతిభ

సిద్దిపేట/చిన్నకోడూరు, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక): ఇటీవల అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులో నిర్వహించిన పోటీల్లో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి దరిపల్లి లిఖిత్ క్యారం బోర్డు జూనియర్ బాలుర సింగిల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో వనపర్తి జిల్లాకు చెందిన మోహన్ క్రీడాకారునిపై రెండవ,ఒకటి సెట్లతో గెలుపొంది విజయం సాధించాడు. ఇదేపాఠశాలకుచెందినఇద్దరువిద్యార్థులనంకిషోర్‌పాటిపుట్‌బాల జూనియర్‌విబాంలో, ఎస్కె జావీద్ 100 మీటర్స్ బాలుర జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారుని లిఖిత్ ని, క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపల్ పోషవేని సతీష్ కుమార్, సన్మానించారు. విరిని ప్రోత్సహించిన ఫిజికల్



డైరెక్టర్ గుండి ప్రవీణ్ గారిని ఉపాధ్యాయ బృందం డిడబ్ల్యూ ఆఫీసర్ శారద, గ్రామస్తులు, విద్యార్థులు, ప్రత్యేకంగా వారిని అభినందించారు.

# ఆర్ ఐ డి రాణి ఇందిరా దేవి స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





తెలంగాణ పత్రిక: కొల్లాపూర్ ప్రతినిధి నవంబర్ 29 కొల్లాపూర్ నియోజకవర్గానికి %=ఆ%(రాణి ఇందిరా దేవి)స్కూల్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా కుడికిళ్ల గ్రామంలో మై హోమ్ అధినేత రామేశ్వరరావు నూతన గృహానికి విచ్చేసిన సందర్భంగా మై హోమ్ రామేశ్వరరావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి శాలువతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు

# గాయత్రి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్ అందజేత

## -సైబర్ ఫ్రాడ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహణ.
## - గాయత్రి కళాశాలలో చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్.పెద్దపల్లి జిల్లా



పతినిధి, నవంబర్–29 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ %ఆ% పీజీ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్న జి. అంజలి, ఏ.పూజిత, ఏ.రోహిత్ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే.శ్రీనివాస్ అదేవిధంగా కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోని అన్ని రంగాలలో రాణించాలని, సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో మొబైల్ ఫోన్లో జరిగే అన్ని మోసాల గురించి అదేవిధంగా అనేక యాప్ లలో బెట్టింగ్ వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేయడం జరిగింది. ఇలాంటి సైబర్క్రైమ్స్ గురించి అందరికీ తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పెద్దపల్లి,సిహెచ్ వెంకటేష్,శ్రీధర్, సంతోష్ కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి శ్రీమద్భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

## -ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.

సుల్తానాబాద్, నవంబర్–29 (తెలంగాణ పత్రిక) : పెద్దపల్లి జిల్లాస్థాయి శ్రీమద్భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఆరుగురు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రం ఎస్వీఆర్ గార్డెన్ లో గీతా జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీమత్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు స్నితిక శ్రీ మూడవ తరగతి, సంజన శ్రీ ఐదవ తరగతి, శ్రీ సాయి చరణ్ ఆరవ తరగతి, ఈ. శ్రీ నిత్య ఆరో తరగతి,ఈ. అక్షయ ఎనిమిదో తరగతి, టి. సాహిత్య తొమ్మిదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసినట్లయితే అందులోని సారాంశం జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని, సంస్కృతి,ఇతిహాస విలువలను విద్యార్థులలో పెంపొందించడానికి భగవద్గీత కంఠస్థ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్ కార్యక్రమానికి తరలి వెళ్లిన టీఆర్ఎస్ నాయకులు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 29 మండల కేంద్రం నుంచి మండల బీ ఆర్ఎస్ నాయకులు శుక్రవారం దీక్ష దివస్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి సంస్మరించుకొని నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం మండల యూత్ ప్రెసిడెంట్ అంజి , ఉప సర్పంచ్ లక్ష్మణ్ మండల యువ నాయకులు తమ్మలి రాజు , నరేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# సిసి రోడ్డు, డ్రైనేజీ కి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట నియోజక వర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ్ అన్నారు. శుక్రవారం రోజున 64వ డివిజన్ మడికొండ గ్రామంలో వేణుగోపాల స్వామి గుడి దగ్గరికి నుంచి పోచమ్మగుడి వరకు సుమారు రూ. 37.50లక్షలతో అంతర్గత రోడ్డు ని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశల వారిగా అన్ని వార్డులలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని



రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పరిష్కారం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధిక రెడ్డి, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ పైడిపాల రవిచందర్, మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాసరెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కుర్ర మోహన్, మహిళ మండల అధ్యక్షురాలు నీలం రజిని నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ఆసుపత్రిలో రోగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి**
**-పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-29 (తెలంగాణ పత్రిక): వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి లోకి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, కంటి శస్త్ర చికిత్సల థియేటర్, ల్యాబ్, జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్, డెంటిస్ట్ విభాగం, ఫిజియో థెరపీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆస్పత్రి ఎంట్రన్స్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఫిజియోథెరపీ క్రింద ప్రతి రోజు 15 రోగులకు చికిత్స అందిస్తున్నామని, ఈ సంఖ్య రెట్టింపు చేసే దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థోపెడిక్, ఆపరేషన్లు జరిగిన రోగులకు అవసరమైన ఫిజియోథెరపీ మన వద్ద జరిగే విధంగా చూడాలని, ఫిజియోథెరపీ ఆర్థోపెడిక్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2 నుంచి టాస్క్ సెంటర్ లో టెక్నికల్ ట్రైనింగ్ బ్యాచ్

**-జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష**
**- డిగ్రీ/బీటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు టాస్క్ ట్రైనింగ్ ని సద్వినియోగం చేసుకోవాలి**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-29 (తెలంగాణ పత్రిక): జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు డిసెంబర్ 2 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్ లో క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు %డ% అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించినలాభాపేక్షలేని సంస్థ టాస్క్.పెద్దపల్లి రీజినల్ సెంటర్ లో డిసెంబర్ 2 నుండి బ్యాచ్ డిగ్రీ/బీటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు.టాస్క్ ద్వారా 10 రోజులు సాఫ్ట్ స్కిల్స్, ప్రోగ్రామింగ్ స్కిల్స్ పై శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని టాస్క్ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - టాస్క్ పెద్దపల్లి (పాత జాగృతి మండలసమాఖ్య భవనం) 91821170789395113738 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# పొగ మంచులో ప్రయాణం ప్రమాదకరం, యాక్సిడెంట్లు జరిగే అవకాశం కలదు, పరిమితవేగంతో ప్రాణాలకు రక్షణ



**-జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్**

సంగారెడ్డి జిల్లా బ్యూరో నవంబర్. 29 (తెలంగాణ పత్రిక ) శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరి, పొగమంచు దట్టంగా కమ్మేస్తుంటుందని, రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితులు ఏర్పడతాయని, ఈ సమయంలోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వాహనాల నుంచి వెలుపడే పొగ కారణంగా మంచు మరింత దట్టంగా కమ్ముకొని ఉదయం 8 గంటలైన రోడ్డు సరిగ్గా కనిపించకపోవడం వలన ఈ సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుందన్నారు. వాహానానికి లైట్లు వేసుకున్నా.. కొంత దూరంలో ఉన్న వాహానాలు కూడా దగ్గరకు వచ్చే వరకు కనిపించవని, వేగంగా ప్రయాణం చేస్తే యాక్సిడెంట్లు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. వాహనదారులు పరిమిత వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాలు జరగకుండా నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. అధిక వేగంలో ఉన్న వాహనం సడన్ బ్రేక్ వేయడం వల్ల బోల్తా పడడం, ఇతర వాహానాలను ఢీకొట్టడం జరుగుతుందని, వాహనదారులు తక్కువ స్పీడ్‌లో ఉంటే ఎదురుగా వచ్చే వాహానాన్ని గుర్తించి, ప్రమాదం జరగకుండా జాగ్రత్త పడడానికి అవకాశం ఉంటుదన్నారు. అందుకే చలికాలంలో డ్రైవింగ్ చేసేప్పుడు వాహానాల హెడ్‌లైట్లు, ఇండికేటర్లు వేసుకోవాడం శ్రేయస్కరం, అత్యవసరమైతే తప్ప, ప్రయాణాలు చేయకూడదని, పొగ మంచులో ప్రయాణాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా రైతులు వరి ధాన్యం కుప్పలు రోడ్ల పై ఆరబెట్టకూడదు. రోడ్లపై రైతులు ధాన్యం కుప్పలు ఆరబోయడం ప్రమాదాలకు దారి తీస్తుందని, ధాన్యం కుప్పలు రోడ్లపై ఆరబోయడం వల్ల ఒకే దారిలో ఎదురెదురుగా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. రాత్రి పూట దారి వెంట అజాగ్రత్తగా ప్రయాణిస్తే ప్రమాదాలు తప్పవని వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అని తెలిపారు. ధాన్యం కుప్పల కారణంగా ప్రమాదాలు జరిగితే సంబందిత రైతులపై కేసులు నమోదు చేస్తామని సూచించారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణాలు పోతుంటే ఆ నష్టం పూడ్చలేనిదని రైతులు గుర్తుంచుకోవాలన్నారు. కావున రైతులు ఆలోచించి ధాన్యం కుప్పలను రహదారులపై పోయకుండా ధాన్యం ఆరబెట్టేందుకు కల్లాలను లేదా ఇతర ప్రత్యామ్నయ మార్గాలను ఎంచుకోవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ రైతులకు సూచించారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్







జగిత్యాల,నవంబర్ 29(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) శుక్రవారం రోజున కథలాపూర్ మండలం కేంద్రంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు.ల్యాబ్ కంప్యూటర్లు, పిల్లలకు అందిస్తున్న శిక్షణ తరగతులలో అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు.నాణ్యమైన భోజనం,బియ్యం ముడి సరుకులు నాణ్యమైనవి అందించాలి.అలాగే పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు.భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ గ్రౌండ్ ఆవరణలో చెరువు మత్తడి నుండి వర్షాకాలం ఎక్కువగా నీరు వచ్చి గ్రౌండ్లో స్టోరేజ్ అవుతుందని పిల్లలకు ఇబ్బందిగా ఉంది.అని అలాగే హస్టల్ కి వెళ్లే దారిలో ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ల గా కలెక్టర్ వెంటనే కావలిసిన మరమత్తులు ఐ మ్యాక్స్ లేట్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు పాఠశాల నిర్వహణలో కాని,భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ వెంట,ఆర్డీవో,జివాకర్ రెడ్డి, ఎమ్మార్వో,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నిజాంబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ ప్రారంభం





నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29బీఆర్ఎస్ అధినేతకేసీఆర్ తెలంగాణ సాధన కోసం ప్రారంభించిన నిరాహార దీక్షకు గుర్తుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలోశుక్రవారం దీక్షా దివస్ ను నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారిజీవన్,ముందుగావినాయక్నగర్లోఅమరవీరులస్తూపానికిదీ క్షాదస్త్రాద్దిఫారూఖ్ హుస్సేన్, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యేవేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేశ్ గుప్తా, జడ్పీ మాజీ చైర్మన్ దాదన్న గారివిఠల్ రావు, సీనియర్ నాయకులురాంకిషన్ రావు తదితరులు నివాళు లుఅర్పించారు.పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా ధర్పల్లి మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ తదితరులు రక్తదానం చేశారు.

# దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్నబి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్





నవంబర్, 29గద్వాల్ తెలంగాణ పత్రికఅలంపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు విజయుడుజోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ చరిత్ర లో చిరస్మరణీయ రోజు సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందిఈ కార్యక్రమంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా తెలంగాణ జెండా ఆవిష్కరణ, అనంతరం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం, అలాగే అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తూ తెలంగాణ తల్లి గ్రహానికి పూలమాల వేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందరూలిత కార్యక్రమం లోఅనేక మంది ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు తెలంగాణ ఆంధ్ర కలిసి ఉన్నప్పుడు నిధులు నియామకాలు విషయంలో తెలంగాణ ప్రజలకు ఆంధ్ర పాలకులు అన్యాయం చేసారని, తెలంగాణ ప్రజలు నిరంతరం వలస బాట పట్టారని అందుకే మన తెలంగాణ ముద్దు బిడ్డ కెసిఆర్ అనేక దీక్షలునిరాహార దీక్షలు నిర్వహిస్తూ ఆంధ్ర పాలకులతో పోరాటం చేశారు, అలాగే అనేకమంది విద్యార్థుల బలిదానం తో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము తెచ్చుకున్నామని,, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంకు తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తే ఊరుకోమని తెలంగాణ ప్రజల కోసం ప్రజా శ్రేయస్సు కోసం పోరాటాలు తప్పవని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర,జిల్లా , మండల,గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు





**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. జ్యోతి**

కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 29,తెలంగాణ పత్రిక: సిపిఎం కరీంనగర్ జిల్లా10వ సభల సందర్భంగా ఈరోజు స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి కోతిరాంపూర్ లోని సిపిఎం కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వర్ణ వెంకటరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ సభకు జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. జ్యోతి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిరంకుశంగా వ్యవహరిస్తుందని, కులాల మధ్య మతాల మధ్య వైశాల్యాలు సృష్టిస్తూ మత కల్లోలాలకు దారితీస్తుందని అన్నారు. దేశంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటాయని దీనికి ప్రధాన కారణం అన్నింటిని జిఎస్టి లోకి తీసుకొచ్చి పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ లోకి తీసుకురాకుండా రోజురోజుకు పెంచుతున్నారని దీని మూలంగా రవాణా రంగంపై ప్రభావం పడి నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ధర్మం కోసం అని సూక్తులు చెప్పే బిజెపి దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ఎద్దేవా చేశారు. బేటి బచావో, బేటి పడావో అంటూనే భారతదేశానికి బంగారు పథకాలు అందించిన మహిళ రెజ్లర్లను బిజెపి ఎంపీ బ్రిడ్జిభూషన్ సింగ్ లైంగికంగా వేధించి, అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించిన నీచ చరిత్ర బిజెపి ప్రభుత్వానిదని అన్నారు. రైతుల ఉద్యమానికి తలొగ్గిన నరేంద్ర మోడీ మీడియా ముందు కన్నీరు కార్చి లిఖితపూర్వకంగా హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్పొరేట్ కంపెనీలక యాజమాన్యాలకు ఊడిగం చేసే విధంగా కొత్తగా నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చారని వీటిని రద్దు చేయకపోతే సిపిఎం అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో 10 ఏళ్ల టిఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి చేతులు దులుపుకున్నారని, ప్రయాణికులకు తగిన విధంగా బస్సులు పెంచాలని, రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు గ్యాస్ బండపై 500 సబ్సిడీ ఇస్తామని, మహిళలకు నెలకు 2500/-రూపాయలు ఇస్తామని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే ప్రజలను కలుసమీక్షించుకొని రానున్న మూడు సంవత్సరాలకు భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించే విధంగా మహాసభ తీర్మానాలు చేస్తుందని ప్రజా సమస్యలపై రానున్న మూడు సంవత్సరాలలో పోరాటం చేసే విధంగా మహాసభ తోడ్పడుతుందని అన్నారు. ఈనెల 29, 30 తేదీలలో మహాసభలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జే.వెంకటేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుంద రెడ్డి, గుడికందుల సత్యం,జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్, సుంకరి సంపత్,ఎడ్ల రమేష్,శీలం అశోక్, వెలమారెడ్డి రాజిరెడ్డి, జి.రాజేషం,నరేష్ పటేల్,మక్కపల్లి పూజ, నాయకులు పున్నం రవి, సిహెచ్ భద్రయ్య,గుండేటి వాసుదేవ్,వడ్ల రాజు,మాతంగి శంకర్,రాయికంటి శ్రీనివాస్, శ్రీరాముల నారాయణ,కనకం దుర్గాప్రసాద్,పుల్లెల మల్లయ్య,గాజుల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో మాలసింహగర్జన సభ



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29 నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మాల మహానాడు సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ %డ% చైర్మన్ గైని గంగారం మాట్లాడుతూ... డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలసింహ గర్జన సభకు ఆర్మూర్ రూరల్ నియోజకవర్గంలో సర్వం సిద్ధమని దాదాపు రెండు వందల బస్సులు,మూడు వందల కార్లతో ఆదివారం ఉదయం ఏడు గంటల బయలుదేరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి జిల్లా కో- కన్వీనర్ నీరడి లక్ష్మణ్,కామారెడ్డి జిల్లా చైర్మన్ బంగారు సాయిలు, భీమావు గైక్వాడ్,జిల్లా మాల మహానాడు అధ్యక్షులు నక్కి విజయకుమార్,కార్యదర్శి సిద్ధం రాజేందర్, ఉపాధ్యక్షులు నక్కీ ప్రభంజన్,కో-కన్వీనర్ కేశ్ పల్లి రవి,రామ్ చందర్ గైక్వాడ్,అనంత్,నల్ల బాలాజీ, నగర అధ్యక్షులు నక్కి చంద్రశేఖర్,టి.రాజు,అశోక్ పాల్గొన్నారు.

# గంగపుత్రులకు అండగా ఉంటాం



జగిత్యాల పట్టణం నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) మత్స్యకారులకు 100% సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యం లో జగిత్యాల పట్టణ కండ్లపల్లిచెరువు వద్ద హాజరై 1 లక్ష 35 వేల చేప పిల్లలను వదిలిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి గంగపుత్ర సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు,యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి



### -మహిళల రక్షణ కొరకే షీ టీం,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు
### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల,నవంబర్ 29(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.శుక్రవారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో షీటీం,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం,తెలంగాణ మహిళ రక్షణ విభాగం చే నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఎస్పి అవిష్కరించారు.ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ.మహిళలు బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడంజరుగుతోందనిప్రధానంగామహిళలు,బాలికలు,అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని. ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న,అలాగే ర్యాగింగ్ లాంటివాటికి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థును లు, బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనాఆకతయులుమహిళలను,యువతులనువేధింపులకుగురిచేస్తేకఠినచర్యలుతప్పవనిహెచ్చరించారు.ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయి అని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఎస్సైలు గీత, శ్వేత పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయండి: విద్యార్థి సంఘాల నాయకులు...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29 వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రేపు జరిగే ప్రభుత్వ పాఠశాల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామ్, పీడీఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బి.రఘురామ్, జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్ తో 51 మంది విద్యార్థులు చనిపోయారని తెలిపారు. ముఖ్యంగా గురుకుల, కేజీవిపి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని అన్నారు.నాణ్యమైన పోషక ఆహారం పెట్టడటం లేదని, సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని పేర్కొన్నారు.ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని మండిపడ్డారు. ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్రేషియా ప్రకటించి ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించే బంద్ కి విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేష్, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు నరేందర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కుషాల్, పీడీఎస్యూ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్, పీడీఎస్యూ జిల్లా నాయకులు మనోజ్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో విద్యా నిలయాలు





### -దృష్టి సారించని అధికారులు ప్రజాప్రతినిధులు!
### -అధికారులనిర్లక్ష్యంపేద విద్యార్థులకు శాపం!
### -పేద విద్యార్థులు అంటే అంత అలుసా?
### -మండిపడ్డ డిబీఎఫ్, నేతలు చుంచు రాజేందర్,మాదాసి సురేష్!
### -వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్!

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29(తెలంగాణ పత్రిక)ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ లు అనేక సమస్యల వలయంలో చిక్కుకున్నాయని దీనిపై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించడం లేదని,పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యాలయాలలో కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించడం లేదని, పేద విద్యార్థులు అంటే అంత అలుసా? అని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్, జడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్ తో పాటు అంబేద్కర్ జంక్షన్ దగ్గరలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) ఆధ్వర్యంలో పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలలో టాయిలెట్స్, బాత్రూమ్స్ అపరిశుభ్రంగా ఉండి దుర్వాసన వస్తుందని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టాయిలెట్స్ స్నానపు గదులు లేవని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత కోరవడిందని, గదుల పైకప్పులు పెచ్చులూడుతున్నాయని, పురుగులు మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్ అందించడం లేదని విద్యార్థులు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం చుంచు రాజేందర్, మాదాసి సురేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు, మౌలిక సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యం పేద విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు.అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో,ఉపాధ్యాయులతో భారత రాజ్యాంగ పిఠికపై ప్రతిజ్ఞ చేయించారు.శనివారం విద్యా కమిషన్ హనుమకొండలో పర్యటిస్తున్న సందర్భంగా సమస్యలపై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డిఎస్పి జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్,డిబిఎఫ్ నాయకులు రాజు,మల్లేషం,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులకు ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 29 భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఆదివాసుల హక్కుల కోసం మాసబ్ ట్యాంక్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన సందర్భంగా బీజేపీ బీజేవైఎం నాయకులను ధర్నాకు వెళ్ళనీయకుండా ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులుకార్యక్రమం పీ తుకారాం , ముత్యాల గణేష్ మాణిక్ సంగమేశ్ , కాజా మియా , మాజీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సందీప్ గౌడ్ రాము శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# పార్వతి భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో సహస్ర లింగార్చన

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 29 హుజూర్నగర్ పట్టణంలోని శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నేడు సహస్ర లింగార్చన, లక్ష బిల్వార్చన పూజ అత్యంత వైభవముగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.



# నార్కొటిక్స్, ఎయిడ్స్ నియంత్రణలో యువత పాత్ర కీలకం...





### -గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా.రామ్ మోహన్ రెడ్డి..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29నార్కొటిక్స్,ఎయిడ్స్ నియంత్రణలో యువత పాత్ర కీలకం అని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా:రామ్మోహన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలోశుక్రవారంఎన్ఎస్ఎస్ఆధ్వర్యంలోయువతలోమాదద్వ్యాల దుర్వనియోగం,నివారణఅనేఅంశంపైఅవగాహనకార్యక్రమంనిర్వసం దర్భంగాతెలంగాణయాంటీనార్కొటిక్స్బ్యూరోవారురూపొందించినగోడ పతునుఅవిష్కరించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా:రామ్మోహన్ండ్డిమాట్లాడుతూ..నార్కొటిక్స్వల్లకలిగేఅనర్ధాలనువివరిస్తూవిద్యార్థులుడ%జ%బారిన పడకుండా ఉండాలని సూచించారు.నార్కొటిక్స్ రహిత సమాజంగా మార్చడానికి విద్యార్థులు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎవరైనా డ్రగ్స్ సేవించిన లేదా అమ్మిన టోల్ ఫ్రీ నంబర్ 1908కు సమాచారం అందించాలని అన్నారు. సమాచారం అందించిన వివరాలు గోప్యంగా ఉంతుతారని తెలిపారు. సమాజంలో మరోక అనర్ధమైన ఎయిడ్స్ గురించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా:అబ్దుల్ రఫిక్ మాట్లాడుదూ ఎయిడ్స్ నివారణకు విద్యార్థులందరూ స్వీయ అవగాహనతో పాటు సమాజాన్ని చైతన్య పరచాలని తెలిపారు.సరైన మార్గంలో జీవించడం ద్వారా ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు.అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులతో దుబ్బకాలనీలోని వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.జే.గంగాధర్,డా:దండు స్వామి,డా:అజయ్,గంగాధర్, రాజేశ్వర్, సంపత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా:వెంకటరమణ,సుధాకర్ రావు, నాగజ్యోతి,నరేష్ కుమార్, దస్తప్ప,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ అభివృద్ధి ధ్యేయం

### -వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక) పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి యే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం 10వ డివిజన్ కాపు వాడలో రూ. 30 లక్షలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దశల వారిగా అన్ని వార్డులలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పరిష్కరం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు శోభన బోయిన కుమార్ యాదవ్, మాడిశెట్టి సతీష్, హరిసింగ్, రాజు, షేక్ యాకుబ్, నసీర్, అజార్, మోహిని అలీ, గంద్రాతి సారయ్య, రాజు,అడప యాదగిరి, లవ కుమార్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాల నుండి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో సుదర్శన హెూమం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29: లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో నాలుగు జిల్లా నుండి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో సుదర్శన హెూమాన్ని నిర్వహించారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ లో స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం సుదర్శన హెూమ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల, మెదక్ జిల్లాలలో నుండి వచ్చిన భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆలయ ఈవో శ్రీధర్ రావు తెలిపారు. హెూమ అనంతరం వారికి తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# డ్రంకన్ డ్రైవ్ కేసులో ఆటోడ్రైవర్‌కు జైలుశిక్ష

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29 మద్యం సేవించి ఆటో నడిపినందుకు ఆటోడ్రైవర్‌కు రెండురోజుల జైలుశిక్ష పడింది. ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన నసీరుద్దీన్ మద్యం సేవించి ఆటో నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. అతడిని శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలుశిక్ష విధించారు.



# రాష్ట్రస్థాయి అథ్లెటిక పోటీలకు బోధన్ విద్యార్థుల ఎంపిక...!

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29 డిసెంబర్ ఒకటో తేదీన జరిగే ఆథ్లెటిక్ రాష్ట్రస్థాయి పోటీలకు బోధన్ విద్యార్థులు ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ రాష్ట్ర స్థాయి కిడ్స్ చాంపియన్ షిప్ పోటీలు ఇటీవల నిర్వహించడం జరిగింది. అండర్ 8,10,12 సంవత్సరాల బాలబాలికల విభాగంలో నిర్వహించిన పోటీలో బోధన్ నుండి అండర్ 12 విభాగంలో 600 పరుగు పందెంలో సాత్విక్ ప్రతిభ కనబరిచాడు. అండర్ 12 విభాగంలో షార్ట్ పుట్ లో అంకిత్ గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఫిట్నెస్ అండ్ అథ్లెటిక్ క్లబ్ నుండి ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలను డిసెంబర్ 1వ తేదీన మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# ఇస్కాన్ ప్రతినిధి అరెస్టును నిరసిస్తూ ధర్నా

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29 బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రతినిధి చిన్మయి కృష్ణదాస్ ప్రభును అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నగరంలో ఇస్కాన్ సభ్యులు శుక్రవారం ధర్నా చేపట్టారు. కృష్ణ దాస్‌ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇస్కాన్ మతతత్వ సంస్థ కాదని మానవత్వ సంస్థ అన్నారు. లోక కళ్యాణం కోసం పని చేసే సంస్థను నిషేధించాలని బంగ్లా ప్రభుత్వం అనుకోవడం సిగ్గుచేటని నినాదాలు చేశారు. దైవ భక్తులను అక్రమ కేసులతో అరెస్ట్ చేయడానికి వారు ఖండించారు.



# జూనియర్ కళాశాల అధ్యాపకుడు గుండెపోటుతో మృతి

కోటగిరి, నవంబర్29 (తెలంగాణ పత్రిక) :కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జ్వాలజి అధ్యాపకుడు గోవర్ధనగిరి తరగతి గదిలో పాటలను బోధించేటప్పుడు గుండెపోటు రావడంతో కళాశాల సిబ్బంది స్థానిక ఆసుపత్రికి తరలించగా అతనికి డాక్టర్ పరీక్షించి మరణించినట్లు వైద్యులు తెలిపారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.



## సంక్షేమ పథకాలపై కళాకారులు విస్తృత ప్రచారం



**- సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**
**- ఎంపీడీవో బాణాల శ్రీనివాస్**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 29 తెలంగాణ సాంస్కృతిక సారధి వేముల శ్రవణ్ టీం లీడర్ ఆధ్వర్యంలోప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలంలోని శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు మండల ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ వారి ఆదేశాల మేరకు కళాకారుడు ఈ కార్యక్రమం చేపట్టారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం నుండి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కళాకారులు కళా ప్రదర్శన నిర్వహించారు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మఠంపల్లి మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గుర్తు చేశారు. ఈ ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని బక్కమంతులగూడెం, చౌటపల్లి, మఠంపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కార్యదర్శిలు ప్రజలు కళాకారులు తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ వేముల శ్రవణ్,గంట బిక్షపతి, నాగలక్ష్మి, రాములు, ప్రియాంక ప్రియదర్శిని, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మళీ దొడ్డిదారిలో బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ ప్రయత్నం...

**-తెలంగాణ నిరుద్యోగ రక్షణ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు: మహిపాల్ యాదవ్...**



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బ్యాక్ లాగ్ ఉద్యోగులను భర్తీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రెండు నెలల కింద ప్రభుత్వం దృష్టికి ఈ సమాచారాన్ని తీసుకెళ్లినట్లు దానితో నామమాత్రంగా ఆపివేసి అందరు మర్చిపోయారని అనుకొని మళ్లీ తొందర్లో నిరుద్యోగులకి అన్యాయం చేయడానికి బ్యాక్ లాగ్ ఉద్యోగాలను అక్రమంగా అడ్డదారిలో భర్తీకి సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నదని ఈ భర్తీని ఆపకపోతే నేను నిరుద్యోగుల తరపున పోరాటం చేయడానికి ఎంత దూరమైనా వెళ్తానని రాష్ట్ర నిరుద్యోగ రక్షణ జెఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మహిపాల్ యాదవ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాదు గడ్డలో కూడా దొడ్డి దారిన బ్యాక్ లాక్ అభ్యర్థులు ఉన్నట్టు మా దృష్టికి వచ్చిందని, ఇప్పటికైనా విరమించుకోకపోతే మీ వివరాలు కూడా సేకరించి అక్రమంగా బ్యాక్ లాగ్ పోస్టులో ఎక్కుతున్న అభ్యర్థుల పై కూడా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.నిజామాబాదు తో పాటు మీగత జిల్లాలో కూడా ఈ ప్రయత్నం పై పోరాటానికి నేను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.. గుట్టు చప్పుడు కాకుండా జిల్లాలలో మున్సిపల్, ఇరిగేషన్, రెవిన్యూ తదితర శాఖలలో బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ జరుగుతున్నాయని,. దీనివల్ల నిరుద్యోగ యువకులకు తీరని నష్టం చేకూరుతుందని గతంలో కూడా నిర్మల్ మున్సిపల్ లో ఏకంగా 44 పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. దీనికి ఎంక్వయిరీ కమిటీ అధికారికగా ఆర్డిఓ ని నియమించారు అయినా కూడా 44 ఉద్యోగాలలో జరిగిన అవకతవకల గురించి 2058 పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వలేదు, 44 ఉద్యోగాలను అంగట్లో వేలం వేసి అమ్ముకున్నారు వీటిలో కొన్నిటిని అమ్ముకోగా కొన్నిటిని బంధువులకి అప్పనంగా బంధుప్రీతితో కట్టబెట్టారన్నారు., ఒక్కో పోస్టుకి 16 లక్షల వారికి వసూలు చేసినట్టు తమదగ్గర సమాచారం ఉన్నదని చెప్పారు. అలాగే కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ రావు అన్న బిడ్డ బోయినుపల్లి సరితరావు తెలంగాణ జెన్కోలో ఎఈ ఎగ్జామ్ రాయకుండానే ఆమెకి ఎఈ పోస్ట్ ఇచ్చిన జెన్కో ప్రభాకర్ రావు ఆ పోస్టులో ఆమె పనిచేయకుండా ఇంట్లో ఉంటూ నెలకి 1,50,000 జీతం తీసుకుంటుందని, కేసీఆర్ ఓడిపోగానే వెంటనే వచ్చి ఉద్యోగంలో జాయిన్ అయిందని ఇన్ని రోజులు ఎక్కడ కనిపించలేదు కదా అని పక్కనే ఉన్న ఉద్యోగులు అసలు ఈమె ఎప్పుడు ఎగ్జామ్ రాసింది ఎప్పుడు రిక్రూట్ జరిగింది ఇన్ని రోజులు ఎక్కడా కనిపియలేదు. కదా అని ఆరా తీస్తే తెలిసిన కటోరమైన నిజం వెలుగులోకి వచ్చిందన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే దొరలకి మాత్రము ఎగ్జామ్ రాయకుండా, చదువుకోకుండా, అసలు ఆమె ఇంజనీరింగ్ కూడా చేయకుండా, ఏఈ అయి నెలకి లక్షన్నర రూపాయలు ఎలా ఇస్తున్నారని మండిపడ్డారు.. నిరుద్యోగులని మోసం చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత తరపున కోరుతున్నామన్నారు. అలా ఒక్కరు కాదు ఐదుగురిని భర్తీ చేసి ఒక్కో పోస్ట్ కి 30 లక్షల వసూలు చేశారని, ఆ ఐదుగురిని జెన్కోలో 2018 ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ట్రైని స్టూడెంట్స్ గా తీసుకొని వీరిని మొదట కాంట్రాక్ట్ ఒప్పందంపై తీసుకొని నెలకి 20 వేల వేతనం చెల్లించారు. ఆ తర్వాత వారిని పర్మినెంట్ పేరుతో బీరసారాల 30 లక్షల వరకు డిమాండ్ చేసి 2019 డిసెంబర్లో పదవ తేదీన జరిగిన జెన్కో 41వ పాలకమండలి సమావేశంలో వీరిని జన్కోలో విలీనం చేసుకునే ప్రతిపాదన లేవనెత్తి దానికి ఆమోదం లభించేలా చేశారు. దాంతో 2020 మార్చ్ లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ (జెఎఒ ) వీరిని నియమిస్తూ ఉత్తర్వులు వెలబడ్డాయని,2022 మార్చ్ కల్లా వీరి రెండేళ్ల ప్రొబేషనరి పిరియడ్ ప్పూర్తి కావడంతో ఆ కొలువులు పర్మినెంట్ అయ్యాయన్నారు.. నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే కనీస అర్హత లేని వారికి శాశ్వత ఉద్యోగాలు దక్కడం జెన్కోలో చర్చనీయా అంశంగా మారిందని గత నోటిఫికేషన్ లో జరిగిన పరీక్షల్లో వీరంతా అనర్హులు అయినట్లు సమాచారం కాగా వరుస ఆరోపణల నేపథ్యంలో జెన్కో డైరెక్టర్ హెస్ఆర్ తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దొడ్డిదారిన బ్యాక్లాగ్ నియామకాలని అడ్డుకోవాలని నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని జిల్లాలలో వివిధ శాఖలలో దొడ్డి దారిన జరిగే నియామకాలను అడ్డుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ప్రమోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి స్టడీ చైర్స్ అందజేసిన జూనియర్ లెక్చరర్ కస్తాల రమేష్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 29 హుజూర్నగర్ శాఖ గ్రంధాలయంలో చదివి ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాలలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన కస్తాల రమేష్ హుజూర్నగర్ శాఖ గ్రంధాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు స్టడీ చైర్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ మాజీ చైర్మన్ సంపత్ (దళపతి)గ్రంధాలయ ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి గ్రంధాలయ సహాయకుడు మధు తదితరులు పాల్గొన్నారు.

## హుజుర్నగర్ లో డిగ్రీ కళాశాలను ఆదర్శ కళాశాలగా అభివృద్ధి చేస్తా

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 29హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ డిగ్రీ కళాశాలను ఆదర్శ డిగ్రీ కళాశాలగా రూపొందిస్తామని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.2014 కు పూర్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇక్కడి డిగ్రీ కళాశాలను తాను మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.శుక్రవారం ఉదయం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాల సిబ్బందితో ఆయా కళాశాలలకు కావాల్సిన మౌలిక సదుపాయాల విషయమై ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు,స్థానిక మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనా రవి లతో పాటు డిగ్రీ,జూనియర్ కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయిన ఈ డిగ్రీ కళాశాల గడిచిన పదేళ్ళ కాలంలో నిర్లక్ష్యానికి గురైందన్నారు.అటువంటి డిగ్రీ కళాశాల కు అన్ని హంగులతో నూతన భవనం నిర్మించి రాష్ట్రంలోనే ఆదర్శ డిగ్రీ కళాశాలగా తీర్చిదిద్దుతామన్నారు డిగ్రీ కళాశాలతో పాటు జూనియర్ కళాశాలకు కొత్త భవనాలు నిర్మించడంతో పాటు అదనపు తరగతి గదులు,ప్రాక్టికల్ ల్యాబ్ సౌకర్యం, మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆయన వెల్లడించారు.అందుకు సంబంధించిన అంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని త్వరలో మంజూరు చేయించి పనులు మొదలు పెడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారుఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని వారికి ఉన్నత విద్య అందుబాటులో ఉండే విదంగా పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో ఇక్కడి కలశాలాల నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు.



## ఇంటర్ డిగ్రీలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహుమతి ఇస్తామన్న మంత్రి ఉత్తమ్




తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 29 హుజుర్ నగర్ పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో భారీ నీటిపారుదల శాఖ మాత్యులు శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ, మరియు ఇంటర్ కాలేజీకి భవన నిర్మాణాలకు,వాకింగ్ ట్రాక్ లైబ్రరీ మరియు ల్యాబ్ సౌకర్యములకు నిధులను కేటాయిస్తామన్నారు. అదేవిధంగా ఇంటర్ మరియు డిగ్రీలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహుమతి గా ఇస్తామనీ మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా కార్తీక వనసమారాధన

**- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా కార్తీక వఇంజనీరింగ్ విద్యార్థులకు స్కాలర్షిప్ ని అందజేస్తాం**
**- ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కండే వెంకటేశ్వర్లు**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 29 మఠంపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘ కార్తీక వన సమారాధన శుక్రవారం మండలంలోని అల్లిపురం గ్రామంలో కండే వెంకటేశ్వర్లు వారి మామిడి తోటలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు పాల్గొని బీటెక్ చదివే విద్యార్థులకు హైదరాబాదులో కాచిగూడ ఆర్యవైశ్య హాస్టల్స్ లో ఉచిత సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం స్థలానికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నిర్మాణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కండె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంటర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు తమ వంతుగా స్కాలర్షిప్లు ఇప్పిస్తున్నానని రాబోయే రోజుల్లో కూడా విద్యార్థిని విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం. పరమేశ్వరునికి రుద్రాభిషేకం. పలు సాంస్కృతిక కార్యక్రమంలో ఆటపాటలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య సంఘ నాయకులు దాస నాగేశ్వరావు తోట రవి. మఠంపల్లి ఆర్యవైశ్య సంఘ నాయకులు బోగ్గవరపు రాధాకృష్ణమూర్తి కుక్కడపు కాంతారావు. వస్తేపల్లి ఆంజనేయులు. చీదేళ్ల సత్యనారాయణ వంగవీటి చిన్న రామారావు వంగవీటి వేణుగోపాలరావు . ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు కుక్కడపు సంధ్యారాణి. కొత్త శ్యామల. చేదేళ్ల స్వాతి. వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు.నసమారాధన



## పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి**
**- పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్**

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 29 పదవ తరగతిలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శుక్రవారం హుజూర్నగర్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం క్లాసులోకి వెళ్లి హాజరు రిజిస్టర్ పరిశీలించి విద్యార్థుల కనీసం సామర్థ్యాలను పరిశీలించారు ఫిజిక్స్ నందు విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల నందు ప్రతి విద్యార్థి డిస్టిక్షన్ తో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలని అన్నారు. తదుపరి కలెక్టర్ వంటగదిని పరిశీలించి వంటగది ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాలని వంట పాత్రను డిటర్జెంట్ తో శుభ్రంగా చేసుకోవాలని వంట తయారు చేయు మహిళలు చేతులను శుభ్రంగా కడుక్కొని వంట చేయాలని, వంట చేయుటకు పరిశుభ్రమైన నీటిని వాడాలని, బియ్యంలో పురుగులు ఉన్నాయో లేవో పరిశీలించిన తదుపరి మాత్రమే వంటకు ఉపయోగించాలని, బియ్యాన్ని ఎల్లప్పుడూ వెలుతురు తగిలే విధంగా నిలువ చేసుకోవాలని సూచించి బియ్యాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రి పర్యటన సభా స్థలిని పరిశీలన

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-29 (తెలంగాణ పత్రిక): శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం (పెద్ద కల్వల సబ్ స్టేషన్) వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి సభా స్థలి వద్ద వాహనాల పార్కింగ్ చేసేందుకు ఎంపిక చేసిన స్థలం పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టంగా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సభలో రుణమాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట



పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ %ం%బీ భావ్ సింగ్,ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలలో అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం కలెక్టరేట్ : పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ మరియు జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు జిల్లాలోని అందరు తాసిల్దారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం మరియు చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ల కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం మరియు చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు.జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని



గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ ఈరోజు తమ పరిధిలోడికి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో అధికారులు మరియు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో ఎవరైనా గిరిజనేతరులకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ గోవర్ధన్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 29): ఈ రోజు మధ్యాహ్నం 2:20 ని!ల సమయంలో పాత %+ఎ% మాల్ వద్ద ఆటో ఎక్కిన ప్యాసింజర్ పాత బస్టాండ్ వద్ద ఆటో దిగి 5వేల రూపాయల విలువగల వస్తువులు మర్చిపోవడం జరిగింది... కొద్ది సేపటికి ఆటో వస్తువులు గుర్తించిన ఖమ్మం నగరం బోక్కలగడ్డ ప్రాంతానికి చెందిన గోవర్ధన్ తిరిగి తనే స్వయంగా వచ్చి వస్తువులు పోయాయి అని కంగారు పడుతున్న ప్రయాణికులను గుర్తించి ఆ వస్తువులను %×చీఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ సమక్షంలో వారికి అందజేయడం జరిగింది ఆటో డ్రైవర్ల పట్ల ప్రయాణికులలో నమ్మకాన్ని విశ్వాసాన్ని కల్పించిన ఆటో డ్రైవర్ ను ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా



అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ మరియు తోటి ఆటో డ్రైవర్లు అభినందించారు...

# పోటు ప్రసాద్ మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు

## - సంతాపసభలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : ఎన్నో ప్రజా, కార్మిక, రైతు, విద్యార్థి, యువజన ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజానాయకుడిగా మరింత ఎదుగుతున్న తరుణంలో పోటు ప్రసాద్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మూడు దశాబ్దాలపాటు క్రియాశీలక రాజాకీయాల్లో కలిసి పనిచేసి ఆకస్మికంగా మృతిచెందిన పోటు ప్రసాద్ ఉద్యమ స్మృతుల్ని మిగిల్చారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర ప్రారంభానికి ముందు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరిప్రసాద్' భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాపసభలో అయన మాట్లాడారు. పార్టీ, ప్రజాసంఘాల బలోపేతంకోసం అనునిత్యం పరితపించేవాడని, పార్టీని నమ్ముకునే ప్రజాసేవకు



అంకితమైన కార్యకర్తలకు ప్రసాద్ భరోసా అని, ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించే గొప్ప నాయకుడు ప్రసాద్ అని కొనియాడారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాడే మోసి ప్రసాదుతో ఉన్న అనుబంధాన్ని చాటారు. అయన లేని లోటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పార్టీ శ్రేణులను కోరారు.

# స్వరాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఘట్టం. తెలంగాణ ఏర్పాటుకు నాంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్29 ( తెలంగాణ పత్రిక) శుక్రవారం తెలంగాణ కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న చారిత్రక రోజు "దీక్షా-దివాస్ "15ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన కార్యక్రమం కన్వీనర్ స్వామిగౌడ్ సమక్షంలో నిర్వహించిన దీక్ష-దివాస్ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి , ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కెపి వివేక్ గౌడ్



, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , అదేవిధంగా ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి , అరటికాయల భాస్కర్ ముదిరాజ్ , నరేంద్ర చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ అజాగ్రత్త వల్లే పెనుప్రమాదం...

## - కంసాన్పల్లి వద్ద డివైడర్ ఎక్కిన నారాయణఖేడ్ డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు



తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( నవంబర్ 29) ర్ టీసీ. కి తపిన పేను ప్రమదం 30మంది కి గాయలు జోగిపేట, అందోల్ మండల పరిధిలోని కన్ సానిపల్లి జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నారాయణఖేడ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో నారాయణఖేడ్ నుంచి సంగారెడ్డి వైపు వస్తున్న క్రమంలో కన్ సానిపల్లి వద్దకు రాగానే అదుపుతప్పి జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ పైకి దూసుకెళ్లింది. డివైడర్ పైన కాస్త బస్సు ముందుకు వెళ్ళింది. బస్సులో అప్పటికే 50మందికి పైగా ప్రయాణికులు బస్సులో ప్రయాణిస్తున్నారు. జరిగిన ప్రమాదంలో సుమారు 20మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా, మిగతా ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు.గాయాలైన ప్రయాణికులను వెంటనే చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా బస్సును నడపడం వలనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని ప్రయాణికులు అన్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న జోగిపేట ఎస్ఐ%ఔ%కన్ సానిపల్లి వద్ద జరిగిన ప్రమాదం తెలుసుకున్న జోగిపేట ఎస్ఐ పి.పాండు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న ప్రయాణికుల వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో బస్సు ప్రమాదంలో గాయాలైన ప్రయాణికులకు మెరుగైన వైద్యులు వైద్య చికిత్సలు అందిస్తున్నారు.



# ఎంపీ వద్దిరాజు నాయకత్వాన కొత్తగూడెంలో దీక్షా దివస్ గ్రాండ్ సక్సెస్

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 29): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దీక్షా దివస్ సందర్భంగా నిర్వహించిన సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.తెలంగాణ రాష్ట్ర సాధనకు మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009నవంబర్ 29వతేదీన ఆమరణ దీక్షకు దిగిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా ఇదే రోజున దీక్షా దివస్ ను పాటిస్తున్న విషయం తెలిసిందే.కొత్తగూడెం దీక్షా దివస్ సందర్భంగా జరిపే సభను విజయవంతం చేసేందుకు గాను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంఛార్జిగా నియమించడం తెలిసిందే.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులను కార్యోన్ముఖులను చేసి విజయవంతం చేశారు.ఎంపీ రవిచంద్ర నాయకత్వాన పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యాన, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ హరిసింగ్ నాయక్,మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన దిండిగాల రాజేందర్, రామకృష్ణ తదితర ప్రముఖుల సహకారంతో దీక్షాదివస్ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.సభకు సుమారు 5వేల మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు.సభలో ఉద్యమకారులు తమ అనుభవాలను వివరించారు, వారిని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా అంతా కలిసి ఆత్మీయ విందు ఆరగించారు.దీక్షాదివస్ సందర్భంగా కొత్తగూడెం పట్టణం గులాబీ రంగు అలుముకుంది, ఫ్లెక్సీలు,జెండాలు,తోరణాలతో



అలంకరించారు,"జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్థిల్లాల్లి వర్థిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి","జోహార్లు జోహార్లు అమరవీరులకు జోహార్లు"అనే నినాదాలతో కొత్తగూడెం హోరెత్తింది.సభ ప్రారంభానికి ముందు ఎంపీ రవిచంద్ర మాజీ ఎమ్మెల్యేలు వనమా,రేగా,మెచ్చా, హరిప్రియ తదితర ప్రముఖులు తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేశారు, జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.పట్టణంలోని ప్రగతి మైదానం నుంచి సభా ప్రాంగణం తెలంగాణ భవన్ వరకు ద్విచక్ర వాహనాలు,కార్లతో భారీ ర్యాలీ జరిగింది.

# గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటి ఎన్నిక

## - నూతన వైద్యుల సంఘం అధ్యక్షునిగా కేఎం భాష

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు ఉమ్మడి మండల గ్రామీణ వైద్యుల సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షునిగా కేఎం భాష ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి గంగాధర్ కోశాధికారి పెరుమాళ భాస్కర్ ప్రచార కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల పరిశీలినుగా సీనియర్ వైద్యులు మధుసూదన్ వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఆనంద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వామి నాయుడు వివిధ మండలాల అధ్యక్షులు పెబ్బేరు ఉమ్మడి



మండల గ్రామీణ వైద్యుల సభ్యులు పాల్గొనడం జరిగింది.

# దిక్ష దివాస్ కు తరలి వెళ్ళిన బిఆర్యస్ పార్టీ నాయకులు

చంద్రుగొండ మండలం నవంబర్ 29 (తెలంగాణ పత్రిక). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగుతున్న దీక్ష దివాస్ కు చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొనకండ్ల వెంకటరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ధారా వెంకటేశ్వరరావు, సంగుడి రాఘవులు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మేడామోహన్రావు, తేజావత్ వెంకన్న, జానకి రాముడు, బానొత్ రాజ్ కుమార్, బానొత్ బాలు,గాద లింగయ్య, షేక్ జాఫర్, ఉగ్గం శ్రీను, ఖేలోత్ శ్రీను, పాండ్ల అంజన్ రావు, అబ్బాస్ అలీ, కళ్లెం వెంకటేశ్వర్లు, గఫార్మియ,ఆచ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ క్వార్టర్స్ని తనిఖీ నిర్వహించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్

బెల్లంపల్లి, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక): రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐజి, ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ లో సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కి ముఖ్య అతిథి గా హాజరై గౌరవ వదనం స్వీకరించి తరువాత ఆర్మ్ డ్ రిజర్వ్/ సాయుధ దళాలు ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మొనల్ డ్రిల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్యలను త్వరలో పరిష్కారించడం జరుగుతుందని తెలిపారు. ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బంది కి సహాయంగా విధులు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తూ ఆ రంగాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానం లో ఉంటారన్నారు. అనంతరం బెల్లంపల్లి ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్, మోటార్ వెహికల్ ఆఫీస్ రికార్డు లను, బెల్లఫ్ ఆర్మ్స్, ఆర్ఐ స్టోర్, రికార్డ్ లను, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ , వాటర్ ప్లాంట్ లను తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీ ల గురించి అడగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుందర్రావు, ఆర్ఐ వామనుమూర్తి, ఆర్ ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## -జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)నోబెల్ పురస్కార గ్రహీత, ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమకొండ లోని సైన్స్ సెంటర్ ను ఆధునికరించడానికి 10 కోట్ల రూపాయలు వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. త్వరలోనే వాటి పనులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. సైన్స్ లేకుండా జీవితం లేదన్నారు. సైన్స్ ఫెయిర్ లలో పాల్గొన్న ప్రదర్శనలన్నింటిని టీచర్లు రాసుకొని తమ తమ పాఠశాలలో విద్యార్థులకు వివరించాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించ డానికి సైన్స్ ఫెయిర్ దోహద పడుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో దేశాల మధ్య ఆర్థిక పరమైన పోటీలకన్నా శాస్త్ర, సాంకేతిక రంగాలలోనే అతి పెద్ద పోటీ నెలకొని ఉందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అయిన ఏపీజే అబ్దుల్ కలాం ఆశించిన విధంగా విద్యార్థులు కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇన్స్పైర్ కు గాను కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ.. తమలోని సృజనాత్మక ఆలోచనలు, శాస్త్ర సాంకేతిక అంశాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అనేది గొప్ప అవకాశం అన్నారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రాక్టికల్స్ ఎక్కువగా చేస్తే విద్యార్థులకు ఆ సబ్జెక్టు అంతగా అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద ల్యాబ్ లను అభివృద్ధి చేశామన్నారు. అంతేగాక స్మార్ట్ టీవీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎక్కువగా ఎక్స్పరిమెంట్ వీడియోలను చూపించాలని ఉపాధ్యాయులకు సూచించామని కలెక్టర్ తెలిపారు. హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి మాట్లాడుతూ.. జిల్లాలో ఒక లక్ష 20 వేల మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వీరందరికీ పాఠశాల దశ నుంచి సైన్స్ పట్ల అభిరుచి కలిగేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సైన్స్ ఫెయిర్ లో నాణ్యమైన ప్రదర్శనలు రావడానికి గాను సైన్స్ టీచర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ప్రదర్శనతో పాటు పేపర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, డిస్కషన్స్ లాంటివి కూడా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో జాతీయ స్థాయి పోటీకి హనుమకొండ విద్యార్థులు ప్రదర్శనలు వెళ్లారని తెలిపారు. ఈ ప్రదర్శనలో 120 ఇన్స్పైర్ ఎగ్జిబిట్లు, 106 జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, తేజస్వి పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బొలెమోని మేస్త్రి రాములు మరణం పూలమాలవేసి నివాళ్ళు అర్పించిన వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్



వనపర్తి జిల్లా శ్రీరంగపూర్ మండల్ ప్రతినిధి నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గంగపుత్ర కాలనీకి చెందిన బొలెమోని మేస్త్రి రాములు తెల్లవారుజామున మరణించడం జరిగింది. మృతిదేహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించిన వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి భరోసా ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. కుమ్మరి గోవిందు శ్రీరంగాపూర్ టౌన్ ఎస్సీ సెల్ శీను, నాయకులు, గాలేన్న తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో బీజేపీ కార్యకర్తలను భయపెట్టలేరు

## - బీజేపీ మండల అధ్యక్షులు భోగి కృష్ణయ్య



చంద్రుగొండ మండలం నవంబర్ 29 ( తెలంగాణ పత్రిక)తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు గురుకుల హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ తెలుగు సంక్షేమ భవనాన్ని ముట్టడికి పిలుపునివ్వడంతో మండల బిజెపి నాయకు లైన మండల అధ్యక్షుడు బోగి కృష్ణయ్య, జిల్లా నాయకులు నల్లమోతు రఘుపతి రావు, మరకాల రవీంద్ర రెడ్డి లను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బోగి కృష్ణయ్య మాట్లాడుతూ ముందస్తు అరెస్టులతో బీజేపీ కార్యకర్తలును భయపెట్టలేరు అనిఅన్నారు. తెలంగాణ వ్యాప్తంగా గత కొన్ని నెలలుగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనము పెట్టడం లేదు అని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఇటీవల ఓ విద్యార్థిని ఫుడ్ పాయజనింగ్ కావడంతో మరణించడం కూడా జరిగింది. ఇంత జరుగుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలి అని,అదేవిధముగా చలి కాలంలో విద్యార్థులకు స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యాన్ని కల్పించాలి, దుప్పట్లు ,షటర్లు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ వల్లే తెలంగాణ సాధ్యమైంది

## -మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం దీక్ష దివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగం అని, తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపకుడు కేసీఆర్ ఇదే తేదీన 2009లో తెలంగాణ వచ్చుడో– కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు అన్నారు. సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన దీక్షా స్థలం వద్దకి బయల్దేరిన కేసీఆర్ వాహనాన్ని కరీంనగర్ మానేరు బ్రిడ్జ్ సమీపంలో పోలీసు బలగాలు, రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టి అడ్డుకున్నారని, కేసీఆర్ ను వాహనం నుంచి బలవంతంగా దించివేయడంతో రోడ్డుమీదే ధర్నా చేస్తుండడంతో ఖమ్మం జైలుకు తరలించారని, ఆ జైలులోనే తన దీక్షను ప్రారంభించారని తెలిపారు. ఆ దీక్ష.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసిందని, ఊరూవాడను ఏకం చేసిందని, నాలుగున్నర కోట్ల గొంతుకలు ఒక్కటయ్యేలా చేసిందని, మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడేలా చేసిందని, తెలంగాణ ఆకాంక్షను ఢిల్లీకి ఎలుగెత్తేలా చేసిందని చెప్పారు. 2009 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను కేసీఆర్ విరమించారని, ఈ నిరాహారదీక్ష యావత్ భారత రాజకీయ వ్యవస్థను కుదిపివేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వమే ప్రకటించేలా చేసిందని, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేలా చేసిందన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష మైలురాయిగా నిలిచిందని, నవంబర్ 29 తేదీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేని రోజు అన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా..రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన కొనసాగించారని, దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు చేరవేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన ఘనత ఆయనదేనని చెప్పారు. బీడుబారిన భూములను కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లతో పచ్చని పంటపొలాలుగా మార్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని, మిషన్ కాకతీయ గొలుసుకట్టు చెరువులకు పునర్జీవం పోశారని, మిషన్ భగీరథతో ఇంటింటికీ గోదావరి జలాలు అందించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణిదేవి, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంత రావు, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, సతీష్ కుమార్, తాటికొండ రాజయ్య, మాజీ కుడా చైర్మన్ లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్, నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర,జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో సీఎం క్రికెట్ కప్ పోటీలు...

## - టాస్ వేసి క్రీడలు ప్రారంభించిన సాకి ఆనంద్..

## - విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు అందజేత



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి క్రికెట్ కప్ క్రిడాపోటీలను మున్సిపల్ కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. క్రీడల పోటీలో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్ లో పోటాపోటీగా ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి మ్యాచ్ పుల్లూరు–ఎల్లాయపల్లి టీంలలో మొదటగా బ్యాటింగ్ చేసిన పుల్లూరు టిం 10 ఓవర్లలో 48/9. తర్వాత బ్యాటింగ్ చేసిన ఎల్లాయపల్లి 49/5. 8.2 ఓవర్లలో ఎల్లాయపల్లి 5 వికెట్ల తేడాతో గెలిచింది. ఇందులో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ నవీన్ రెడ్డి నిలిచారు. రెండవ మ్యాచ్ ముంద్రాయి– రాజ్ గోపాల్ పేట్ టీంలలో మొదటగా బ్యాటింగ్ చేసిన ముంద్రాయి 10 ఓవర్లలో 61/8 రన్స్ చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన రాజ్ గోపాల్ పేట్ టీం 6.5 ఓవర్లలో 62/6 చేదించి రాజ్ గోపాల్ పేట్ టీం 4 వికెట్ల తేడాతో గెలిచింది. ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అక్షయ్ నిలిచారు.మూడవ మ్యాచ్ ఎస్ఎన్ఆర్ కింగ్స్– ఫ్రెండ్స్ ఐకాన్ టీంలలో మొదటగా బ్యాటింగ్ చేసిన ఎస్ఎన్ఆర్ కింగ్స్ 10 ఓవర్లలో 78/5 చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్స్ ఐకాన్ 6.1 ఓవర్లలో 29/10 చేసింది. ఎస్ఎన్ఆర్ కింగ్స్ టిం 49 పరుగుల తేడాతో గెలిచింది. ఇందులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తేజ నిలిచారు. నాల్గవ మ్యాచ్ మోహిన్ పూర11– యువసేన టీంలలో మొదటగా బ్యాటింగ్ చేసిన మోహిన్పుర–11 టీం 10ఓవర్లలో 73/5 చేసింది. తర్వాత బ్యాటింగ్ చేసిన యువసేన టీం 8.1 ఓవర్స్ లో 74/2 చేదించింది. యువసేన టీం 8 వికెట్ల తేడాతో గెలిచింది. ఇందులో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ వినోద్ నిలిచారు. ఈకార్యక్రమంకు ముఖ్య అతిధిగా మున్సిపల్ కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ విజేతలుగా నిలిచిన వారికి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెందిరెడ్డి నరేందర్ రెడ్డి, నాగేంద్రబాబు, శివ, నరేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 29 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమరంలో అపూర్వమైన ఘట్టం రాష్ట్ర సాధనలో మలుపు తిప్పిన దీక్షా దివస్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి 15 సంవత్సరాలు నిండిన సందర్భంగా మేడ్చల్ జిల్లా గండి మైసమ్మ కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి జెండా ఊపి పార్టీ శ్రేణులతో బయలుదేరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్లు వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజన్ ఏంపవర్మెంట్ జాతీయస్థాయిలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫేర్ ప్రతిభ కనబరిచి స్నేహ సొసైటీ విద్యార్థి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 29 విజన్ ఏంపవర్మెంట్ జాతీయస్థాయిలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫేర్ తమ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని నలు దిశల చాటి చెప్పడం ఎంతో సంతోషంగా వుందని స్నేహ సొసైటీ నిర్వాహకులు,ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.దివ్యాంగులైనప్పటికీ ప్రతి విద్యార్థిని,విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించే ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో జాతీయ స్థాయిలో విజన్ ఏంపవర్మెంట్ వారు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ తమ పాఠశాలకు చెందిన ఆస్మా అనే అంద విద్యార్థిని జాతీయస్థాయిలో విత్తనాలు మొలకెత్తడం అనే అంశంపై ప్రదర్శించి,క్లుప్తంగా వివరించి అవార్డులు కైవసం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాలలో కెల్లా ఆస్మా తన నైపుణ్యాన్ని ఇతర రాష్ట్రాల నుండి ఇతర భాషల్లో విద్యార్థులతో సైతం పోటీపడి గెలుపొందడం జిల్లాకే గర్వకారణమని తెలిపారు. అలాగే నవంబర్ మాసంలో జరిగిన జిల్లా స్థాయి మానసిక దివ్యాంగుల క్రీడా పోటీల్లో సైతం భవిత,సాయి జాహ్నవి అక్షయ చెస్, షాట్ పుట్, రన్నింగ్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా ఉందని స్నేహ సొసైటీ నిర్వాహకులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పేర్కొన్నారు. మానసిక దివ్యాంగులు అని చిన్న చూపు చూడకుండా జిల్లా పాలన యంత్రాంగం, జిల్లా సంక్షేమ అధికారులు ప్రతి ఒక్కరి సహకారంతో విద్యార్థుల నైపుణ్యాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు రావడానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.జాతీయ,రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన విద్యార్థులకు స్నేహ సొసైటీ తరఫున నగదుకు ప్రోత్సాహాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి,కార్యదర్శి ఎస్ సిద్దయ్య,వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


# విద్యార్థులు బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## -జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 29 (తెలంగాణ పత్రిక)నోబెల్ పురస్కార గ్రహీత, ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమకొండ లోని సైన్స్ సెంటర్ ను ఆధునికరించడానికి 10 కోట్ల రూపాయలు వ్యయంతో ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. త్వరలోనే వాటి పనులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. సైన్స్ లేకుండా జీవితం లేదన్నారు. సైన్స్ ఫెయిర్ లలో పాల్గొన్న ప్రదర్శనలన్నింటిని టీచర్లు రాసుకొని తమ తమ పాఠశాలలో విద్యార్థులకు వివరించాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించ డానికి సైన్స్ ఫెయిర్ దోహద పడుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో దేశాల మధ్య ఆర్థిక పరమైన పోటీలకన్నా శాస్త్ర, సాంకేతిక రంగాలలోనే అతి పెద్ద పోటీ నెలకొని ఉందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అయిన ఏపీజే అబ్దుల్ కలాం ఆశించిన విధంగా విద్యార్థులు కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసుకోవడానికి కృషి చేయాలన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇన్స్పైర్ కు గాను కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ.. తమలోని సృజనాత్మక ఆలోచనలు, శాస్త్ర సాంకేతిక అంశాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ అనేది గొప్ప అవకాశం అన్నారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ప్రాక్టికల్స్ ఎక్కువగా చేస్తే విద్యార్థులకు ఆ సబ్జెక్టు అంతగా అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద ల్యాబ్ లను అభివృద్ధి చేశామన్నారు. అంతేగాక స్మార్ట్ టీవీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు ఎక్కువగా ఎక్స్పరిమెంట్ వీడియోలను చూపించాలని ఉపాధ్యాయులకు సూచించామని కలెక్టర్ తెలిపారు. హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి మాట్లాడుతూ.. జిల్లాలో ఒక లక్ష 20 వేల మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వీరందరికీ పాఠశాల దశ నుంచి సైన్స్ పట్ల అభిరుచి కలిగేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సైన్స్ ఫెయిర్ లో నాణ్యమైన ప్రదర్శనలు రావడానికి గాను సైన్స్ టీచర్లకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల ప్రదర్శనతో పాటు పేపర్ ప్రజెంటేషన్లు, సెమినార్లు, డిస్కషన్స్ లాంటివి కూడా నిర్వహిస్తున్నామన్నారు. గతంలో జాతీయ స్థాయి పోటీకి హనుమకొండ విద్యార్థులు ప్రదర్శనలు వెళ్లారని తెలిపారు. ఈ ప్రదర్శనలో 120 ఇన్స్పైర్ ఎగ్జిబిట్లు, 106 జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, తేజస్వి పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ బాలికల పాఠశాలను సందర్శించిన తహసిల్దార్

సుల్తానాబాద్, నవంబర్–29 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను ఎంఈఓ రాజయ్య తో కలిసి సందర్శించిన సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి. ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న మిడ్ డే మీల్స్ ను పరిశీలించి, స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. విద్యార్థులకు శుద్ధమైన ఆహారాన్ని అందించాలని, వారంలో రెండుసార్లు కోడిగుడ్లను తప్పనిసరిగా ఇవ్వాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య తో పాటు పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

**- మందుముల పరమేశ్వర్‌రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 29 ( తెలంగాణ పత్రిక)సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని లిఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రమీల 60,వేలు గోవింద్ కుమార్ 20,వేలు సంపత్ కుమార్ 35,వేలు స్వర్ణాకర్ రెడ్డి 29,వేలు ప్రదీప్ కుమార్ 35,వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాచారం మహంకాళి దేవస్థానం ఛైర్మెన్ కృష్ణ



రెడ్డి,ఈగ ఆంజనేయులు,నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ , లూకాస్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,నవీన్ యాదవ్ , అన్నపు రెడ్డి కృష్ణ రెడ్డి , బ్రహ్మ చారి ,మధు బాబు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసిన పరమేశ్వర్ రెడ్డి, రూ.101 కోట్లతో చేపట్టనున్న ఎస్.ఎన్.డి.పి. పనుల ప్రారంభోత్సవంపై చర్చా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 29 (తెలంగాణ పత్రిక )జిహెచ్ఎంసి కమిషనర్ గా ఇటీవల పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన ఇలంబర్తిని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో నాలాల అభివృద్ధి కోసం ఎస్ ఎన్ డీ పీ కింద ఉప్పల్ లో వాన నీటి డ్రైన్ నిర్మాణాలు 1) చర్లపల్లి డివిజన్ లో ఈసీ నగర్ నుండి రాంపల్లి చెరువు వరకు 37.07కోట్లు 2) నాచారం పెద్ద చెరువు నుండి ఉప్పల్ నల్ల చెరువు వరకు 22.38కోట్ల 3) రామంతపూర్ నుండి ఓయూ వరకు 12.61కోట్లు4) కాప్రాలో వీఐపీ గోడౌన్ నుండి సాకేత్ ఏకలవ్య నగర్ వరకు 29.46కోట్లు ఇటీవల మంజూరైన రూ.101 కోట్ల పనుల ప్రారంభోత్సవం గురించి చర్చించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి గారు ,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా ప్రారంభం చేయించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీంతో పాటు నియోజకవర్గానికి సంబంధించిన ఇతర పలు అభివృద్ధి



పనులు, వాటికి కావాల్సిన నిధుల కేటాయింపు, తదితర అంశాలపై కమిషనర్ తో చర్చించారు. పరమేశ్వర్ రెడ్డితో పాటు లింగోజిగూడకార్పొరేటర్ దర్పల్లి రాజశేఖరరెడ్డి కూడా ఉన్నారు.

## అంగన్వాడిల్లో చిన్నారులకు మెరుగైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–29–తెలంగాణ పత్రిక:– శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో న్యూట్రి గార్డెన్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ న్యూట్రి గార్డెన్స్ లో పెంచిన ఆకు కూరలు, కూరగాయలను చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందజేయు ఆహార తయారీకి ఉపయోగించాలన్నారు. ప్రతి ఒక్క చిన్నారి, గర్భిణి, బాలింత కి మధ్యాహ్న భోజనం, కోడిగుడ్డు, ఇతర పోషకాలను అందించి రక్తహీనత, ఎదుగుదల లోపం వంటి సమస్యలను నియంత్రించాలని తెలిపారు. చిన్నారులకు క్రమం తప్పకుండా బాలామృతాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలలో అందించే మధ్యాహ్నం భోజనానికి నాణ్యమైన సరుకులను మాత్రమే వాడాలని తెలిపారు. వస్తువుల గడువు తేదీ ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. చిన్నారులకు స్వచ్ఛమైన త్రాగునీరుని అందించాలని తెలిపారు. మండలాల వారిగా అంగన్వాడీల్లో నిర్వహిస్తున్న న్యూట్రి గార్డెన్స్, సామ్, మామ్ తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రమం తప్పకుండా చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను నమోదు చేసి నివేదికలను అందజేయాలన్నారు. అంగన్వాడీల పరిసరాలలో నిరంతరం పరిశుభ్రతను





పాటించాలన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎ సిడిపిఓ నాగలక్ష్మి, సిడిపిఓ లు నాగమణి, సరిత, సరోజిని లు, జిల్లా సమన్వయకర్త నిరంజన్ రెడ్డి, అన్ని మండలాల అంగన్వాడి పర్యవేక్షకులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయిజ సింగిల్ విండో కార్యాలయంలో వరి విత్తనాల అమ్మకం

నవంబర్, 29గద్వాల్ తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల జిల్లా,అలంపూర్ నియోజకవర్గం అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వారి ఆర్.ఎన్.ఆర్.15048రకం వరి విత్తనాలు విక్రయిస్తున్నట్లు అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి తెలిపారు శుక్రవారం కార్యాలయం ఆవరణలో వరి విత్తనాలను రైతులకు విక్రయించే కార్యక్రమాన్ని ప్రారంభించారు 15కేజీల,ప్యాకెట్ ను 700.రూపాయలకు ఇస్తారని కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుబుక్కుఆధార్ కార్డు ను అందజేసి ఎకరాకు రెండు ప్యాకెట్ల చొప్పున తీసుకెళ్లవచ్చని ఆయన వివరించారు ప్రస్తుతం ఆర్డీఎస్ కింద రెండో పంటకు నీళ్లు వదులుతున్నామని అధికారులు తెలిపారుటీబీ.డ్యాంలో పుష్కలంగా నీరు నిలువ ఉన్నదని మార్చి 31వరకు అంతరాయం లేకుండా నీరు అందించే అవకాశం ఉందని ఆయన




వివరించారు అధికారుల స్పష్టమైన హామీ మేరకు రైతులు యాసంగి సీజన్లో కూడా వరి సాగు చేసేందుకు ఉత్సాహం చూపుతున్నట్లు అలాగే బావులు బోర్ల క్రింద కూడా గణనీయంగా వరి పంట సాగే అవకాశం ఉందని సింగల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారులు ప్రతివారం వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలలు, కేజీబీవీ లు తనిఖీలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు అధికారులు**

సంగారెడ్డి జిల్లా బ్యూరో నవంబర్. 29 తెలంగాణ పత్రికమండలాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ పాఠశాలల ఆర్ సి ఓ ల తో కలెక్టర్ సమీక్ష వసతి గృహాలు గురుకులాలలో అవసరమైన మరమ్మత్తుల కోసం ప్రతిపాదన సిద్ధం చేయాలి. జిల్లాలోని కస్తూరిబా పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలాలు , మాడల్ పాఠశాలలలో మండల ప్రత్యేక అధికారులు,ఆయా సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, ఆర్ సి ఓ లు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఆయా శాఖల అధికారులు గురుకులాల , కేజీబీబీల ప్రత్యేక అధికారుల తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల పరిధి సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలను కేజీబీవీపీలను మోడల్ పాఠశాలలను ప్రతి వారం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ,కళాశాలలో ,విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు . వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తనిఖీ సమయంలో ఆయా సంస్థల్లోని వంట గదులు, స్టోర్ రూమ్లను డైనింగ్ హాల్ లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు . తరగతి గదులు విద్యార్థుల గదులను కిటికీలు డోర్లు అవసరమైన మరమ్మతులకు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అవసరమైన అద్దె భవనం యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు అవసరమైన కాంపౌండ్ వాల్ , సోలార్ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ కు సంబంధించిన నివేదికలు అందించాలన్నారు వసతి గృహాలకు విద్యార్థులకు సరిపడా మంచినీటి కనెక్షన్లు ఇప్పించాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు అందించే విషయంలో అలసత్వం వహించద్దు అన్నారు. మిషన్ భగీరథ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ వసతి గృహాలు సంక్షేమ గురుకుల



పాఠశాలలో కస్తూర్బా పాఠశాలల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా తెలుసుకోవాలన్నారు. వసతి గృహాల సందర్శన సమయంలో స్టోర్ రూమ్లను పరిశీలించి నాసిరకం వస్తువులను వెంటనే వెనక్కి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. బియ్యంలో తెల్ల పురుగులు లాంటివి వస్తే వెంటనే స్టాకు వెనక్కు పంపాలన్నారు. ఎక్స్పైరీ డేట్ అయిన వస్తువులను వెంటనే స్టాక్ నుండి తీసివేయించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తయారు చేసేలా వంట ఏజెన్సీ సిబ్బంది , విద్యార్థుల సంఖ్యకు సరిపడా నియమించుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులు ఆదేశించారు. వసతి గృహంలో ఉన్న ప్రతి చిన్న సమస్యలు సైతం గుర్తించి వాటి మరమ్మత్తులకు పూర్తిస్థాయి నివేదికను అందజేయాలన్నారు. ప్రైవేటు అద్దె భవనాల్లో ఉన్న సంస్థల లో అవసరమైన మనమత్తులను ఆయా భవనాల యజమానులతో మాట్లాడి వెంటనే మనమతులు చేపట్టాలన్నారు. ఎక్కడైనా అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , జడ్పీసీఈఓ జానకి రెడ్డి , జిల్లాలోని వివిధ మండలాల ప్రత్యేక అధికారులు బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాలల ప్రత్యేక అధికారులు , ఆర్సిఓలు పాల్గొన్నారు.

## డీఈఓ అశోక్ కుమార్ పై సిఎం కార్యాలయంలో ఫిర్యాదు

విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ జర్నలిస్టులపై అనుచితంగా వ్యవహరించిన తీరుపై ఆదాబ్ హైదరాబాద్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి శిగ సురేష్ శుక్రవారం సిఎం కార్యాలయం మరియు తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి ఈ.వి నరసింహ రెడ్డిలకు ఫిర్యాదు చేశాడు. అనుమతులు లేకుండా ముగ్గురు ఉపాధ్యాయులు దేశం దాటి వెళ్లారు అనే వార్త కథనాలను నవంబర్ 25వ తేదీన పత్రికలలో ప్రచురించడం జరిగింది. ఉపాధ్యాయులు దేశం దాటి వెళ్లిన విషయంపై, పలువురు జర్నలిస్టులు 26వ తేదీ సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి డిఇఓ అశోక్ కుమార్ ను కలిసి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించారు. జర్నలిస్టులపై అకారణంగా మాటల దాడి చేసి, జర్నలిస్టు వృత్తినే కించపరచినట్టు మాట్లాడిన తీరుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ... జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ విలేకరులను కించపరుస్తూ మాట్లాడడం బాధాకరమన్నారు. జిల్లాలోని అధికారులను సమాచారం కోరితే సహకరిస్తున్నారని, డీఈఓ మాత్రం తన అహంకారదోరణితో జర్నలిస్టును చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. సమాచారం కోరిన జర్నలిస్టులకు సరైన సమాధానం ఇవ్వకుండా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అధికారులు స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## లగచర్లలో భూసేకరణ ప్రతిపాదన వెనక్కి తీసుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం




**- ఆరు గ్యారెంటీ లతో పాటు ఏడవ గ్యారంటీని వెంటనే అమలుచేయాలి**

**- సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన భారీ బహిరంగ సభలో**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 29(తెలంగాణ పత్రిక ): ఎర్ర జెండా పోరాటాల ఫలితంగా రేవంత్ ప్రభుత్వం భూ సేకరణను లగచర్ల లో వెనక్కి తీసుకుంటూ నోటిఫికేషన్ ఇచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లగచర్ల గ్రామంలో గిరిజన రైతుల భూములను ఫార్మా కంపెనీల కోసం బలవంతంగా తీసుకోవడానికి వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాటం చేశారని ఆ పోరాటాలను అంచివేస్తూ దొరికిన వారిని దొరికినట్లు అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన సందర్భంగా ఎర్ర జెండా పార్టీలు కదిలి ఆ గ్రామాలలో పర్యటించాయని ప్రభుత్వం వామపక్ష పార్టీలకు అనుమతి ఇవ్వాలని కోరామని అనుమతి ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చేసిన హెచ్చరికల మూలంగా ప్రభుత్వం లగచర్ల లో వామపక్ష పార్టీల పర్యటనకు అనుమతి ఇచ్చిందన్నారు. పర్యటన సందర్భంగా అనేక విషయాలను గిరిజన రైతుల నుండి తెలుసుకొని అక్కడి సమస్యలను ముఖ్యమంత్రి కలిసి వివరించామని అన్నారు. ఎర్రజెండా పోరాటం మూలంగా ప్రభుత్వం ఫార్మా కంపెనీని వెనక్కి తీసుకోవడం ఎర్రజెండా పార్టీల పోరాటాల ఫలితంగా నని అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనేరాష్ట్రంలోస్వేచ్ఛ ఉంటుందనిసచివాలయానికి ఉన్నగేట్లనుతొలగించారనిరాష్ట్ర ప్రజలకు ఏడవ గ్యారెంటీ అయినా స్వేచ్ఛను ప్రజలకు అందిస్తారని చెప్పినేడు మాత్రం కెసిఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులనుఅక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై కేసులు పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న నేటికీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా,వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000, మహిళలకు 2500,పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సహాయం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. హామీల అమలుకు బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కలిగిన సూర్యాపేటలోపెద్ద ఎత్తున హాజరైన సిపిఎం పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో జరిగే అనేక ప్రజా ఉద్యమాలలో జిల్లా ప్రజానీకం అత్యంత ఉత్సావంతంగా పాల్గొనాలని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. అంబానీ, ఆదాని ని లకు రాయితీలు ఇస్తూ పేదలపై అనేక భారాలు మోపుతున్నారని విమర్శించారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. దేశంలో ఉన్న మెజార్టీ ప్రజలు ఆకలితో అలమటిస్తుంటే అంబానీ ఆధానీల ఆస్తులు మాత్రం వేల కోట్లకు పెరుగుతున్నాయని అన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో ప్రజలపై మత భావాలను రుద్దుతూ దేశంలో ఐక్యంగా ఉన్న హిందూ, ముస్లిం, క్రైస్తవ, దళితుల మధ్యన చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై ధరల భారం పడుతుందన్నారు.